# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 3 సంచిక - 08 కృష్ణా/విజయవాడ ఆగష్టు - 2022 పేజీలు - 52 రూ.15.00


## బడి కోసం బస్సు యాత్ర

### పలాస నుండి పెనుకొండ వరకు








### డిమాండ్స్

- 3,4,5 తరగతుల విలీనం నిలుపుదల చేయాలి
- తెలుగు, ఇంగ్లీషు సమాంతర మీడియాలు నడపాలి.
- పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి.
- అంగన్‌వాడి సెంటర్లు బలోపేతం చేయాలి.
- విద్యాహక్కు చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలి.

**పాఠశాలల పరిరక్షణ వేదిక**

**ఆంధ్రప్రదేశ్**



సమస్యలపై విద్యాశాఖ మంత్రికి యుటియఫ్ ప్రాతినిధ్యం



సమస్యలపై విద్యాశాఖ మంత్రికి ఫ్యాప్టో ప్రాతినిధ్యం



విద్యాశాఖ కమీషనర్‌కు ఫ్యాప్టో ప్రాతినిధ్యం



మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలపై విద్యాశాఖ మంత్రికి ప్రాతినిధ్యం



సిఎఫ్‌ఎంఎస్ సమస్యలపై డిటిఏకు యుటియఫ్ ప్రాతినిధ్యం



సమస్యలపై విద్యాశాఖ కమీషనర్‌కు యుటియఫ్ ప్రాతినిధ్యం



యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో యుటియఫ్ పతాకావిష్కరణ



యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్‌టిఎఫ్ఐ పతాకావిష్కరణ




సిపిఎస్‌పై జరిగిన సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్



పెన్షన్ సమస్యలపై యుటియఫ్ ప్రాతినిధ్యం

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

పి.బాబురెడ్డి
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
కె.సంజీవరెడ్డి
కె.వెంకటేశ్వర్లు
ఎం. లలితశ్రీ


### ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 4 |
| బడికోసం బస్సు యాత్ర | - 05 |
| సిపిఎస్‌పై ఎవరి మాట వారిదే! | - 09 |
| 75 సం॥ల స్వాతంత్ర్యం - ఆశలు... | - 11 |
| మార్పుకోసం | - 13 |
| సర్వీస్ పెన్షనర్లు - ఫ్యామిలీ పెన్షనర్లు | - 14 |
| రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం... | - 15 |
| కొంపలు ముంచిన ఉదాసీనత | - 17 |
| వ్యవహారిక భాష వ్యవస్థాపకుడు | - 19 |
| యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం | - 20 |
| ప్రశ్నోత్తరాలు | - 27 |
| వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 28 |
| ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం | - 29 |
| బడికోసం బస్సు యాత్ర | - 32 |
| సదస్సులు - సమావేశాలు | - 35 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 41 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ` 1250-00 |
| 5 సం॥ చందా | : | ` 650-00 |
| 2 సం॥ చందా | : | ` 275-00 |
| సం॥ చందా | : | ` 150-00 |
| విడిప్రతి | : | ` 15-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# 75 సం॥ల స్వతంత్ర భారతం

మనదేశం 75 ఏళ్ల స్వతంత్రాన్ని పూర్తి చేసుకున్నది. దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు నిర్వహించాయి. బహుళ జాతీయతలు, వైవిధ్యాలు, భాషలు, సాంప్రదాయాలు గల మన దేశం స్వాతంత్ర్యం తర్వాత అసలు దేశంగా మనగలుగుతుందా? అనే అనుమానాలు ఆనాడు చాలా మంది వ్యక్తం చేశారు. అలాంటి అనుమానాలు పటాపంచలు చేస్తూ మనదేశం 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని పూర్తిచేసుకుంది.

అయితే ఇప్పుడు అనేక పెను సవాళ్ళు మనదేశం ముందున్నాయి.

మూడు దశాబ్దాల నయా ఉదారవాద విధానాల వల్ల దేశంలో అసమానతలు పెచ్చరిల్లాయి. నిరుద్యోగం భారీగా పెరిగింది. ఒక శాతం ప్రజల చేతుల్లో పెద్ద ఎత్తున దేశ సంపద కేంద్రీకృతమైంది. 90% ప్రజలు ఆదాయ లేమితో ఇబ్బందులు పడుతున్నారు. కరోనా మహమ్మారి దేశంలో ఆరోగ్య రంగం డొల్లతనాన్ని బహిర్గతం చేసింది. ప్రజలపై విపరీతమైన పన్నుల భారం పెరిగింది. ధనికులు, సంపన్నులు లక్షల కోట్ల రూపాయలు పన్ను రాయితీలు పొందుతున్నారు.

మరోవైపు గత కొంతకాలంగా దేశంలో మతోన్మాద పోకడలు ప్రజల ఐక్యతకు భంగం కలిగిస్తున్నాయి. ఉన్న హక్కులను నిలబెట్టుకోవడం కోసం కష్టజీవులు మధ్య తరగతి ఉద్యోగుల పోరాటాలు పెరుగుతున్నాయి. వాటిని విచ్ఛిన్నం చేయడానికి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఆధిపత్య శక్తులు విశ్వ ప్రయత్నం చేస్తున్నాయి.

కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం కేంద్రీకరణ, కార్పొరేటీకరణ, కమ్యూనిలైజేషన్ తో దేశంలో తీవ్ర అంతరాలు పెంచేదిగా ఉంది.

స్వాతంత్రం వచ్చిన పది సంవత్సరాలలో 100% అక్షరాస్యత సాధించాలనే లక్ష్యం 75 ఏళ్లు తర్వాత కూడా పూర్తి కాకపోవడం పాలకుల చిత్తశుద్ధిని తెలుపుతోంది. గడచిన దశాబ్దాలలో అన్ని రంగాలతో పాటు విద్య కూడా కార్పొరేటీకరణ చేశారు. నేడు డిజిటల్ విద్యను ముందుకు తెచ్చి ఉపాధ్యాయుల, విద్యార్థుల మధ్య సంబంధాలు లేకుండా చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రోజు రోజుకి కేంద్రం ఆధిపత్యం, మతతత్వ ధోరణి విద్యారంగంలో పెరుగుతోంది. రాజ్యాంగంలోని లౌకికవాదం, సమానత్వం అనే అంశాలు ఎక్కడా లేకుండా చేశారు. సిలబస్‌ను, చరిత్రను తమ ఇష్టానుసారం మార్చేస్తున్నారు.

కార్మిక చట్టాలు మార్చేసి ప్రజాస్వామిక హక్కులు లేకుండా చేస్తున్నారు. పోరాడి సాధించుకున్న పెన్షన్ తొలగించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ తెచ్చి లక్షలాది కుటుంబాలకు కనీస భద్రత లేకుండా చేశారు.

సైన్యంతో సహా అన్ని రంగాల్లో రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాలు సర్వసాధారణంగా మార్చేశారు. వృత్తి విద్యా కోర్సుల పేరుతో కొన్ని వర్గాలను విద్యకు దూరం చేస్తున్నారు.

ఈ తరుణంలో దేశ ఐక్యత, సమగ్రత, రాజ్యాంగ లక్ష్యాలను కాపాడుకోవడం అందరి కర్తవ్యం కావాలి.

ప్రజాస్వామిక శక్తులు, ఉపాధ్యాయులు అందులో భాగస్వాములు కావాలి.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**

# జాతీయం అంతర్జాతీయం

### మేక్ ఇండియా నెంబర్ 1 మిషన్‌ను ప్రారంభించిన కేజ్రీవాల్

'మేక్ ఇండియా నెంబర్ 1' మిషన్‌ను ఆప్ అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజకీయ నేతలు, ప్రజలంతా ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్య సదుపాయం, యువతకు ఉద్యోగాలు, మహిళలకు సమానహక్కులతో పాటు గౌరవం, రైతులకు గిట్టుబాటు ధర ఈ మిషన్ కల్పిస్తోందని అన్నారు.

"ఎంత డబ్బు ఖర్చైనా దేశంలోని ప్రతి ఒక్క చిన్నారి చదువుకునేలా చేయడమే మన ప్రథమ కర్తవ్యం, ప్రతి పౌరుడికి మెరుగైన, ఉచిత వైద్యం అందేలా చూడటం రెండవ కర్తవ్యం, దేశంలోని మారుమూల ప్రాంతాల్లో సైతం పాఠశాలలు, ఆస్పత్రులు, మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు చేయాలి" అని అన్నారు.

### దేశంలో 4.84 కోట్ల కేసులు పెండింగ్

దేశంలో వివిధ కోర్టుల్లో 4,84,98,769 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఎంపి ప్రియాంక చతుర్వేది అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సుప్రీం కోర్టులో 2022 జూలై 1 నాటికి 72,062 కేసులు ఉన్నాయని, 2022 జూలై 29 నాటికి హైకోర్టుల్లో 59,55,907 కేసులు, జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో 4,24,70,800 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఏపి హైకోర్టులో 2,35,021 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అందులో 2,00,649 సివిల్ కేసులు, 34,372 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.దేశంలో 5,728 జడ్జి పోస్టులు ఖాళీలు ఉన్నాయని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఎంపి అనిల్ చేశారు. అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2022 ఆగస్టు 1 నాటికి సుప్రీం కోర్టులో 3, హైకోర్టుల్లో 380, జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో 5,345 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

### 1472 ఐఎఎస్, 864 ఐపిఎస్ పోస్టులు ఖాళీ

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 1,472 ఐఎఎస్, 864 ఐపిఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో 12 రాష్ట్ర క్యాడర్‌లకు చెందిన 14 మంది ఐఎఎస్ అధికారులు డిప్యూటేషన్‌పై ఉన్నారని కేంద్ర సిబ్బంది శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు.

### నవంబర్ 20న నేపాల్ సార్వత్రిక ఎన్నికలు

నవంబరు 20న నేపాల్‌లో ఒకే విడతగా సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికల కమిషన్ సిఫార్సుతో మంత్రివర్గ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రతినిధుల సభ, ప్రావిన్షియల్ అసెంబ్లీలకు నవంబరు 20న ఎన్నికలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించిందని సమాచార సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి జ్ఞానేంద్ర బహదూర్ మీడియాకు తెలిపారు. 2017 నవంబరు 26, డిసెంబరు 7తేదీల్లో రెండు దశలుగా దిగువసభకు, ఏడు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. ఐదు పార్టీల పాలక సంకీర్ణం బుధవారం సమావేశమై ఎన్నికలు నిర్వహించేందుకు ఆమోదం తెలిపింది.


ఎస్.పి.మనోహర్ కుమార్
రాష్ట్ర కార్యదర్శి

### నియంత్రణ లేని ఉక్రెయిన్ అణుకేంద్రం

యూరప్‌లోనే అతిపెద్ద అణుకేంద్రంగా ఉన్న ఉక్రెయిన్ జపోరిజ్జియా ప్లాంట్ ప్రస్తుతం పూర్తిగా నియంత్రణలో లేదని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్లాంట్‌ను తనిఖీ చేయడానికి తక్షణమే నిపుణులను అనుమతించాలని ఐరాస అనుబంధ ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాసీ విజ్ఞప్తి చేశారు. ఉక్రెయిన్‌లోని ఎనర్‌హొదర్ పట్టణంలో ఉన్న జాపోరిజ్జియా ప్లాంట్‌లో పరిస్థితి రోజురోజుకు దిగజారుతుందని చెప్పారు. రష్యా దళాలు మార్చిలో స్వాధీనం చేసుకున్న ఈ ప్లాంటులో సామాగ్రి, విడివిభాగాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

### అల్‌ఖైదా చీఫ్ అల్ జవహరీని హతమార్చాం–బైడెన్

అల్‌ఖైదా చీఫ్ అల్–జవహరీ హతమైనట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధికారికంగా ప్రకటించారు. ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లో డ్రోన్ దాడులు జరిపి అల్ జవహరిని హతమార్చినట్లు జో బైడెన్ అధికారికంగా ప్రకటించారు. ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి అల్ జవహరిని మట్టుబెట్టినట్లు పేర్కొన్నారు. అమెరికా ప్రజలకు హాని కలిగిస్తే ఎక్కడున్నా పట్టుకుంటామన్నారు. ఎంత కాలమైనా.. ఎక్కడ దాక్కున్నా మట్టుబెడతామని బైడెన్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుల్లో జవహరీ ఒకరు. లాడెన్ హతం తర్వాత అల్‌ఖైదా నాయకత్వాన్ని జవహరీ కొనసాగించారు. 2001 సెప్టెంబర్ 11న అమెరికాపై జరిపిన ఉగ్రదాడుల ఘటనలో ఆయన సూత్రధారి. అతడిపై అమెరికా 25 మిలియన్ డాలర్ల రివార్డు కూడా గతంలో ప్రకటించింది.

### భారత్–చైనా చర్చలు

వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) వెంబడి గగనతల నిర్వహణ, గగనతల ఉల్లంఘనలు నివారించడంపై భారత్–చైనాలు చర్చలు జరిపాయి. కాన్ఫడెన్స్ బిల్డింగ్ మేజర్స్ (సిబిఎం) సమావేశాల్లో ఈ అంశంపై చర్చించారు.

### నగరాలను కాటేస్తున్న కాలుష్యం

దేశంలో నగరాలు కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. ప్రపంచంలో కాలుష్యం అధికంగా ఉన్న 20 నగరాల్లో 18 భారత్‌కు చెందినవే కావడం గమనార్హం. 2010 నుంచి 2019 వరకూ ప్రపంచవ్యాప్తంగా 7 వేలకు పైగా నగరాల్లో వాయుకాలుష్యం, ప్రపంచ ఆరోగ్య ప్రభావాలపై చేసిన సమగ్ర, వివరణాత్మక విశ్లేషణను విడుదల చేశారు. సూక్ష్మ కణ కాలుష్య కారకాలు (పిఎం 2.5) సగటున అత్యధికంగా ఉన్న నగరంగా ఢిల్లీ నిలిచిందని ఆ నివేదిక తెలిపింది. అమెరికాకు చెందిన పరిశోధనా సంస్థ హెల్త్ ఎఫెక్ట్స్ ఇనిస్టిట్యూట్ (హెచ్‌ఇఐ) ఈ నివేదికను తయారు చేసింది. 7,239 నగరాల్లో 2010 నుంచి 2019 వరకూ నమోదైన ఫైన్ పార్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5), నైట్రోజన్ డయాక్సైడ్ (ఎన్‌ఒ2) డేటాను ఉపయోగించి ఈ నివేదికను తయారు చేశారు

# పాఠశాల విద్యా పరిరక్షణా వేదిక

## బడికోసం బస్సు యాత్ర - జులై 25-31, 2022

# అధ్యయన నివేదిక




పాఠశాలల విలీనంపై ప్రజాభిప్రాయం తెలుసుకొనేందుకు, క్షేత్రస్థాయి వాస్తవిక పరిస్థితుల్ని అవగాహన చేసుకొనేందుకు 'పాఠశాల విద్యా పరిరక్షణా వేదిక' చేపట్టిన "బడికోసం బస్సు యాత్ర" జులై 25–31 మధ్య ఏడు రోజులు 24 జిల్లాల్ని స్పృశిస్తూ సాగింది. మొత్తం 72 పాఠశాలల్ని సందర్శించింది. రెండున్నర వేలకుపై తల్లిదండ్రులతో - ముఖ్యంగా తల్లులతో మాట్లాడింది. వారి విజ్ఞప్తులను స్వీకరించింది. భిన్న కోణాలనుంచి పలు అంశాల్ని పరిశీలించింది.

ఈ బస్సుయాత్రలో పిడియఫ్ శాసనమండలి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, జనవిజ్ఞానవేదిక, విద్యావికాస వేదిక, భారత విద్యార్థి ఫెడరేషన్, ఆలిండియా ప్రజాతంత్ర మహిళా సంఘం, ఎ.పి. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్‌లు పాల్గొన్నాయి. ఇవిగాక క్షేత్రస్థాయిలో పలుసామాజిక ఉద్యమ సంస్థలు సహకరించాయి.

క్లుప్తంగా ఈ అధ్యయన నివేదికను ఇందులో పొందు పరుస్తున్నాము.

1. **ప్రాథమిక విద్యలో పిల్లల భద్రత ప్రధానం:** చిన్న పిల్లల్ని బడికి పంపడంలో తల్లులు ప్రధానంగా చూస్తున్నది భద్రత. మిగిలినవన్నీ ఆ తర్వాతనే. తమ పిల్లలు స్వయంగా నడిచి పోయేందుకు వీలుగా, తాము పిల్లల మంచి చెడ్డలు సులభంగా తెలుసుకొనేందుకు తగినట్టుగా ప్రాథమిక పాఠశాల వుండాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు. దీనికి ఏమాత్రం విఘాతం కల్గినా అంగీకరించలేకున్నారు. పేద తల్లిదండ్రులిద్దరూ పొద్దునే పనికి వెళ్ళాల్సి రావడంతో పిల్లల్ని బడికి తీసుకెళ్ళి దించడం, సాయంత్రం తీసుకొని రావడం వారికి సాధ్యం కావడంలేదు. గతంలోవున్న పరిస్థితులిపుడు లేవు. గ్రామాల్లోని వీధుల్లో కూడా వాహనాలు తిరుగుతున్నాయి. చిన్నరోడ్లు కూడా పిల్లలు నడవడానికి కష్టంగా మారాయి. గోదావరి జిల్లాల్లో పంట కాలువలది పెద్దసమస్య. చెరువులు, కాలువలు రాయలసీమ జిల్లాల్లో కూడా సమస్యలే. ఇక పట్టణాల్లో ఇది మరీ ప్రమాదకరంగా వుంది. అందువల్ల తల్లిదండ్రులు భద్రతపట్ల రాజీపడలేకున్నారు.

   'నాణ్యత' కోసం ప్రాథమిక పాఠశాలల్లో మార్పులు తీసుకు రాదల్చినపుడు పిల్లల రక్షణను ప్రధానాంశంగా పరిగణనలోనికి తీసుకోక తప్పదు.

2. **ఏకపక్షం:** విలీనంపై అవగాహన కల్గించేందుకు, అంగీకరింప జేసేందుకు ఏ ప్రయత్నమూ విద్యాశాఖ చేపట్టలేదు. మన సమాజంలో అలాంటి సంస్కృతి కూడా లేదన్పిస్తోంది. ప్రభుత్వం చెపుతున్న "పునాది బడి" గురించీ, "సబ్జెక్టు టీచర్ల బోధన" గురించీ వారికేమీ తెలియదు. కనీసం హైస్కూల్లో తగిన వసతులు కల్పించిందీ లేదు. గత సంవత్సరపు విలీనంవల్ల ఏమైనా మంచి ఫలితాలు వుంటే వాటిని వివరించింది కూడా లేదు. ఎక్కువ మందికి ఈ విలీనం ఉన్నట్టుండి నెత్తిన పడ్డదిగానే కన్పించింది. బడితెరిచీ తెరవగానే టి.సిలు ఇచ్చేశారు. తల్లిదండ్రుల కమిటీల సమావేశాలు కూడా జరపలేదు. ప్రాజెక్టుల నిర్మాణాల్లో, మురికివాడల నిర్మూలనల్లో బల ప్రయోగంతో పేదల్ని తరలించినట్టు దాదాపు రెండున్నర లక్షల మంది పసి పిల్లల్ని తరలించాలనుకోడం చరిత్రలో ఎప్పుడూ ఎరగనిది. దీంతో తల్లిదండ్రులకు దిక్కుతోచలేదు.

   మా పర్యటనలో ఒక్కరంటే ఒక్కరూ విలీనాన్ని అంగీకరించిన

వారు లేరు. పేదతల్లులు మైలవరం, చింతల కొమ్మదిన్నె స్కూళ్ళలో హృదయ విదారకంగా రోదించడం మాకూ కన్నీళ్ళు తెప్పించింది. 'ఇంగ్లీషు మీడియం కోసం ఇంటింటికీ తిరిగి సంతకాలు సేకరించినవాళ్ళు విలీనానికి కనీసం కమిటీల సమావేశం కూడా ఎందుకు జరపలేదు' అని చాలాచోట్ల ప్రశ్నించారు. 'మా బడిని విడదీసేపుడు మా ఇష్టానిష్టాలు ఏమీ వుండవా' అని చాలామంది నిలదీశారు.

విద్యాశాఖ చాలా నిరంకుశంగా, పోలీసుశాఖ లాగా వ్యవహరించిందని సర్వత్రా విమర్శలు ఆగ్రహం వెల్లువెత్తాయి. ప్రజలు అంగీకరించని సంస్కరణలు అవిఎంత మంచివైనా వికటిస్తాయని ప్రభుత్వం గుర్తించలేక పోయింది.

3. **బడి కకావికలైంది**: ఒకవైపు జులై దాకా ప్రభుత్వ పాఠశాలలు తెరవలేదు. తెరవగానే విలీనం తరము కొచ్చింది 'బడి వుంటుందో వుండదో, టీచర్లుంటారో వుండరో' తెలియని సందిగ్ధస్థితిలోకి అందరూ పడి పొయ్యారు. సామాన్యంగా వేసవి సెలవుల్లోనే టీచర్లు ఇంటింటికీ తిరిగి, తల్లిదండ్రుల్ని ఒప్పించి పిల్లల్ని చేర్చుకోడం పరిపాటి. వాస్తవానికి దీనివల్లనే మన ప్రాథమిక పాఠశాలలు బతికివున్నాయి. ఈ సారి దిక్కుతోచని స్థితి తలెత్తడంతో టీచర్లు బడికి రమ్మని పిల్లల్ని పిలవలేక పోయారు. స్తబ్ధంగా వుండిపోయారు. దీంతో పెద్దఎత్తున విద్యార్థులు ప్రైవేటు బాట పడుతున్నారు. అమ్మఒడి జూన్‌లో రావడం కూడా దీనికి తోడైంది. ఈ సారి ఒకటవ తరగతిలో బాగా అడ్మిషన్లు తగ్గాయి. గైరుహాజరు కూడా బాగాపెరిగింది. విలీన హైస్కూళ్ళలో నిజంగా ఎందరు చేరారో, ఎందరు చేరలేదో, చేరి ఎవరు బడికి పోతున్నారో లేదో చూచే నాథుడు కూడా లేడు, పలాసలో విలీనమవుతున్న మూడు పాఠశాలలదీ ఇదేతీరు. ఉండూరు, పడాల, రామవరప్పాడు, అస్పిరి ఇలా ఈ జాబితా చాలా పెద్దదేవుంది. 'గతం కంటె పిల్లలు పెరిగారు' అని చెపుతున్న స్కూళ్ళు దాదాపు లేవు. కర్నూలు జిల్లాలో ఒక ప్రాథమిక పాఠశాల నుంచి 37 మంది హైస్కూల్లో విలీనమైతే అందరూ ప్రైవేటు స్కూలుకు వెళ్ళిపోయారు! ఖండవల్లిలో గత సంవత్సరం 50 మంది ఒకటో తరగతిలో చేరితే ఈ సారి 15 మంది కూడా చేరేలా లేరు. చాలా చోట్ల టి.సి.లు సర్కారు బడిలోవున్నాయి. పిల్లలు ప్రైవేటు స్కూల్లో వున్నారు!

బడి అనిశ్చితి దీనికి మూల కారణం.

4. **పునాదిబడికి పునాది గల్లంతు:** ఈ విలీనంలోని విషాదాల్లోకల్లా విషాదం 1-2 తరగతులు మిగిలిన 'పునాది' బడిది. విలీనాంతరం చాలాచోట్ల వీటిలో 10లోపు పిల్లలే మిగులుతున్నారు. మత్యలేశం, దోసూరు, కాపవరం, మెర్లపాళెం, గుంటూరు ఉర్దూ, కోలలపూడి, ఉలిచి, నగిరి మెయిన్, అస్పిరి, ఆలమూరు ఇలా ఎన్నైనా చెప్పుకోవచ్చు. ఇద్దరు, ముగ్గురు పిల్లలు మిగిలినవి కూడా వున్నాయి. దీనికితోడు ఈసారి 1వ తరగతి ప్రవేశాలు బాగా తగ్గాయి. ఇక ఇవి నిలుస్తాయా? చిన్నబడుల్లో చదువురాదని మనం చెప్పుకొన్నాం. మరిపుడు మిగులుతున్నవి మరీ చిన్నబడులు. అసలు ఇవి బ్రతికేనా? వీటిలో టీచర్లని వుంచుతారా?

వెంకన్నపాళెం బద్వేలులో విలీనమైన నాడు-నేడు ప్రాథమిక పాఠశాల భవనాల్ని కొత్తగా పెట్టబోయే హాస్టలుకిచ్చి, దాన్ని దూరంగావున్న అంగన్‌వాడీలో కలిపారు! ఇదీ వీటి భవిష్యత్తుకు సూచిక. 1-2 తరగతుల పిల్లలు ప్రభుత్వ బడికి దూరమయ్యాక ఒక 3వ తరగతిలో హైస్కూలుకు ఎవరొస్తారు?

5. **విలీన విషాదం:** అనుకోని విపత్తులా విలీనం మీదపడడంతో పిల్లలు గందరగోళంలో పడిపోయారు. పలాసలో ఒకేసారి 587 మంది పిల్లలు హైస్కూలుకు అదనంగా రావాల్సి వచ్చింది. ఎంచెయ్యాలో తెలియని స్థితి. రావులపాళెంలో మెయిన్ రోడ్డు దాటాలి. విజయరాయి పిల్లలు ట్రాఫిక్ రోడ్డును చూచి భయపడి పోయారు. వెంకటేశ్వరంపురం(ఏలూరు) పిల్లలు ఎలా హైస్కూలుకు చేరాలో దిక్కుతోచని స్థితి. ఇలా ఎంతైనా చెప్పవచ్చు. దీనకితోడు టి.సిలు ఇచ్చేశారు. అన్నంపెట్టడం మానేశారు. టీచర్లను ముందుగా పంపించేశారు.

అసలు బడే ఒక అనిశ్చితి స్థితిలోకి వెళ్ళి పోయింది. అది ఇక నిలబడుతుందన్న నమ్మకం సడలిపోయింది. దీంతో కొందరు ప్రైవేటు స్కూళ్ళబాటపట్టారు. పలాస, ఉండూరు, పడాల, రామవరప్పాడు, నగిరి, గూడావాండ్లపల్లె, అస్పిరి ఇలా ఎన్నైనా చెప్పొచ్చు. కొందరు భయం భయంగానే హైస్కూల్లో చేరారు. తర్వాత బడికెళ్ళడానికి మొరాయించసాగారు. " మా అమ్మాయిని ఈ రోజు బెల్టుతో బాదాను. అయినా కాళ్ళు పట్టుకొని కొత్తబడికి పోనని ఏడుస్తోంది" అని గూడవాండ్లపల్లె ముస్లిం తల్లి ఏడుస్తూ చెప్పినపుడు గుండెలు పిండేసినట్టయింది. బడిసంచి ఈ పిల్లల పాలిట గుదిబండగా మారింది. కొందరు ప్రభుత్వం నిర్దేశించిన స్కూళ్ళలోగాక తమకు అనుకూలమైన బడిలో చేరేందుకు సిద్ధమయ్యారు. కానీ దీన్ని విద్యాశాఖ ఒప్పుకోడంలేదు. జండాదిబ్బ, విన్నమాల దీనికి ఉదాహరణలు. గైరుహాజరు కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది. ఖండవల్లి, జండాదిబ్బ, కావలిపల్లి, కొండమూరు స్కూళ్ళ పిల్లలు తాముబడికి పోడంలేదని, ఇప్పటికీ 20-25 రోజులిలాగడిచి పొయ్యాయని చెప్పారు.

ఇవన్నీ భౌతికంగా కన్పించేవి. విలీనంతో పిల్లలు, తల్లులు మానసికంగా ఏమయ్యారు అనేది ఎవ్వరూ కొలవలేనిది.

ఏదైనా బాలల హక్కుల వేదిక దీన్ని స్వతంత్రంగా అధ్యయనం చెయ్యడం అవసరం.

6. **చిన్న సమస్యలు-పెద్దకష్టాలు:** "అక్కా తమ్ముడూ తోడుగా వెళ్ళేవారు. ఇప్పుడు చెరోబడికి వెళ్ళాలి. ఏం చెయ్యాలో మాకు తోచడం లేదు!" (ఆలమూరు తిప్ప) "బడిసంచీ బరువు 8 కేజీలువుంది. దీన్ని మా పిల్ల మొయ్యలేదు. ఇంటికొచ్చేప్పటికి కూలబడిపోతోంది" (గూడవాండ్ల పల్లె); "దూరంగాదు హైస్కూలు వాతావరణం పెద్ద సమస్య. అక్కడ మా పిల్లల్ని ఎవ్వరూ

పట్టించుకోరు, మధ్యాహ్న భోజనం మానేశారు. పెద్దపిల్లలు ఏడిపిస్తారు. హెడ్‌మాస్టరు దొరకనే దొరకడు" (కావలిపల్లి); "మేము యానాదులం. మా పిల్లలు దూరం వెళితే చెట్లగట్టా తిరుగుతారు. చేతికి దొరకరు"(నీర్జాపేట యానాది కాలనీ), "మా పిల్లలు టవున్లో సందులు గొందులు తిరిగి పోవాలి. మేం పెద్దలమే ఆ పెద్దోళ్ళ ఇళ్ళ మధ్యపోలేము"(వెంటేశ్వరపురం, ఏలూరు).

ఇలాంటివన్నీ చాలా 'సిల్లీగా' మనకు అన్పించవచ్చు. పేదపిల్లల్ని బడికిదూరం చెయ్యడానికి చాలాపెద్ద కారణాలేమీ అక్కరలేదు. ఒక్క రోజుబడిలో బెదిరిపోతే చాలు. విధానాలు రూపొందించేపుడు మనకు ఇలాంటి అంశాలపట్ల ఒక స్పృహవుండాలి. సానుభూతివుండాలి. మన సమాజం ఎలావుందో ఒక స్పష్టతవుండాలి.

7. **మంచి స్కూళ్ళనెందుకు చీల్చాలి?:** మనవి చిన్న చిన్న ఏ వసతులూ లేని స్కూళ్ళనీ, వీటిలో ఒకరిద్దరు టీచర్లతో మంచి చదువు అసాధ్యమనీ మనం అనుకొంటున్నాం. ఇదొక న్యాయమైన పార్శ్వం. మరి వందలమంది పిల్లలతో, కావల్సినన్ని గదులతో, విశాలమైన స్థలంలో, తరగతి కొకటీచరుతో నడుస్తూ ఈ మధ్య నాడు-నేడు కూడా చేపట్టిన ప్రాథమిక స్కూళ్ళను ఎందుకు విడదీయాలి? పలాస, ఉదయపురం, మరుపల్లి, ఖండవల్లి, రావులపాళెం మెయిన్, విజయరాయి, రామవరప్పాడు, మైలవరం, నారాయణరావు నగర్, సంతపేట, పెద్దబోయగౌరి, కొండపేట ప్రాథమిక పాఠశాలలు అద్భుతమైన పాఠశాలలు. అయినా 1-2 తరగతులు వేరుగా, 3-5 తరగతులు వేరుగా వుండి తీరాలన్న నిర్ణయంతో ఇంత మంచి స్కూళ్ళు సైతం ఛిన్నాభిన్నమయ్యాయి. ఫలితంగా ఖండవల్లి పాఠశాల 170 నుంచి 25 మందికి పడిపోయింది. పద్నాలుగు గదులున్న ఈ బడిలో సగభాగం రైతుభరోసా కేంద్రానికి వశమైంది. కావలిపల్లి పాఠశాల హైస్కూలుతో సరితూగగలది. జండాదిబ్బ పాఠశాల 10 రూములు కలది. ఇప్పుడు వీటిని చూస్తే గుండెతరుక్కుపోతోంది. వీటి పిల్లలు బిక్కు బిక్కు మంటూ వసతులు లేని హైస్కూళ్ళలో ఉసూరుమంటుండగా, ఇవి పిల్లలుకరువై బోసిపోయాయి. ఇవన్నీ రెండు మూడేళ్ళలో మూతకు సిద్ధమవడం ఖాయమన్పిస్తోంది.

విలీన ప్రక్రియలో మంచి స్కూళ్ళకు మినహాయింపు వుండాల్సింది.

8. **నాడు-నేడు:** మొదటి దశ నాడు-నేడు పథకం క్రింద అన్ని హంగులతో ముస్తాబయిన ప్రాథమిక పాఠశాలల నుంచి 3-5 తరగతుల పిల్లల్ని తరలించారు. ఇన్ని లక్షలు ఎందుకు వ్యయం చేసినట్టు? మెళియపుట్టి, మరుపల్లి, దోసూరు, ఉండూరు, రావులపాళెం మెయిన్, విజయరాయి, ముత్తనవేడు, రామవరప్పాడు, నారాయణరావు నగర్, నీర్జాపేట స్కూళ్ళను చూస్తే ఎంత ముచ్చట వేస్తుందో, రేపు వాటి భవిష్యత్తును తలచుకొంటే అంత భయమేస్తోంది.

3-5 తరగతుల పిల్లలు వెళ్ళిపోయినా ఇప్పుడు కొన్ని స్కూళ్ళకు నాడు-నేడు రెండోదశ మంజూరైంది. విలీనం జరిగినా కొన్ని హైస్కూళ్ళకు అదనపు గదులు రాలేదు. నాడు-నేడు మొదటిదశతోపాటు రెండవదశ కూడా కొన్నిటికి దక్కింది. స్థలంలేని చోట, పిల్లలు లేని చోట, మూతబడ్డం ఖాయమన్పిస్తున్న చోట కూడా నాడు-నేడు కొత్తగా మంజూరైంది.

అధికార్లది లోపమో, అవగాహనాలోపమో గానీ క్షేత్రస్థాయిలో ఇది నవ్వులపాలవుతోంది. కనీసం హైస్కూళ్ళలో అన్ని వసతులూ కల్పించి విలీనం జరిపినా కొంత అర్థం వుండేది. పిల్లల్ని తరలించాక తీరిగ్గా గదులు నిర్మిస్తున్నారు.

ఒకప్పుడు ఆపరేషన్ బ్లాకుబోర్డు, డిపియిపి నిధులతో ఇలానే నిర్మాణాలు చేసి స్కూళ్ళు మూసివేసిన చరిత్ర మళ్ళీ సాక్షాత్కరిస్తోంది.

9. **బాలికల పాఠశాలల్లో బాలురు:** ప్రాథమిక పాఠశాలకు దగ్గరగా బాలికల పాఠశాలవుంటే దానికి పిల్లల్ని అబ్బాయిలతో సహాతరలిస్తున్నారు. రావులపాళెం మెయిన్, దాసరి కాలనీల్లాంటివి ఈకోవకు వస్తాయి.

ఒక రోజు విధానపరంగా ప్రత్యేకంగా ఏర్పడ్డ బాలికల పాఠశాలలు ఇక అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించిందా? కానీ అలాంటి ప్రకటన ఎక్కడాలేదు. వీటిలో 5వ తరగతి పూర్తిచేసిన బాలురు రేపు 6వ తరగతిలో కూడా ఇక్కడే కొనసాగాలికదా!

అలాగే ఉర్దూ, తమిళంలాంటి మైనర్ మీడియం పాఠశాలల్ని కూడా తెలుగు పాఠశాలల్లో విలీనం చేశారు. తెలుగేతర భాషీయులకు వారి భాషలు తెలిసిన ఉపాధ్యాయులతో పాఠశాలలు ప్రత్యేకంగా వారి ప్రాంతాల్లో ఇప్పటిదాకా వున్నాయి. ఇది దేశమంతా ఉన్న పరిస్థితి కూడా. ఒక్కసారి దీన్నంతా తారుమారు చేసేశారు. రేపు సరిహద్దుల్లోని తెలుగు స్కూళ్ళను కూడా ఆయా రాష్ట్రాలు ఇలానే చేస్తే?

విలీనమనే విధానం ముందు సంప్రదాయిక వ్యవస్థలన్నీ కొట్టుకు పొయ్యాయి.

10. **సుదీర్ఘ చరిత్ర సమాప్తం:** అచ్యుతాపురం మండలం దోసూరు ప్రాథమిక పాఠశాల 1902 నాటిది! సిరివెన్నెల సీతారామశాస్త్రి చదివినబడి! నాడు-నేడుతో ముచ్చటగావుంది. ఇప్పుడిదంతా మూన్నాళ్ళ ముచ్చటై, 1-2 తరగతుల్లో వేళ్ళమీద లెక్క బెట్టగల్గినంత పిల్లలతో మిగిలింది. ఈ దీపం కొండెక్కడం ఖాయం. సామర్లకోట మండలం ఉండూరు పాఠశాల 1928 నాటిది. వేలమందికి అక్షర బిక్ష పెట్టినబడి. దీన్నుంచి ఎందరో గొప్పవాళ్ళయ్యారు. అందుకే జనమంతా దీనిచుట్టూ రక్షణ వలయంగా నిలబడ్డారు. దీని మెడపై కూడా కత్తి వేలాడుతోంది. పెరవలి మండలం ఖండవల్లి పాఠశాల 1914 నాటిది. విలీనంతో 170 మంది నుంచి పిల్లలు 15కు పడిపోయ్యారు. సగంమంది ప్రైవేటుకి వెళ్ళారు. అర్థభాగం బడి ఆర్.బి.కె. వశమైంది. ఈ బడి చరిత్ర ముగిసిట్టే లెక్క!

స్థానికులు కన్నీళ్ళు గుక్కుకొంటున్నారు. విద్యాశాఖకే హృదయం కరువైంది!

11. **విలీన ప్రహసనం:** ప్రభుత్వ లెక్కల ప్రకారం 5480 ప్రాథమిక పాఠశాలలు విలీనం కావాలి. కాగితాల మీద అయ్యాయి కూడా! కానీ క్షేత్రస్థాయిలో ఇది గందరగోళంగా వుంది. భౌతికంగా పిల్లలు హైస్కూల్లో చేరి, క్లాసులకు రెగ్యులర్‌గా హాజరవుతున్నవి పాతిక ముప్పై శాతం కూడాలేవు! ఇది నిజం. తల్లిదండ్రులు ఒప్పుకోడంలేదు. పిల్లలు పోవడం లేదు. ఎవరు మాత్రం ఏంచేస్తారు? కొన్నిచోట్ల విద్యాశాఖ అధికార్లు పోలీసు పాత్ర పోషిస్తున్నారు. కానీ చాలామందికి అది అలవాటులేని విద్యకావడంతో మిన్నకుండి పొయ్యారు. కొన్నిచోట్ల టి.సి.లు ఇచ్చారు. అయినా పిల్లలు కదల్లేదు. పలాస, మత్స్యలేశం, మరుపల్లి, తిరుపతి, రావులపాళెం మెయిన్, విజయరాయి, రామవరప్పాడు, గుంటూరు ఉర్దూ, ఉన్నవ, ఉలిచి, నీర్జాపేట ఇలా ఈ కోవ స్కూళ్ళ జాబితా చేంతాడంత అవుతుంది.

ప్రభుత్వానికిది అర్థమైనట్టుంది. ఇటీవల చూచీ చూడ కుండా పోడం నేర్చుకొంది. అధికారపార్టీ అడ్డుకొన్నచోట కారణంతో నిమిత్తం లేకుండా విలీనం ఆగి పొయ్యింది. తాజాగా ఎమ్మెల్యేలు కాదన్నచోట అక్కడి పరిస్థితులతో నిమిత్తం లేకుండా విలీనం నిలిచి పోయింది. అధికారి అనుగ్రహిస్తే విలీనం బండి ముందుకు సాగడం లేదు. విలీనం జరిగినా ఎందరు పిల్లలు వెళ్ళారో తెలియదు. వెళ్ళినా ఎంతకాలం వుంటారో అసలు తెలియదు! ఆచరణ సాధ్యం కానివి నెత్తికెత్తుకొన్నప్పుడు ఫలితాలు ఇలానే వుంటాయి. బడి ప్రాంగణంలోనివి మాత్రమే ఒకమేర విలీనమయ్యాయి.

అయినా 3-10 క్లాసుల హైస్కూళ్ళకు శ్రీకారం జరిగింది! ఇదిచాలు అనుకొంటున్నట్టుంది ప్రభుత్వం.

12. **వ్యాఖ్యలు-చురకలు:** "స్కూళ్ళు తెరిచినప్పటి నుండి ఈ సంవత్సరం ప్రభుత్వ స్కూళ్ళమీద ఇంతగొడవ చేస్తున్నారు. ప్రైవేటు స్కూళ్ళు మాత్రం లక్షణంగా నడుస్తున్నాయి. అక్కడ విలీనం వుండదా?"– ఒక సాధారణ తండ్రి – రామవరప్పాడు.

"సర్కారు స్కూళ్ళలో ఎప్పుడూ చాలా హడావుడి చేస్తుంటారు. అందరూ పరుగెత్తుతుంటారు. నిధులు కురిపిస్తుంటారు. ఒక్క చదువుల్ని తప్ప అన్నీ పట్టించుకొంటారు. అందుకే ప్రైవేటు స్కూళ్ళు కిటకిటలాడుతున్నాయి" (ఒక విద్యావేత్త –నంద్యాల).

"మీ ముఖ్యమంత్రి, మంత్రులూ బయలుదేరితే ముందు వెనకా అంత ఎస్కార్టు వుంటుందే, మా పేదపిల్లలు అంత దూరం బడికెళ్ళాలంటే ఏ ఎస్కార్టు అవసరం లేదా?" (ఒకతల్లి – మైలవరం).

"మాకు అమ్మఒడి వద్దు. మా ఊరిబడి మాకు ఉంచండి చాలు" (ఒకతల్లి – తిమ్మాపురం).

"మాకు ఉర్దూ వద్దు. తెలుగుబడి చాలు. మా ఊరిబడి చదువుచాలు. దాన్ని మూసెయ్యొద్దు" (ఒక ముస్లిం తల్లి – గూడవాండ్లపల్లి).

"మా తాత ఈ బళ్ళో చదివాడు. మా అమ్మ, నేను ఇందులోనే చదివాం. పోరాడి తెచ్చుకొన్న బడి ఇది. మా బిడ్డలకు దక్కకుండా పోతోంది. ఎలా పోతుందో మేమూ చూస్తాం". (ఒక కూలీ – వెంకటేశ్వరపురం – ఏలూరు).

"సారూ! ఇంత మాత్రం తెలీదా? ఎందుకు అమ్మఒడి ప్రైవేటు పిల్లలకిచ్చారు? ఈసారి సర్కారు బడులు ఎందుకు లేటుగా తీసారు? ఈ గొడవంతా ఎందుకు తెచ్చారు? కావాలనే చేస్తున్నారు" – ఒక తండ్రి – పడాల.

ఇదీ జనాభిప్రాయం. దీనికి వ్యాఖ్యానం అవసరం లేదు.

13. **విద్యాశాఖపై వ్యతిరేకత:** పై నుంచి కిందిదాకా విద్యాశాఖ ఏకపక్షంగా, నిరంకుశంగా వ్యవహరిస్తోందని బాగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "బలవంతంగా టి.సిలు తీసుకెళ్ళి హైస్కూల్లో ఇచ్చేస్తున్నారు. మధ్యాహ్నం భోజనం నిలిపేస్తున్నారు. పిల్లలు వెళ్ళకపోయినా టీచర్లను పంపించేస్తున్నారు. టీచర్లను బెదిరిస్తున్నారు"లాంటివి విద్యాశాఖ అధికార్లపై ప్రతిచోటా వినబడుతున్నాయి. దూరాన్ని కొలిచేప్పుడు రోజూ నడిచే దారిని వదిలేసి ఇష్టం వచ్చిన దారిని కొలిచారని, దారిలో చెరువులు, రోడ్లు వుంటే వాటిని పట్టించుకోలేదని, అసలు వీరు దొరకడంలేదని, అర్జీలు తీసుకోడంలేదని తల్లుల్నించి విపరీతంగా ఫిర్యాదులొచ్చాయి. ప్రాథమిక పాఠశాల అందులోని పిల్లలందరికీ ఒక కిమీ దూరంలో వుంది. కానీ హైస్కూలుకు జనావాసాన్నించి దూరాన్ని లెక్కించడంలేదు. ప్రాథమిక పాఠశాల నుంచి మాత్రమే తీసుకొంటున్నారనేది తల్లుల ఆవేదన.

తమ ఇష్టం వచ్చిన చోట కేవలం సాంకేతికంగా హైస్కూల్ని గుర్తించి విలీనాన్ని జరుపుతున్నారు. కానీ పిల్లలకు అనుకూలంగా వున్నవి గుర్తించలేదు. ఇపుడు విద్యాశాఖాధికార్లు తాము చెప్పిన స్కూలుకే వెళ్ళాలంటున్నారు. మరో ప్రభుత్వ స్కూలుకు వెళ్ళడానికి కూడా ఇష్టపడ్డంలేదు. జండాదిబ్బ పిల్లలు, విన్నమాల పిల్లలు ఇతర ప్రభుత్వ స్కూళ్ళలో చేరితే విద్యాశాఖకు కోపమొచ్చింది! టీచర్లను సస్పెండు చేశారు కూడా! ఈ వ్యతిరేకత హెడ్మాస్టర్లను కూడా తాకింది.

'శిశు కేంద్రక విద్య', 'ప్రజాస్వామిక విద్య', 'తరగతిగదిలో ప్రజాస్వామ్యం' ఇలాంటి పదాలు నిత్యం వల్లించే విద్యాశాఖ పిల్లలకింత వ్యతిరేకంగా మారడం ఇదే తొలిసారి.

14. **ప్రజల నిస్సహాయత:** ఊరిబడి తరలిపోతోంది. దూరపు బడికి పిల్లల్ని పంపలేరు. ఎవరికి చెప్పుకోవాలి? మండల విద్యాశాఖాధికార్లు వినరు. కలెక్టర్ల దగ్గరకి పోలేరు. ఎమ్మెల్యేల దర్శనమే కష్టం. తోడునిలబడే వారు లేరు. దారిచూపేవారు లేరు.

ఇదీ మన గ్రామీణ దళితవాడల తల్లుల దయనీయత! పేరుకు మనది ప్రజాస్వామ్యం. ప్రజలే నిస్సహాయులు! దాదాపు అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి. దీనికి మనం సిగ్గుపడాలి.

**(తరువాయి 10వ పేజీలో)**

**సిపిఎస్‌పై**

# ఎవరి మాట వారిదే!

సిపిఎస్ విద్రోహదినం సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలనకు సిద్ధమవుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌పై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. మంత్రుల కమిటీ, ఉద్యోగ, ఉపాధ్యాయ, సిపిఎస్ సంఘాల మధ్య జరిగిన ఈ చర్చలలో ఎటువంటి పురోగతి లేకపోవడంతో చర్చలు వృధాగా మారాయి. పిఆర్‌సి చర్చల మాదిరిగానే సిపిఎస్‌పై చర్చలు కూడా సాగదీసి చివరకు అన్యాయం చేసేటట్లు ఉందని పలువురు అభిప్రాయ పడ్డారు.

చర్చలలో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ ప్రసక్తే లేదని మంత్రుల కమిటీ మరోసారి తేల్చేసింది. రాజస్తాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో రాబోయే ఎన్నికలను దృష్టి పెట్టుకొని అక్కడి ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానం అమలు లోకి తెచ్చాయని, మన రాష్ట్రంలో పాత పెన్షన్ విధానం సాధ్యం కాదని మంత్రుల కమిటీ చెప్పింది. జిపిఎస్ విధానం ద్వారా తాము ప్రతిపాదిస్తున్న జిపిఎస్ విధానానికి అంగీకరిస్తే హెల్త్ కార్డులు వంటి రాయితీలు ఇస్తామని, 33% పెన్షన్‌ను కొద్దిగా పెంచేందుకు పరిశీలిస్తామని మంత్రులు చెప్పారు.



అయితే పాత పెన్షన్ విధానం తప్ప మరొక విధానాన్ని తాము అంగీకరించబోమని ఉద్యోగ, ఉపా ధ్యాయ సంఘాలు తెగేసి చెప్పాయి. ప్రస్తుత చర్చలకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులలో జిపిఎస్ గురించి ప్రస్తావించ నందునే చర్చలకు వచ్చామని, జిపిఎస్‌పై చర్చలు అంటే హాజరై ఉండేవారం కాదని, ఇకపై ఓపిఎస్ ఏ విధంగా అమలు చేయాలనే అంశంపై చర్చిస్తామంటేనే సమావేశాలకు వస్తామని, లేకుంటే హాజరు కాబోమని స్పష్టం చేసారు.

ఈ సందర్భంగా చర్చలకు హాజరైన యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "పాదయాత్రలోనే కాక ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత జరిగిన ఉద్యోగ సంఘాల భేటిలో కూడా ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దు చేస్తామని విస్పష్టంగా ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచిన ఇచ్చిన హామీ నెరవేర్చడానికి జరిగిన ప్రయత్నాలు ఏమిటో, ఎదురైన ఆటంకాలు ఏమిటో? ప్రభుత్వం వివరించ లేదన్నారు. అప్పులు తెచ్చి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి అభ్యంతరం చెప్పని అధికారులు సిపిఎస్ విషయంలో చెబుతున్న అభ్యంతరాలు ఏమిటో బయట పెట్టాలన్నారు. తప్పుడు లెక్కలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించ వద్దన్నారు. సిపిఎస్ రద్దు ప్రక్రియకు సమయం తీసుకున్నప్పటికీ 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ వాటా 14% చెల్లింపు, చనిపోయిన ఉద్యోగి కాంట్రిబ్యూషన్ మొత్తం తిరిగి చెల్లింపు, కారుణ్య నియామకాలు వంటి సమస్యలు పరిష్కారం చేసినా ఈ ప్రభుత్వంపై కొంతైనా నమ్మకం ఏర్పడేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానం మేరకు సిపిఎస్ రద్దుచేస్తే రాష్ట్ర చరిత్రలో ఒక మంచి ముఖ్యమంత్రిగా నిలుస్తారని, కాబట్టి సిపిఎస్ రద్దు చేసేందుకు రాజకీయ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు.

**ఉపాధ్యాయ సంఘాలకు చివరి నిమిషంలో ఆహ్వానం :**

సిపిఎస్‌పై 2022 ఆగష్టు 18వ తేదీన జరిగిన చర్చలకు జిఏడి అధికారులు నాలుగు జేఏసి ఛైర్మన్లు ఉన్న ఉద్యోగ సంఘాలను, రెండు సిపిఎస్ సంఘాలను మాత్రమే తొలుత ఆహ్వానించారు. లక్షకుపైగా సిపిఎస్ ఉపాధ్యా యులు కలిగిన ఉపాధ్యాయ సంఘాలను మాత్రం ఆహ్వానించలేదు. ఈ అప్రజాస్వామిక చర్యల పట్ల ఉపాధ్యాయ సంఘాలు నిరసన తెలియజేసాయి. ఫలితంగా సమావేశం ప్రారంభం కావడానికి కొని నిమిషాల ముందు ఉపాధ్యాయ సంఘాల నేతలు కూడా హాజరు కావాలని ఆహ్వానించారు. దీంతో చర్చలకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కలిగిన యుటియఫ్, ఏపిటిఎఫ్ 1938 మరియు ఎస్‌టియు సంఘాల నాయకులు చర్చలకు హాజరయ్యారు.

**సిపిఎస్ సంఘాల నివేదికలకు ప్రాధాన్యమివ్వని ప్రభుత్వం :**

రాజస్తాన్, ఛత్తీస్‌ఘడ్‌లలో అమలవుతున్న పాత పెన్షన్ విధానం అధ్యయనానికి రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ఇఎ, సిపిఎస్ యుఎస్ ఉద్యోగ సంఘాల నేతలను పంపింది. వీరు రెండు రాష్ట్రాలను సందర్శించి వారి రిపోర్టులు ప్రభుత్వానికి సమర్పించారు. అయితే వీరి రిపోర్టులకు ప్రాధాన్యమివ్వకుండా ఇంగ్లీషు దినపత్రికలలో ప్రచురితమైన రాజస్తాన్, ఛత్తీస్‌ఘడ్‌లకు సంబంధించిన సమాచారంపై ఆర్థిక శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడం గమనార్హం.

***సమావేశపు సారాంశం ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించటానికి సిద్ధంగా లేదు. తాను ప్రతిపాదించిన జిపిఎస్ విధానాన్నే ముందుకు తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. ఇప్పుడు జరుగుతున్న ఉద్యమాల తీవ్రత సరిపోదు. మరింత తీవ్ర రూపంలో ఉద్యమాలు సాగిస్తేనే వచ్చే ఎన్నికల నాటికి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.***

**(8వ పేజీ తరువాయి)**

15. **గొంతులేని చిన్న సమూహాలు:** ఏలూరు వెంకటేశ్వరపురం బడి ఊరికి విసిరేసినట్టు వుంటుంది. అధ్వాన్నపు బడి. కానీ ఒకప్పుడు దాన్ని జనం పోరాడి సాధించుకొన్నారు. అందరూ కూలీలు. మగవాళ్ళు పనికి నూజివీడు వెళతారు. ఆడవాళ్ళు ఇళ్ళలో పనిచేస్తారు. దయనీయ వర్గం. ఇప్పుడు వాళ్ళబడి మాయమవుతోంది. పిల్లలు ఏలూరు నగరం సందులు గొందులు దాటి ప్రభుత్వ హైస్కూల్లో చేరాలి. వీళ్ళ ఊహకే ఇది అందడంలేదు.

ప్రకాశం జిల్లా ఉలిచి ప్రాథమిక పాఠశాల బ్రిటీష్ కాలంలోని ఎయిడెడ్ స్కూలు. అందరూ క్రిస్టియన్ మాదిగలు. ఆ రోజుల్లోనే బడి సాధించుకొన్నారు. వాళ్ళకిపుడు కొత్తగా జగనన్న కాలనీ కట్టిస్తున్నారు. అది మరీదూరం. గ్రామంలో ఈ గ్రూపు చెక్కుచెదరని వ్యక్తిత్వం, ఐక్యతగలది. బడి పోవడమంటే తల పోవడమన్పిస్తోంది వీళ్ళకి. తెగించి నిలబడ్డారు.

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిక నీర్జాపేట యానాదులది అందరికంటె దయనీయస్థితి. ఇటీవల దాకా వీళ్ళు అడవుల్లో వుండేవారు. ఇవుడిపుడే స్థిర నివాసానికి అలవాటు పడుతున్నారు. తల్లులూ తండ్రులు ఒక్కరూ చదువుకొన్నవారు లేరు. బడి కాలనీ మధ్యలో వుంది. మంచి టీచర్లు. దీంతో చిన్నగా పిల్లలు ఇపుడిపుడే బడి మొహం చూస్తున్నారు. చెట్లు చేమలు వాళ్ళ సొంతం. ఇపుడిది బుచ్చినాయుడు కండ్రిగ హైస్కూల్లో విలీనమయింది. దార్లంతా రద్దీ. భౌతిక దూరం ఎంతైనా సామాజిక దూరం వందలమైళ్ళు. విలీనమైతే హైస్కూలుకు పోవడం కల్ల! రాత్రి 9.30గం॥లకు వెళ్ళినా అందరూ గుమిగూడి గొల్లుమన్నారు! అన్నిటికంటె మమ్మల్ని కదిలించింది ఈ బడే.

సామాజికార్థిక పరిస్థితులతో నిమిత్తం లేని బుల్‌డోజరు సంస్కరణల్లో బలయ్యేది ఇలాంటి వారే! వీరంతా బడి బాట పట్టడేమే గొప్ప విజయం. చరిత్రనిపుడు మళ్ళీ మనం వెనక్కి నడిపిస్తున్నామన్పిస్తుంది.

16. బడి చుట్టూ తల్లులు: మన అట్టడుగు వర్గాల ప్రజానీకం చదువును అన్నిటికంటె తమ అవసరంగా, హక్కుగా గుర్తించిన రోజుల్లో మన మున్నాం. ఇది సమాజంలో వచ్చిన గొప్పమార్పు. అయితే ఆశ్చర్యకరంగా పేదల్లో పిల్లల చదువు బాధ్యత కూడా తల్లుల మీదనే పడుతోంది. మధ్య ఎగువ తరగతుల పరిస్థితికిది భిన్నం.

ఇప్పుడు బడి దూరమవుతోంది. పిల్లల భద్రత పెద్ద సమస్యగా మారింది. దూరమైనా భారమైనా పిల్లల్ని ఎక్కడికో పంపించగల శక్తి వారికి లేదు. అంతదూరం వారింకా ఎదగలేదు. ఈ దశలో బడి మూతపడ్డం వాళ్ళపాలిట అశనిపాతమైంది. పలాస నుంచి తిమ్మాపురం దాకా ఎక్కడికెళ్ళినా శోకాలు తీసిందీ, శాపనార్థాలూ పెట్టిందీ, తిరగబడిందీ మహిళలే. తెల్లవారి 7 గంటలకైనా, రాత్రి 10గం॥లకైనా బడి దగ్గరకు చేరి గోడు వెళ్ళపుచుకొంది వీరే. మైలవరం, ఉలిచి, తిరుపతి (కాకినాడ జిల్లా), ఆత్రేయ పురం, కోలలపూడి, కొండమూరు మహిళల చైతన్యం ఇలా సంఘటిత రూపం తీసుకోడం అద్భుతమన్పించింది. అసలు ప్రాథమిక పాఠశాలల్ని వీళ్ళ కప్పగించేస్తే ఏమవు తుంది? వీళ్ళ అనుమతి అంగీకారం లేకుండా బడిని కదిలించే హక్కు ఎవరికైనా ఎక్కడుంది?

పాఠశాల విద్యా విధాన నిర్ణయాల్లో ఈ తల్లుల పాత్రకు పెద్దపీట వుండాలి.

17. **రాజకీయ జోక్యం :** బడి విలీనాన్ని వ్యతిరేకిస్తున్నది ప్రధానంగా తల్లులు. వారి వెనకే తండ్రులూ, ఇతరులూ! దాదాపు వీరిది ఒంటరి పోరాటం. కానీ ఇది తెగించి చేస్తున్న పోరాటం. ఎక్కడికక్కడ వారు కుల మతాలకు, పార్టీలకు అతీతంగా సంఘటిత పడ్డం గొప్ప విషయం.

కానీ దీనికి ఏ అడ్డంకులూ లేవనలేము. 'నవరత్నాలు' తీసేస్తామని బెదిరింపులు వస్తున్నట్టు చాలామంది చెప్పారు. ఒత్తిడులు సరేసరి ఊరి ఉమ్మడి వ్యవస్థల్ని కలిసికట్టుగా కాపాడు కోవాల్సిన సందర్భాల్లోకూడా పార్టీల ప్రయోజనాలు ముందుకు రావడం బాధాకరం. పలాస, విజయరాయిలతో పాటు రాయలసీమలో ఈ ధోరణి ఎక్కువగా కన్పించింది.

అదే సందర్భంలో ఎక్కువ చోట్ల పాఠశాల విలీనాన్ని అడ్డుకొంటున్నది పాలక పార్టీ నాయకులే గావడం గమనార్హం. దాదాపు తల్లిదండ్రుల కమిటీల నాయకులు అందరు ఆ పార్టీవారే. ప్రదర్శనలు జరుపుతున్నదీ, అధికార్లకు అర్జీలు ఇప్పిస్తున్నదీ, ఎమ్మెల్యేల వద్దకు తీసుకెళుతున్నదీ, విజయ వంతంగా విలీనాన్ని చాలాచోట్ల నిలుపుదల చేస్తున్నదీ వారే, ప్రతిపక్ష పార్టీ పాత్ర దాదాపు శూన్యం. వామపక్ష పార్టీల ప్రజాసంఘాలు ప్రజలకు తోడుగా నిలబడుతున్నాయి. ఎక్కడికక్కడ స్థానిక సంస్థలు కొంత జోక్యం చేసుకొంటున్నాయి. అయితే వీటన్నింటి పాత్ర చాలా పరిమితం.

18. **మనబడి ఒంటరిది:** పిల్లల చదువులకంటె ఇప్పటి కుటుంబాలకు పెద్ద విషయం ఏదీలేదు. పేదల్లో పేదలుకూడా దీన్ని గుర్తించి పిల్లల్ని బడికి పంపుతున్నారు. ఇదోగొప్ప సామాజిక విప్లవం. కానీ అభివృద్ధి నిర్వచనంలో మాటల్ని దాటి ఆచరణలో ప్రభుత్వాలు దీన్ని ఏ మాత్రం పరిగణన లోనికి తీసుకొంటు న్నాయో మాత్రం సందేహాస్పదం. కాకుంటే చదువునొక పాపులర్ సంక్షేమ పథకంగానైనా చూడక తప్పనిసరి పరిస్థితి వాటికి వచ్చింది.

సామాజిక ఉద్యమ సంస్థలు, రాజకీయ పార్టీలు బడిచుట్టూ ఎంత పనిచేస్తున్నాయి? ఇది మాత్రం ప్రశ్నార్థకం. గొప్ప గొప్ప సంస్థల మనుకొనే వాటికన్నా సాధారణ పేద మహిళలే బడిచుట్టూ సమీకృత మవుతున్నారు. వాళ్ళకి తోడుగా నైనా ఎవ్వరూ వుండటంలేదు. అన్ని పార్టీల నుంచి పెద్ద వైఫల్యం కన్పిస్తోంది. పాపం పేద మహిళలు ఒంటరి వాళ్ళవుతున్నారు. బడిదగ్గరి కొచ్చేప్పటకి పెద్ద రాజకీయ శూన్యం కూడా కన్పిస్తోంది. "మాకు తోడెవ్వరు? ఎవరికి మేం చెప్పుకోవాలి" అని పెద్ద బోయగౌరి, కొండపేట, సంతపేట మహిళలు ప్రశ్నించినపుడు ' ఈ శూన్యాన్ని కూడా మీరే భర్తీ చేసుకోవాలి' అని చెప్పే ధైర్యం మాకుంటే ఎంత బావుణ్ణో అన్పించింది.

# 75 సంవత్సరాల స్వాతంత్ర్యం - ఆశలు, నిరాశలు

– రాంజీ తివారి

స్వాతంత్ర్యం సిద్ధించిన సందర్భంగా అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జాతిని ఉద్దేశించి చేసిన చారిత్రాత్మక ప్రసంగంలో 'ట్రస్ట్ విత్ డెస్టినీ' గురించి ప్రస్తావించారు. ఆయన ఉద్దేశ్యం ఏమిటంటే, ఒక రోజు మనం స్వతంత్ర దేశంగా మారాలని నిర్ణయించుకున్నాము మరియు ఆ వాగ్దానాన్ని నెరవేర్చాము. మన భవిష్యత్ తామే రూపొందించుకోగల స్వావలంబన కలిగిన దేశం మనది. ఈ స్వాతంత్ర్యం కోసం ఎన్నో తరాలు పోరాడి లక్షలాది మంది తమ జీవితాలను త్యాగం చేశారనే విషయం గుర్తుంచు కోవాలి. మన స్వాతంత్ర్య పోరాటం అనేక మూడవ ప్రపంచ దేశాలకు వలస పాలన నుండి స్వాతంత్ర్యం సాధించడానికి రోడ్ మ్యాప్ (మార్గదర్శిగా) మారడమే గాక ప్రపంచం మొత్తానికి ప్రేరణగా ఉంది. స్వాతంత్ర్యం తర్వాత మొట్ట మొదటగా దేశం ఏ దిశలో ముందుకు సాగుతుందనే ప్రశ్న తలెత్తింది. మేము ఇప్పుడు మన మార్గాన్ని నిర్ణయించుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నాము, కానీ చాలా బాధ్యతలు ఉన్నాయి. సరైన నిర్ణయాలు దేశాన్ని ముందుకు తీసుకెళ్తాయి, కాని తప్పుడు నిర్ణయాల పర్యవసానాలు మనమే భరించవలసి ఉంటుంది. ఆ కష్ట సమయాల్లో, మన నాయకులు దేశాన్ని పరిపాలించడానికి ఒక నియమావళిని రూపొందించారు, దానిని మనం మన రాజ్యాంగం అని పిలుస్తాము. ఈ రాజ్యాంగం మన స్వాతంత్ర్య పోరాట వారసత్వం. ఇది స్వాతంత్ర్య పోరాట ఆకాంక్షలను, కలలను

ప్రతిబింబిస్తుంది. మన రాజ్యాంగంలోని పీఠికను చదివితే, సమానత్వం, స్వేచ్ఛ మరియు న్యాయం అనే ప్రాథమిక సూత్రాలపై ఆధారపడిన ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థను మన కోసం ఎంచుకున్నామని చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఇది మనుషుల గౌరవాన్ని అత్యున్నత పీఠంపై ఉంచే అన్ని ఆధునిక విలువలను కూడా కలిగి ఉంటుంది. మన రాజ్యాంగం మన దేశ భవిష్యత్తుకు మార్గదర్శి మాత్రమే కాదు, మన దేశం సాధించిన దిశ మరియు పురోగతిని అంచనా వేయడానికి ఒక కొలబద్ధ. ఇప్పుడు ఇది మన 'ట్రస్ట్ విత్ డెస్టినీ'. మన విజయాలు మరియు లోపాలన్నింటినీ రాజ్యాంగంలో నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా కొలుస్తారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలు, విలువలే మనల్ని మనం అంచనా వేసుకోవడానికి ప్రధాన ప్రమాణాలుగా నిలుస్తాయని చెప్పవచ్చు. దాని అర్థం మనం మిగిలిన ప్రపంచం నుండి వేరు చేసుకుని, రాజ్యాంగం ఆధారంగా మాత్రమే అంచనా వేసుకుంటామని కాదు. వాస్తవానికి, మనతో పాటు స్వతంత్రంగా మారిన ఇతర దేశాలతో పోల్చితే, మనం ఎలా పనిచేశామో కూడా పరిగణనలోకి తీసుకుంటాము.

ఈ లెక్కలన్నింటిలో మనల్ని మనం అంచనా వేసుకుంటే, మన విజయాల గురించి మనం గర్వపడవచ్చు. మొట్ట మొదట, స్వాతంత్ర్యంతో పాటు, ప్రపంచ మంతటా ఆదర్శంగా భావించే రాజ్యాం గాన్ని మనకు మనం అందించు కున్నాము. ఇది విస్తృతమైనది మాత్రమే కాకుండా ఆధునిక ప్రజాస్వామ్యం యొక్క అన్ని విలువలను కలిగి ఉంది. అప్పటి ప్రతికూల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే ఇది మరింత గమనార్హం. దేశం స్వాతంత్ర్యం పొందుతున్నప్పుడు, అది కూడా మత ప్రాతిపదికన విభజించబడింది. ఒక మతంలోని దాదాపు సగం జనాభా కేవలం మతం ఆధారంగా ప్రత్యేక దేశాన్ని కోరింది మరియు పొందింది. ఆ పరిస్థితిలో, భారతదేశం సెక్యులర్‌గా ఉండాలని నిర్ణయించు కుంది. ఫలితంగా ముస్లిం జనాభాలో సగం మంది భారతదేశంలోనే ఉండాలని నిర్ణయించుకున్నారు. కొత్త దేశంలో తమను సమానంగా మరియు న్యాయంగా చూస్తారని పెద్ద లేదా చిన్న అన్ని మతాల ప్రజలు విశ్వసిస్తున్నారని చెప్పడానికి ఇది ఒక సూచిక.

సార్వత్రిక వయోజన ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టడానికి యూరోపియన్ దేశాలకు శతాబ్దాలు పట్టింది, అయితే భారతదేశంలో ఇది స్వాతంత్ర్యంతో పాటు వచ్చింది. ప్రపంచంలో కాలక్రమేణా అభివృద్ధి చెందిన అన్ని ప్రాథమిక హక్కులను మనం మన పౌరులకు ఇచ్చాము. పత్రికా స్వేచ్ఛ మరియు స్వతంత్ర న్యాయ వ్యవస్థ మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలుగా మారాయి. సమానత్వం స్వేచ్ఛ మరియు న్యాయం యొక్క అన్ని ప్రగతిశీల సూత్రాలను మేము అవలంబించాము, మన రాజ్యాంగంలో 'సానుకూల వివక్ష' అనే అత్యంత ప్రగతిశీల సూత్రాన్ని కూడా చేర్చాము. దీని ద్వారా, శతాబ్దాల వివక్ష కారణంగా వెనుకబడిన సమాజంలోని సమూహాలు, మిగిలిన వారితో చేరుకోవ డానికి మరియు సమాజంలోని ప్రధాన స్రవంతిలో చేరడానికి వీలుగా వారికి కొన్ని ప్రత్యేక హక్కులు ఇవ్వబడ్డాయి. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మనం చేసిన ఇవన్నీ మనకు మార్గదర్శక సూత్రంగా మారాయి.

ఈ మహోన్నతమైన సూత్రాలను అనుసరించడం వల్లనే దేశం దాదాపు అన్ని రంగాల్లో సప్తవర్ణ ప్రగతిని నమోదు చేసింది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన రెండు దశాబ్దాలలోనే మనం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి సాధించగలిగాము మరియు మన పరిశ్రమలు ఇప్పుడు ప్రపంచంలోని అత్యుత్తమమైన వాటితో పోటీ పడగలవు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో, మనము ఏబిసిడి నుండి ప్రారంభించాము. మరియు ఇప్పుడు ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలలో ఉన్నాము. విద్య మరియు ఆరోగ్య సంరక్షణరంగంలో మనము సాధించిన విజయాలు అద్భుతమైనవి అయినప్పటికీ, మనం ఈరోజు ప్రపంచంలో సమాచార సాంకేతికతను ఆధిపత్యం చేస్తున్నాము. నేడు మన ప్రభుత్వ రంగం దేశంలోని ప్రాథమిక మౌలిక సదుపాయాలను పొందగా, మన ప్రైవేట్ రంగం పోటీని అందించడానికి మరియు దానిని సమర్థవంతంగా చేయడానికి సమాంతరంగా అభి వృద్ధి చెందింది. ముడి చమురు, కొన్ని ఇతర ఖనిజాలు మినహా, మన దేశం ఇతర అన్ని రంగాలలో స్వావలంబన మాత్రమే కాదు, ఇతరులకు ఎగుమతి చేయగలదు. ప్రపంచ వ్యాప్తంగా శాంతి మిషన్లలో భారతదేశం పాల్గొనడం గమనార్హం. ఈ విజయాలన్నీ గర్వించదగిన విషయమైతే, మన పనితీరు నిరాశపరిచే కొన్ని అంశాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం సమయం లో చేసిన అనేక వాగ్దానాలు ఇప్పటికీ నెరవేరలేదు. ఈ దేశం ప్రతి ఒక్కరిని తన

పురోగతి మార్గం వెంట తీసుకుని వెళుతుందని మనము అనుకున్నాము. కానీ అది జరగలేదు. దేశం యొక్క విభజనకు దారితీసిన మత వైరస్ ఇప్పటికీ కొన్ని రూపాల్లో ఉంది. రాజకీయ నాయకులు దీనికి బాధ్యత వహించాలి. కుల వివక్ష మరియు మతపరమైన ద్వేషం ఇప్పటికీ మన సమాజంలో ఉంటూనే ఉంది. దీనివల్ల మనం ప్రపంచం ఎదుట అవమానభారంతో తలదించుకోవాల్సి వస్తున్నది. ప్రాంతీయ మరియు భాషా కలహాలు కూడా ఎప్పటికప్పుడు తలెత్తుతూనే ఉన్నాయి.

మనం ఒక వెనకబడిన దేశంగా మన ప్రయాణాన్ని ప్రారంభించి గణనీయ పురోగతిని సాధించాము. కానీ భారతదేశంలో ఆహార, దుస్తులు, గృహ, విద్య, ఆరోగ్య సంరక్షణ మొదలైన ప్రాథమిక సదుపాయాలను కోల్పోయిన ప్రజలు అధిక సంఖ్యలో ఉన్న మాట కూడా నిజమే. మనం చాలా అసమాన సమాజాలలో ఉన్నాము. మన దేశంలో పెద్ద సంఖ్యలో బిలియనీర్లు ఉన్నారని ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ, ఆకలితో బాధపడుతున్న మరియు నిరాశ్రయులైన ప్రజలు ఎంతో పెద్ద సంఖ్యలో ఉన్నారు. మనం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకుంటే మన పనితీరు దానికి సరిపోలాలి. కానీ విచారకరంగా, అది అలా లేదు. ఆధునిక ప్రజాస్వామ్యం యొక్క గొప్ప బెంచ్ మార్క్‌లో 'మానవ అభివృద్ధి సూచికల'లో మనము తక్కువ స్థానంలో ఉన్నాము. మన రాజ్యాంగం మనకు ఆలోచన మరియు భావప్రకటనా స్వేచ్ఛను ప్రాథమిక హక్కులుగా హామీ ఇస్తుంది, అయితే ఇతర దేశాలతో పోలిస్తే పత్రికా స్వేచ్ఛలో మనం తక్కువ స్థానంలో ఉన్నాం. మహిళల పట్ల వివక్ష మరియు శిశు మరణాల విషయంలో, మన రికార్డు చాలా దారుణంగా ఉన్నది. మన దగ్గర అత్యధిక సంఖ్యలో యువత ఉంటే, ప్రపంచంలోనే అత్యధికంగా నిరుద్యోగులు కూడా మన దేశంలోనే ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడే కీలకమైన సంస్థలన్నీ అధ్వాన్నంగా ఉన్నాయి. మనము 'విశ్వగురువు' అని చెప్పుకుంటున్నాము. కానీ ప్రపంచంలోని టాప్ 100లో మన విద్యాసంస్థలు ఏవీ లేవు.

మనకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన ఈ తరుణంలో మనము ఆత్మ పరిశీలన చేసుకోవడం ఎంతో ముఖ్యం. ఇది మనకు 75 సంవత్సరాల క్రితం చేసిన వాగ్దానాలను ఎంతవరకు నెరవేర్చగలిగామో మరియు ఆధునిక ప్రజాస్వామ్యం యొక్క అత్యున్నత ప్రమాణాలను సమర్థించడంలో ఇతర దేశాల పక్కన మనం ఎక్కడ నిలబడతామో. పరిశీలించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. మనం మన ప్రయాణాన్ని సామాజిక వైవిధ్యంతో ప్రారంభించాము. వైవిధ్యమే మన బలం అని అర్థం చేసుకోవాల్సిన అవసరం చాలా స్పష్టంగా ఉంది. మనం ఐక్యతను పెంపొందించుకుని, అన్ని విభిన్న అంశాలతో ముందుకు సాగితే, మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయగలం. మనం భిన్నమైన వ్యక్తులను గౌరవించడమే కాకుండా వారి నుండి నేర్చుకోవాలి. మనం ముందుకు సాగుతూ వారిని కూడా మనతో తీసుకు వెళ్లాలి. మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన 75వ సంవత్సరాల తర్వాత గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే, తమ పౌరులందరికీ ప్రాథమిక జీవన సౌకర్యాలను కల్పించే దేశాలు / సమాజాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయని అర్థం చేసుకోవాలి. దేశంలోని ప్రతి పౌరుడు తాను ప్రధాన స్రవంతిలో చేరినట్లు భావించినప్పుడే మన గణతంత్రం పురోగమిస్తుంది.

## "గాయాలు సలుపుతూనే ఉంటాయి"

- **ఎం. విజయ కుమార్,** ముప్పాళ్ళ (మం), గుంటూరు

**అక్కడెక్కడో రెండు దేశాలమధ్య యుద్ధం జరుగుతుంటే/**
**ఇక్కడ నా ఇంట్లో శాంతి చర్చలు మొదలయినాయి/**
**యుద్ధ విచిత్రం ......**
**కడుపుకోత మిగిల్చి కన్న కొడుకు బలయిపోతే/**
**గుండె మంటను కన్నీటితో చల్లబరుచుకుంటున్న తల్లుల కి/**
**కడదాకా తోడుంటాడనుకున్న కట్టుకున్న వాడిని/**
**మధ్యలోనే యుద్ధం ఎత్తుకెళ్ళి పోతే బిక్కుబిక్కుమంటున్న/**
**పిల్ల పక్షులని రెక్కలకింద దాచుకుంటున్న తల్లి పక్షులకి/**
**గాయాల దేహాలుగా మిగిలి బ్రతుకు శూన్యమైన వాళ్ళందరికీ ..../**
**మౌనాన్ని పాటిస్తూ... సానుభూతిని చూపిస్తూ... చర్చలు మొదలు/**
**మార్కెట్ మాయాజాలం నిత్యావసరాల ధరలకు/**
**రెక్కలు తొడిగి అంబరానికి ఎగరేస్తే... ఎగరలేని ఆదాయం/**
**ఆశల అవసరాలను కొద్ది కొద్దిగా తుంచేస్తోంది/**
**ఆదాయానికి అవసరాలకి పొత్తు కుదరక/**
**జమా ఖర్చులు చేసే గందరగోళం అంతు పట్టని పిల్లలకు/**
**కోరికల నియంత్రణ తెలియజేసే బతుకు యుద్ధ రాజీ చర్చలివి/**
**అసహనం వలదనే శాంతి కాముక చర్చలివి/**
**పరోక్ష యుద్ధ ప్రభావ సర్దుబాటు చర్యలివి/**
**యుద్ధమంటే అహాన్ని సంతృప్తి పరిచే గెలుపోటములే కాదు/**
**వొంటరిరాత్రి దిగులు దుప్పటి కప్పుకొని తలగడను కన్నీటితో తడపడం ..../**
**జ్ఞాపకాల అలజడిని నిశ్శబ్ద రాత్రులలో మౌనంగా భరించ డం/**
**ఎందుకు బతుకుతున్నామో తెలియక పోయినా .../**
**ఎవరో వొకరి కోసం ఎలాగోలా బతకాలనే/**
**కోరిక దీపానికి విశ్వాసపు చమురు నింపుకోవడం .../**
**యుద్ధమంటే ప్రత్యక్ష పరోక్ష ప్రభావ భారాలను మోయడం కూడా/**
**ఇవాళో ... రేపో యుద్ధం ముగుస్తుంది ఎవరో వొకరు గెలుస్తారు/**
**ఓడిపోయే వాళ్ళు ఎందరో .. గెలిచిన వాళ్ళలో కూడా/**
**యుద్ధం ముగిసినా గాయాలు సలుపుతూనే ఉంటాయి**
**శరీరాన్నో హృదయాన్నో బ్రతుకునో**

# మార్పు కోసం!

యుటియఫ్ 16వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా కథలు - కవితలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఆ కథలు - కవితల పోటీలో ద్వితీయ బహుమతిగా ఎంపికైన కథ...

- కె.వి.లక్ష్మణరావు, పి.గన్నవరం, తూర్పుగోదావరి

ఐదో తరగతి చదువుతూన్న అర్జున్ రెండు రోజుల నుండి బడికి రాకపోవడంతో కారణం తెలుసుకోవాలనుకున్నారు చంద్రమౌళి సార్ తెలివైనవాడు, ఎప్పుడూ తరగతిలో ప్రథముడిగా ఉండే అర్జున్ బడికి ఎందుకు రావడంలేదని ఆరోజు తరగతి గదిలో తోటి పిల్లలను అడిగారు. అప్పుడు అజయ్ లేచి "సార్! ఈబడికి రావడం వాడికిష్టంలేదట..నేను రాను, రాలేను... అని చెప్పాడు సార్ !" అన్నాడు "కారణం చెప్పాడా? " మౌళి సార్ అడిగారు.?

"లేదు సార్ " మీకిమ్మని ఉత్తరం కూడా ఇచ్చాడంటూ అర్జున్ వ్రాసిన ఉత్తరాన్ని సార్ చేతిలో పెట్టాడు.

మౌళి సార్ అ ఉత్తరాన్ని జేబులో పెట్టుకున్నారు. అప్పుడే "సార్! ఆకలౌతోంది ... అన్నం ఎప్పుడు పెడతారంటూ?"

కడుపు తడుముకుంటూ అడిగాడు ఏలేసు...

అందరికి దూరంగా వెనుక కూర్చున్న ఏలేసును .. వాడి మాటలను విన్న పిల్లలందరూ ఘొల్లున నవ్వారు.

మౌళి సార్ "సైలెన్స్"! అంటూనే...."ఏలేసూ! మొదటి బెంచీలో కూర్చో... నేను చెప్పినట్లుగా నువ్వు ఉంటే, అన్నీ వింటే అన్నం త్వరగా పెట్టిస్తాను. ముందు పలక మీద రాసిన అక్షరాలను చదువు!" అంటూ వాడి చొక్కా బొత్తాలను సరిగ్గా పెట్టి, తలకు నూనె వ్రాసారు. తరగతి గదిలో బాలబాలికలందరూ సార్ను ఆశ్చర్యంగానూ, ఏలేసును అసహ్యంగానూ గమనించడం సార్ దృష్టి దాటిపోలేదు. సాయంత్రం అయింది. మౌళి సార్ బడి నుండి ఇంటికి వచ్చారు. అప్పుడు అర్జున్ వ్రాసిన ఉత్తరం సంగతి గుర్తొచ్చింది.

వెంటనే తీసి చదవసాగారు.

గౌరవనీయులైన సార్కు నమస్కారం.....

"సార్! ఏలేసు సంచార జాతికి చెందినవాడు.. గోదావరి ఏటి గట్టు పైన గుడారాల్లో రెండేళ్ళుగా వాడి తల్లిదండ్రులతో ఉంటున్నాడు. తైల సంస్కారం లేని జుత్తు, చిరుగుల చొక్కా, అతుకుల నిక్కరుతో సందూ సందూ తిరుగుతూ అడుక్కునే వాడిని..

మా తరగతిలో చేర్చి మా ప్రక్కన కూర్చోబెట్టారు. వాడు చదువొద్దని ఏడుస్తున్నా... బలవంతంగా బడికొచ్చేలా చేస్తున్నారు.

చెమట కంపు కొట్టే వాడి పక్కన్న కూర్చోవలన్నా, వాడున్న గదిలో ఉండాలన్నా నాకెంతో అసహ్యంగా ఉంటోంది....

బాగా చదివే నేను బడిలో ఉంటే బడికీ, మీకూ కూడా పేరొస్తుంది. పేరు తెచ్చిపెట్టే నేను కావాలో, పేరు పాడు చేసే ఏలేసు బడికి రావాలో మీరే చెప్పండి సార్.... తప్పులుంటే మన్నించండి...

ఇట్లు
మీ శిష్యుడు,
అర్జున్

ఉత్తరం అంతా చదివిన మౌళిగారు చిన్నగా నవ్వుకున్నారు. ఆ రాత్రి అర్జున్ వ్రాసిన ఉత్తరాన్ని తల్చుకుంటూనే నిద్రపోయారు.

తెలతెల్లగా తెల్లారింది..

అర్జున్ ఇంటికి వస్తూన్న మౌళి సారన్ను చూడగానే అర్జున్ తండ్రి బ్యాంక్ ఉద్యోగి అయిన రామం గారు "రండి సార్!" అంటూ కూర్చీ వేశారు. "సార్! మా వాడిలో మార్పు రావాలి! వాడివైఖరిని మీరే మార్చాలి "రామం అన్నారు. "నేను ప్రయత్నిస్తాను!"

మౌళి సార్ సమాధానం ఇచ్చారు "అర్జున్! నీ కోసం సార్ వచ్చారు" అంటూ అర్జున్ని పిలిచారు.

అర్జున్ కొంచెం భయపడుతూనే మౌళి సార్ ముందు నిల్చొన్నాడు.

శభాష్! అర్జున్ ఒక్క అక్షరదోషం లేకుండా ఉత్తరం వ్రాశావు. అందుకు నిన్ను అభినందిస్తున్నాను. కానీ ఒక్క విషయం గాలి, నీరుకూ, సూర్యచంద్రులకు ఆఖరుకు మూగజీవులకు కూడా లేని తరతమ బేధాలు మనుషుల మధ్య మాత్రమే ఉన్నాయి, ఉంటున్నాయి. అది మంచిది కాదు. ఏలేసు బడికి వస్తే నువ్వు రానన్నావు కదూ!"

సార్! అంటే...!" ఏం మాట్లాడలేక తలవంచాడు అర్జున్...

భేష్! నీ అభిప్రాయం చక్కగా చెప్పావ్. కానీ ముందుగా నీకో కథ చెబుతాను విను... అంటూ కథను చెప్పసాగారు మౌళిసార్.

అర్జున్ కథ అనేసరికి ఆసక్తిగా వినసాగాడు.

సాంబయ్య అనే వ్యక్తి కత్తులు, కొడవళ్ళు కాల్చి పదును పెట్టి కమ్మరులు. ఒక ఊరి నుండి మరొక ఊరికి తిరిగే వాళ్ళు.

అతని కొడుకు రంగయ్య చదువుకోకుండా తండ్రికి ఆ పనిలో సాయం చేసేవాడు. శివపురం అనే ఊరిలో ఉన్న వారికి ఒక మాస్టారి దృష్టిలో రంగయ్య పడినాడు. రంగడితో " పని కూడదని బాల్యంలో చదవాలని, చదువే అసలైన ఆయుధం అని... కత్తుల్లాంటి ఆయుధాలు అనవసరం అన్నారు.

సాంబయ్య వద్దన్నా, రంగడు బడికి రానన్నా మాస్టారు వినలేదు.. రంగడిని బలవంతంగా బడిలో వేసి చదివించారు.

విత్తనం చిన్నదే.... కానీ మొలకెత్తితే.... చెట్టవుతుంది. నలుగురికీ ఉపయోగపడుతుంది. అలాగే రంగడు బాగా చదివాడు.

ఉపాధ్యాయుడయ్యాడు. చదువు విలువ తెలిసివచ్చింది. ఆ కుటుంబంలో అందరూ చదువుకుంటున్నారు.

ఆ రంగడు మా నాన్న...

రంగడికి చదువు చెప్పింది మీ తాతగారైన ధర్మారావు గారు....

ఆ మాటలు వినగానే అర్జున్ ఆశ్చర్యపోయాడు...

ఇప్పుడు చెప్పు చదువుకు తరతమ బేధాలుంటే రంగడు ఉపాధ్యాడయ్యేవాడా?

చినుకు చిన్నదే... కానీ చినుకూ, చినుకూ కలిసి వర్షం అవుతుంది. ఆ వర్షం వాన అవుతుంది. వాగు నదిలా ప్రవహిస్తుంది.

పచ్చని పంటలూ పండేలా చేస్తుంది.

మన చదువు మనకే కాదు అందరికీ ఉపయోగపడాలి....

మనిషిని పశువు నుండి వేరు చేసేది విద్య మాత్రమే...

అందుకే విద్య లేని వాడిని "వింత పశువు" అన్నారు...

ఏలేసును వింత పశువులా కాకుండా మంచి వ్యక్తిగా తయారు చేయాలనుకున్నాను మీ తాతగారే నాకాదర్శం...

ఒక దివ్వె వెలుగించు వేవేల దీపాలన్నట్టుగా మన చదువు పదిమందికీ వెలుగునివ్వాలి, సార్థకమవ్వాలి.

విద్య వివేకం నేర్పిస్తుంది!గానీ విషపు బీజాలు నాటదు. నీలో వివేకాన్ని మేలుకొలుపు. ఏలేసును నీ తోటి స్నేహితుడని, నీతో సమానంగా వాడికీ చదివే హక్కుందని గమనించు.. నే చెప్పవలసినది చెప్పాను. ఆపై నీ ఇష్టం!" అంటూ అక్కడ్నుంచి కదిలారు.

మౌళి సార్.

బయట కూర్చున్న రామాన్ని చూసి మౌళిసార్ నవ్వుతూ "చిన్న పిల్లలకు కథలంటే ఇష్టం. ఆసక్తిగా వింటారు. మీ నాన్న గారు ఉపాధ్యాయుడని నాకు తెలుసు, మా తాతయ్య ఆయుధాలకు పదును పెట్టే వాడని మీకు తెలుసు...

అర్జున్ కోసం ఆ ఇద్దరి మధ్యా కథనల్లి చెప్పాను. ఒక చిన్న మార్పుకోసం! ఏమీ అనుకోరుగా!" అన్నారు.

"వాడిలో మార్పుకోసం కథ చెప్పారు... తప్పదు, తప్పుకాదు... మార్పు ఎప్పుడూ మంచిదేగా! సార్!" రామం నవ్వుతూ మౌళిసార్ని సమర్థించారు.

మర్నాడు ఉదయం అర్జున్ బడికి వచ్చాడు. ఏలేసు పక్కన కూర్చున్నాడు....

వాడిచేత సరిగ్గా పలకపట్టించి పలక మీద అక్షరాలను చదివిస్తున్నాడు.

అది చూడగానే మౌళి సార్కు చాలా ఆనందం వేసింది. "పిల్లలూ! చదువులో వెనుకబడిన వారికి మీరు కూడా అర్జున్ చదువు చెప్పాలి. పంచే కొద్ది పెరిగేది విద్య మాత్రమేనని గమనించండి.! అర్జున్లో మార్పు మొదలైంది.. ఈ మార్పు మీ అందరిలో రావాలి.

అంటూ మౌళి సార్ చప్పట్లు కొట్టారు. అర్జునన్ను అభినందిస్తూ తరగతి గదిలో పిల్లలందరూ మౌళి సార్తో కలిసి చప్పట్లు చరానన్నారు.



## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| 2 సం॥ల చందా | రూ. | 275.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |



## పిఆర్సి 2022 సర్వీస్ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు

పిఆర్సి 2022 వలన సర్వీసు పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు గతంలో లేని విధంగా తీవ్రంగా నష్టపోయినారు.

1. **అంత్యక్రియల అలవెన్సులు :** గతంలో పెన్షనరు ఎస్పి/ఎఫ్పి మరణించినప్పుడు వారి కుటుంబానికి జిఓ ఎంఎస్ నం.39; తేదీ.08.03.2016 ప్రకారం మినిమమ్ రూ.15000/-లు లేక పూర్తిగా చివరి నెల పెన్షన్ ఏది ఎక్కువైతే అది మట్టి ఖర్చులకు ఇస్తున్నారు.
   పిఆర్సి 2022 జిఓ నం. 35 ప్రకారం సదరు అంత్యక్రియల అలవెన్సు అందరికి రూ.25000/-కు పరిమితం చేయడమైది. దీనిని మినిమమ్ రూ.25000/-లు లేక చివరి నెల పెన్షన్ మొత్తం ఏది ఎక్కువైతే అది ఇవ్వాలని నిర్ణయించాలి. ప్రస్తుతం నిత్యావసర వస్తువులు అధిక ధరలుగా ఉన్నందున ప్రస్తుత ప్రభుత్వం గతంలో ఉన్న దానికంటే పెంపుదల చేయకుండా తగ్గించడము అన్యాయము. ప్రస్తుతము సర్వీసు పెన్షనరు స్పౌజ్ మరణిస్తే రూ.25000/-లు చెల్లించుట లేదు. దీనిపై అసోసియేషన్ డైరెక్టరు గారి ప్రాతినిధ్యము చేయడమైనది.
2. **అడిషినల్ క్వంటమ్ పెన్షనర్లు :** జిఓ ఎంఎస్ నం.6; తేదీ. 12.01.2019 ద్వారా వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లకు ఆర్థిక, ఆరోగ్య, మానసిక స్థితులను పరిగణలోకి తీసుకుని 70/75/ 80/85/90/95/100 సం॥ల వయస్సు కలవారికి 10%, 15%, 20%, 25%, 30%, 35%, 40%, 50%గా సౌలభ్యం పొందుచున్నారు.
   పిఆర్సి 2022 నందు పై వాటికి కోత విధించి 7%, 12%గా జిఓ ఎంఎస్ నం.2; తేదీ.17.01.2022న ఉత్తర్వులు ఇచ్చినారు. దీనివల్ల ఆర్థికంగా చాలా నష్టము జరిగినది.
3. **డియర్నెస్ రిలీఫ్ :** 1-7-2018 నుండి రావలసిన డిఆర్లు బకాయిలు చెల్లించక రకరకాల జిఓల కాలయాపన చేస్తున్నది ప్రభుత్వము యిచ్చిన ఉత్తర్వులు ప్రభుత్వమే అమలు జరపలేక పోతున్నారు. డిఆర్ల పరిస్థితి గందరగోళము డిఆర్ ఎప్పటి నుండి బకాయిలో ఏమైపోయినాయో గందరగోళంలోకి నెట్టి వేసింది.
   ఈ మధ్య కాలంలో ఆన్లైన్లో గత ఆర్థిక సంవత్సరంలో డిఆర్ 01-07-2018 నుండి రావలెనని చూపించినారు. పెన్షనర్లు అందరూ ఎంతో ఆశతో అకౌంట్లఓ పడతాయని ఎదురుచూసారు. చివరికి నిరాశ మిగిల్చింది. అంతేకాకుండా సదరు మొత్తము సంవత్సరం ఆదాయంలోకి వచ్చి ఐటి పరిధిలోకి వచ్చి ఆదాయపు పన్ను అధికంగా చెల్లించవలసింది. గత నెల నుండి రెండు బకాయిలు బిల్లులు ఆన్లైన్లో కనిపిస్తున్నది. అది కూడా ఎప్పుడు ఎకౌంట్లో పడతాయో ఎదురుచూస్తున్నారు. నిర్ణీత కాలంలో చెల్లించకపోవడం వలన పెన్షనర్లు నిరాశ, నిస్పృహాలకు గురి అగుచున్నారు.
4. **ఐ.ఆర్. :** పిఆర్సి అమలు జరుగుతుంది. అంటే కొంత మొత్తం

**(తరువాయి 15వ పేజీలో)**

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ద్వారా విద్యా లక్ష్యాలను సాధించాలి

భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తికావస్తున్న నేటి తరుణంలో, రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలను, ఆశయాలను విద్యారంగం ద్వారా సాధించడానికి పాలకులు చేసిన కృషి వాటి అనుభవాలు, వచ్చిన ఫలితాలు వీటిని సమీక్షించుకోవడం అవసరం ఈరోజు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 20 20 వచ్చిన నేపథ్యంలో స్వతంత్రోద్యమ కాలంలో విద్య అందరికీ అందుబాటులోకి రావాలని, విద్య ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరకుండా పోవటమే కాదు ,కొన్ని వర్గాలను విద్యకు దూరం చేసే ప్రమాదకరమైన ప్రతిపాదన కూడా ఉండటం గమనించదగ్గ విషయం ఈ నేపథ్యంలో 75 సంవత్సరాల భారతదేశంలో విద్య దాని పరిణామం అంశాలను ప్రస్తావించుకుందాం.



**ఎన్.వెంకటేశ్వర్లు**
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

**స్వాతంత్రానికి ముందు**

బ్రిటిష్ వాళ్ళు భారతదేశానికి వచ్చేనాటికి 90 శాతం మందికి విద్య అందుబాటులో లేదు. అంటే బ్రిటీషు వారి కంటే ముందు దేశాన్ని పరిపాలించిన వారు విద్యని అందరికీ అందుబాటులోకి తీసుకురాకుండా అవరోధాలను సృష్టించారు పాలకవర్గాలకే చదువు,పాలితులకు చదువు అవసరం లేదని నిబంధన రూపొందించి అత్యంత దారుణంగా అమలు చేశారు అనేది స్పష్టమవుతుంది.

1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చేనాటికి అంటే బ్రిటిష్ వారు భారతదేశాన్ని వదిలి వెళ్ళే నాటికి 12% అక్షరాస్యత ఉన్నట్లుగా గణాంకాలు తెలియజేస్తున్నాయి. బ్రిటీష్ వారి కాలంలో కూడా అందరికీ విద్య, చదువుకునే అవకాశం దూరం చేశారని తెలుస్తుంది. బ్రిటిష్ వారి కాలంలో ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానం, "రూపంలో, రంగులో భారతీయులుగా ఉన్నా ఆచరణలో, ఆలోచనలలో బ్రిటిష్ వారిలాగా ఉండాలని లక్ష్యం"గా నిర్దేశించు కుంది. బ్రిటిష్ వారు వెళ్లిపోయిన మెకాలే విద్యా విధానం యొక్క అవశేషాలు ఇప్పటికీ మన ప్రజల్లో బ్రిటిష్ వాళ్ళని అక్కడక్కడ పొగుడుతున్న భావజాలం ఉండడానికి కారణం మెకాలే విద్యా విధానమే.

**స్వాతంత్ర్యానంతరం**

భారతదేశానికి స్వతంత్రం వచ్చే నాటికి దేశంలో అక్షరాస్యత తక్కువగా ఉండటం, సామాజిక వివక్షత కొనసాగటం ,భిన్నత్వంలో ఏకత్వం కలిగిన వారు ఉండడం ,లౌకిక విధానం మన దేశానికి పునాదిగా అవసరమని భావించడం, ప్రశ్నించే తత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరుకోవడం ఇలాంటి అన్ని లక్ష్యాలను సాధించడానికి విద్య సాధనంగా ఉండాలని రాజ్యాంగంలో పొందుపరచుకుని విద్య ప్రభుత్వ బాధ్యత అని నిర్ధారించుకున్నాం దాని కనుగుణంగా వివిధ రకాల కమిషన్లు వేసినప్పటికీ ఆచరణలో విద్య అందరికీ అందుబాటులోకి రావడానికి భిన్నంగా కొద్ది మందికే పరిమితమయ్యే పరిస్థితులు కూడా ఈ కాలంలో చోటుచేసుకున్నాయి 1948లో విద్యారంగంలో రాధాకృష్ణన్ కమిషన్ ప్రభుత్వం నియమించింది ఉన్నత విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ కమిషన్ ఏర్పాటు చేశారు ఈ కమిషన్ సిఫార్సుల్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసింది 1956లో మొదలియార్ కమిషన్ ని ఏర్పాటు చేశారు వృత్తి విద్యా కోర్స్ ని ప్రవేశపెట్టాలని ఈ కమిషన్ సిఫార్సులు చేసింది. 1966 లో కొఠారి కమిషన్ నియమించింది ప్రభుత్వం కామన్ స్కూల్ విధానం, విద్యకు జిడిపిలో 6% నిధులు కేటాయించాలి, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం నిధులు విద్యకు కేటాయించాలని ప్రతిపాదించింది. 1986లో నూతన విద్యా విధానం ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయాలని విదేశీ నిధుల్ని ఆహ్వానించాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ప్రవేశపెట్టాలని చెప్పింది. కొఠారి కమిషన్ను తప్ప మిగిలిన 3 కమిషన్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. ఎందుకని కొఠారి కమిషన్ అమలు చేయలేదు. కామన్ స్కూల్ విధానం కొనసాగితే అందరూ చదువుకొంటారు. చదువుకునే వాళ్ళ సంఖ్య పెరిగితే, చైతన్యం వచ్చి వ్యవస్థల మౌలిక స్వరూపాన్ని మారుస్తారని భయం పాలకవర్గానికి ఉంది. కనుక ఈ కమిషన్ల నుంచి సారంగా మనం తీసుకోవాల్సింది పాలకవర్గ ప్రయోజనం కోసమే. విద్యారంగంలో మార్పులు జరుగుతున్నాయి. అనే విషయం తరువాత రామ్మూర్తి కమిషన్, సుబ్రహ్మణ్యం కమిషన్ ఇలా రకరకాల కమిషన్లో వచ్చిన విద్య ప్రవేటికరణకు కార్పొరేట్ విధానాలకు ద్వారాలు తెరిచే న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 1986 ని అందరూ అమలు చేస్తూ వచ్చారు.

**2020 జాతీయ విద్యా విధానం**

విద్య ఉమ్మడి జాబితాలో ఉంది .ఈ దేశంలో దేనినైనా చట్టం చేయాలంటే పార్లమెంట్లో సమగ్ర చర్చ జరపాలి. ఏకాభిప్రాయం లేదా మెజార్టీ ద్వారా తీర్మానం చేసి రాష్ట్రపతి సంతకంతో చట్టం చేయాలి దీనికి భిన్నంగా పార్లమెంట్లో గానీ రాష్ట్రాలతో గాని సంప్రదించకుండా ఏకపక్షంగా, కొన్ని వర్గాలకే విద్యను పరిమితం చేస్తూ, విద్య కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ మతతత్వీకరణ కు బాటలు వేస్తూ జాతీయ విద్యా విధానం 2020ని ప్రవేశపెట్టింది .రాజ్యాంగంలో నిర్దేశించిన లక్ష్యాలు... భిన్నత్వంలో ఏకత్వం, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత, ప్రజాస్వామ్యం, ప్రశ్నించే లక్షణం లేకుండా రూపొందించిన ఈ విద్యావిధానం పురాతన సంస్కృతి సంప్రదాయాలను తిరిగి నెలకొల్పాలని చెప్పటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. భవిష్యత్తులో ఈ విద్యా విధానం

యథార్థకంగా అమలు జరిగితే పురాతన కాలంలో విద్య కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమైన విధానం అమల్లోకి వస్తుంది అందరికీ విద్యా లక్ష్యం సాధించటం అనేది అసాధ్యమవుతుంది. ఇక సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే భావనలు దేశద్రోహం కింద పరిగణించబడతాయి అలాగే విద్యార్థుల్లో చిన్నప్పటినుండే శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాలి అనే లక్ష్యం పూర్తిస్థాయిలో తుడిచి పెట్టుకుని పోతుంది.

**రాష్ట్ర విద్యారంగ పరిస్థితి**

కేంద్రం విద్యారంగంలో అమలు చేసిన విధానాల్ని రాష్ట్రాలు అమలు చేస్తూ వచ్చాయి. 2019 తర్వాత ఏర్పడిన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని ,విద్యాహక్కు చట్టాన్ని యధాతథంగా అమలు చేస్తున్నామని చెబుతూ పాఠశాలల విలీనాన్ని, ఉపాధ్యాయ పోస్టులకు కుదింపుని ముందుకు తీసుకొచ్చింది. వాస్తవానికి పాఠశాలల విలీనం కానీ ,ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుగాని జాతీయ విద్యా విధానంలో లేదు. ప్రపంచ బ్యాంకు విధానం సాల్ట్ ప్రాజెక్టులో భాగంగా ఈ విలీనం జరుగుతుంది. అలాగే బై జ్యూస్ తో ఏర్పరచుకున్న ఒప్పందం మేరకు విద్య కార్పోరేటీకరణ వైపు వెళ్ళటానికి ఈ సంస్కరణలు దోహదం చేస్తాయి .ఇప్పటికే ఉన్న 45 వేల పాఠశాలలను 12 వేల పాఠశాలలో కుదించడానికి, 50 వేల ఉపాధ్యాయ పోస్టులను కుదించడానికి ,వేలాది ఉపాధ్యాయ పోస్టులను అప్‌డేషన్ పేరుతో రద్దు చేయడానికి మార్గం సుగమనం అవడానికి ఉపయోగపడే సంస్కరణలు లాగా ఇవి కనిపిస్తున్నాయి. ఎందుకంటే విలీనంపై ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తున్నా సంస్కరణ పేరుతో ప్రభుత్వం ముందుకు పోతుంది.

**ఏమి జరిగింది**

పాలకవర్గ ప్రయోజనాన్ని నెరవేర్చే కమిషన్లను ప్రభుత్వాలు యధాతరంగా అమలు చేశాయి. కానీ పాలితుల ప్రయోజనాన్ని కాంక్షించే కొఠారి కమిషను ఏదో ఒక కారణంతో అమలు చేయకుండా బుట్టదాకలా చేసాయి. కనుక పాలకవర్గ ప్రయోజనం కోసమే విద్యారంగంలో మార్పులు జరుగుతాయి అని అంశాన్ని స్పష్టంగా నిర్ధారణకు రావచ్చు.

ప్రజలను మనోభావాల ఘర్షణ లోకి నెట్టి అన్ని రంగాలలో ప్రైవేటీకరణ చేస్తున్నారు. దానిలో భాగంగా విద్యారంగ సంస్కరణ లను వేగవంతంగా చేస్తున్నారు.

ప్రపంచ స్థాయి విద్యార్థిని తయారుచేయడం సంస్కరణల లక్ష్యం అని పైకి చెబుతున్నా ఆచరణలో ఉపాధ్యాయుల పోస్టులను కుదించడం లక్ష్యంగా ఉంది.

స్వాతంత్ర పోరాట సందర్భంగా ప్రజలందరి ఆకాంక్షలైన లౌకిక విధానం, సామాజిక న్యాయం గతంలో సాధించుకోలేకపోయినా, ఇప్పుడు మరింత ప్రమాదంలో పడ్డాయి.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం ప్రభుత్వ కర్తవ్యం స్థానంలో అశాస్త్రీయ భావాలను పుంకానుపుంఖాలుగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం లక్ష్యంగా ప్రస్తుత సమాజాన్ని నడుపుతున్నారు.

విద్య సామాజిక అంతరాలను తగ్గించాలి, దానికి భిన్నంగా అంతరాలను మరింత పెంచేదిగా ప్రస్తుత విద్యా లక్ష్యాలు ఉన్నాయి.

ప్రాచీన సంస్కృతి సంప్రదాయాల పేరుతో గత సమాజపు అవలక్షణాలు ఐన కొద్దిమందికే విద్యను పరిమితం చేయటం, స్త్రీలను రెండవ తరగతి పౌరుల్లాగా చేయడం ,ఉన్నత వర్గాల అధిపత్యాన్ని మరింత ఘనీభవవించేట్లు చేయటం.

అంతిమంగా ప్రశ్నించని బుర్రలనుతయారు చేయడం నేటి విద్యా లక్ష్యాలుగా ఉంటున్నాయి.

ఈ దేశం మనందరిదీ.. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న జాతీయత భావం స్థానంలో, ఒకే మతం.. ఒకే జాతి.. ఒకే భాష అనే అనే సంకుచిత భావనలు పెంపొందించడం లక్ష్యంగా విద్య ఉన్నది.

ఉద్యమాల ద్వారా సమస్యలను పరిష్కరించే స్థానంలో బానిసత్వం లాగా అడుక్కునే స్థితికి ప్రజలను తయారు చేయటం లక్ష్యంగా ఉంది.

**ఏం చేయాలి**

రాజ్యాంగంలో నిర్దేశించిన లక్ష్యాలు సాధనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని కొనసాగించే దానికోసం, లౌకిక సమాజాన్ని, ప్రజా స్వామ్యాన్ని, ప్రశ్నించే తత్వాన్ని ఈ దేశంలో మరింత అభివృద్ధి చేసే దానికోసం, ఉపాధ్యాయులతో పాటు కలిసి వచ్చే విద్యారంగ శ్రేయోభిలాషులని కలుపుకుని "మనం భారతీయులం మనమంతా బంధువులం" అనే ఒక శాస్త్రీయ నినాదంతో మన భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి. విద్య ద్వారా సాధించాల్సిన సమాన అవకాశాలు సమానత్వపు భావన సాధించే దానికోసం ఉపాధ్యాయులు మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధపడాలి.

---

**(13వ పేజీ తరువాయి)**

చేతికి వస్తుందని ప్రతి ఉద్యోగి పెన్షనరు ఎదురుచూస్తారు. కాని పిఆర్‌సి 2022 చరిత్రలో లేని విధంగా 27% ఐ.ఆర్. తీసుకుం టున్నవారికి 23% ఫిక్స్‌డ్‌గా నిర్ణయించినందువలన పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయారు. మరలా క్రొత్త పిఆర్‌సి వచ్చేవరకు బేసిక్ పేలో ఒక్క రూపాయి కూడా పెరగలేదు. వీరికి ఇతర ఇంక్రిమెంట్లు ఏమి ఉండవు. క్రొత్త పిఆర్‌సి నాటికి ఎందరు వుంటారో తెలియదు.

5. **ఆధారపడిన వితంతువు / విడాకులు :** జిఓ నం.152 ఫైనాన్స్ పెన్షన్; తేదీ.23.11.2019 ప్రకారం 45 సం॥లు పైబడిన వారికి పెన్షనర్లపై ఆధారపడి జీవిస్తున్న, డైవర్స్‌డ్ మహిళలకు ఫ్యామిలీ పెన్షన్ నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు యిచ్చినారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం పాతవారికి కొనసాగించినా క్రొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు కావడము లేదు. దీనిపై ప్రభుత్వం సదరు ఉత్తర్వులు ఇవ్వాలి. తల్లిదండ్రులను పోగొట్టుకుని, జీవనాధారము లేక ఉన్న ఆధారితమైన వారికి 45 సం॥లగా నిర్ణయించడము అన్యాయము.
6. **పెన్షన్ పంపడం :** ప్రస్తుతము ప్రభుత్వము పింఛను మంజూరు అధికారాన్ని రాష్ట్ర ఆడిట్ కార్యాలయము పరిధిలోనికి తీసుకు రావాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఏ విధమైన అవినీతి లేకుండా సకాలంలో పెన్షన్ మంజూరు ఉత్తర్వులు అందుతున్న ఏజి కార్యాలయము ద్వారానే పింఛను మంజూరు అధికారం ఉండాలని పెన్షనర్లు కోరుకుంటున్నారు.

# కొంపలు ముంచిన ఉదాసీనత



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

చదువు ఎలా చెబితే పిల్లలకు వంటబడుతుంది అనే సంగతి మరుగునపడిపోయింది. బడిని ఎలా కాపాడుకోవాలి? మోయలేని భారం నుండి ఎలా తప్పించుకోవాలి అనే సంగతులు ముందు కొచ్చాయి.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో విద్యా వ్యవస్థపైనా, ఉపాధ్యాయుల పైన పిడుగులు పడ్డట్టు అయింది.

ఎయిడెడ్ స్కూళ్ళు కాలేజీల మూత, మాతృభాషా మాధ్యమం రద్దు, ప్రాథమిక పాఠశాలల మూత, 3,4,5 తరగతులు హైస్కూల్సులో విలీనం, తరగతి విద్యార్థుల సంఖ్య పెంపు – ఉపాధ్యాయుల పని గంటల పెంపు, ఉపాధ్యాయ పోస్టుల రద్దు – చకచకా జరిగి పోయాయి. ఇంకా చాలా జరగబోతున్నాయి.

ప్రతిఘటిస్తే "మీకు మాట్లాడే హక్కే లేదని" బెదిరింపులు – ఉపాధ్యాయులకు ఒక పౌరులుగా మాట్లాడే హక్కు కూడా లేదనే వరకు పరిస్థితులు ఎందుకు వచ్చాయి? ఇదంతా ఒక్క రోజులో జరిగింది కాదు. ఎప్పుడు ఎలా మొదలయిందో? ఉపాధ్యాయుల ఉదాసీనత పట్టనితనం ఎంత ప్రమాదకర పరిణామాలకు దారితీసిందో తెలుసుకొనే ముందు ఉపాధ్యాయుల గురించి, బడి గురించి ప్రముఖ విద్యావేత్త బాలల ప్రేమికుడు "గిజూబాయి"గారు ఏమి చెప్పారో గుర్తు చేసుకొందాం.

– ఉపాధ్యాయులంతా ఒక వర్గంగా సమీకృతం కావాలి. వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఆశయాలు ఉండాలి. సమాజాన్ని సుసంపన్నం చేసే విద్య బాలలకు అందించాలి.

– ఉపాధ్యాయులు స్వయంగా సామాజిక బానిసత్వం నుండి రాజకీయ బానిసత్వం నుండి విముక్తులై ఇతరులను కూడా విముక్తులు చేయాలి.

– అధ్యయనం, అధ్యాపనం ఉపాధ్యాయుల ఊపిరిగా ఉండాలి. ఉపాధ్యాయుడు చెట్లకిందనైనా బోధన చేయవచ్చుగాని బానిసత్వాన్ని అంగీకరించకూడదు. సమాజానికీ ప్రభుత్వానికీ వ్యతిరేకంగా నిలబడాల్సిన అవసరం ఉంటే అందుకు సిద్ధపడాలి.

– ఉపాధ్యాయుడు జ్ఞాన సంపాదనలో మునిగిపోయి ఉండాలి. జ్ఞాన సంపాదన లేని ఉపాధ్యాయుడు కేవలం బిక్షుకుడు మాత్రమే ధనం లేకుండా దాతగా ఇతరులకు ఏమి ఇవ్వగలడు?

ఇంతకాలం మనం ప్రభుత్వ సేవకులుంగానే పనిచేసాం – మన వృత్తి ధర్మాన్ని పాటించి ఉండ వచ్చు. మన పని ఏదో మనం చేసుకొనిపోతూ ఉండవచ్చు. కాని, ఉన్నవి కూడా ఊడిపోతుంటే ఒక్కో వ్యవస్థ కూలిపోతుంటే పట్టనట్టు ఉండిపోయాం. గొణుక్కుంటూ సర్దుకు పోయాం. మనతోపాటు మేధావులూ మౌనంగా ఉండిపోయారు. ఎవరికి వారు నసుగుతూ సంఘటితం కాకుండా ప్రతిఘటించకుండా ఉండిపోయారు. మన ఉదాసీనతే మన కొంపముంచింది. ఏయే విషయాలు ఎలా జరుగుతూ వచ్చాయో క్లుప్తంగా నెమరువేసుకొందాం.

1. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. రాష్ట్రాన్ని పాలించడానికి కావలసిన చట్టాలు ఏవో రాజ్యాంగం ఇచ్చింది. కాని రాష్ట్రానికి ఒక విద్యా విధానం, పాలసీ రూపొందించుకోలేదు ఇప్పటికీ. ఉన్నవన్నీ జిఓలే – కార్యదర్శి డైరెక్టర్ స్థాయి అధికారులు ఇచ్చిన ప్రభుత్వ ఆర్డర్లే. ఈ అర్డర్లు ఇవ్వాలంటే ఏదో ఒక నిబంధనకు లోబడి ఇవ్వాలి. అలా నిబంధనలతో ఉన్న పాలసీ లేదు. అందుకే ఎవరికి ఇష్టమైనవి అవసరమైనవి అప్పటికప్పుడు ఇవ్వడంతో – అనేక రకాలైన బడులు తలాతోకా లేకుండా ఏర్పడ్డాయి. మాధ్యమాల రద్దు, పాఠశాలల రద్దు, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు, పని గంటల భారం, మంచీ చెడుల గురించి చర్చలు లేవు. పాలసీ ఉంటే కోర్టులకు వెళ్లడానికి వీలయ్యేది – ప్రతిదాన్ని ఉద్యమాలతో ఆపలేరు. రోజుకో కొత్త జీఓలు వస్తూ ఉంటే ఎన్నిటిని ప్రతిఘటించగలరు? ఇప్పటికైనా ఉపాధ్యాయ లోకం ఈ పాలసీ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టాలి. బడి అంటే ఇలా ఉండాలి? చదువులంటే ఇలా ఉండాలి? అనే చర్చలు జరిగితే నష్టం ఏముంది – చిలికితేనే అమృతం వస్తుంది.
2. బడిని గురించి కొన్ని జీఓలు లేకపోలేదు. ఒక అవగాహన వుంది. కనీసం ఐదు ఎకరాల స్థలం ఉండాలి. సబ్జెక్టు టీచర్లతో పాటు క్రాఫ్ట్, డ్రాయింగ్, పిఇటి పోస్టులుండాలి. ఒక హెడ్మాష్టర్, అటెండర్, ఆఫీసు స్టాఫ్ ఉండాలి. ప్రతి తరగతికి ఒక గదితో పాటు ల్యాబ్ లైబ్రరీ ఉండాలి. వాటికి సహాయకులుండాలి – వాచ్‌మెన్ ఉండాలి.
తొలినాళ్లలో ఏర్పడిన హైస్కూల్సు ఇలాగే ఏర్పడ్డాయి. పంచాయితీ స్థాయిలో ఎలిమెంటరీ స్కూళ్లు పెద్దవిగా నలుగురైదుగురు ఉపాధ్యాయులతో ఉండేవి. ప్రతి రోజు సాయంకాలం ఒక గంట పిల్లలు ఆడుకొనే వారు.
క్రమక్రమంగా డ్రాయింగ్, క్రాఫ్ట్ పోస్టులు పోయాయి. ఆటలు ఆడటం దండగ అనే పరిస్థితి వచ్చింది. లైబ్రరీ ల్యాబ్‌లు మూత పడ్డాయి. లైబ్రేరియన్, ల్యాబ్ పోస్టులు పోయాయి. మన చేతుల్లో ఏమీ లేదని ఉదాసీనంగా ఉన్నాం. కనీసం గ్రంథాలయంలో పుస్తకాలు పిల్లలకు ఇచ్చి చదివించడం కూడా దండగ్గా మారి పోయింది.
పుస్తకాలు చదవని విద్యార్థి, ఆటలు ఆడని విద్యార్థి – ఆలోచన పరుడుగా, ఆరోగ్యవంతుడిగా ఎలా ఎదుగుతాడు. ఒక బడి ఈ పని కూడా చేయలేదా? ఈ పనిచేస్తే అడ్డుపడేవాళ్లు ఎవరు?
3. ఒకప్పుడు ప్రైవేట్ స్కూళ్లు, కాన్వెంట్లు లేవు. ఎక్కడో ఋషివ్యాలి లాంటి ప్రత్యేక తరహా స్కూళ్లు ఒకటి రెండు ఉండేవి. పిల్లలంతా పేద ధనిక కుల మత తేడాలు లేకుండా అందరు ప్రభుత్వ బడుల్లోనే చదివేవాళ్లు. ఇప్పుడు మనం అడుగుతున్న కామన్ స్కూళ్ల వంటివే ముందు ఉండేవి. ఉపాధ్యాయులంతా ఎక్కడ పని చేస్తూ ఉంటే అక్కడే నివాసం ఉండేవారు. గ్రామస్థులతో

తల్లిదండ్రులతో సంబంధాలు ఉండేవి. ఉపాధ్యాయులు ఊళ్లో ఉన్న యువకులు పిల్లలతో సాయంకాలం స్కూల్ గ్రౌండ్‌లో కలిసి ఆడుకునే వారు.

ఉపాధ్యాయుల జీతాలు కొద్ది కొద్దిగా మెరుగు పడసాగాయి. రవాణా సౌకర్యాలు పెరిగాయి. పట్టణాల అభివృద్ధికి వేగవంత మైంది. ఉపాధ్యాయులు పట్టణాల్లో కాపురాలు పెట్టారు. బడితో మమేకత పోయింది. జనంతో సంబంధాలు తగ్గిపోయాయి.

4. ఇంగ్లీషు కాన్వెంట్లు ఒక్కొక్కటిగా రావడం ప్రారంభమయింది. ఇంగ్లీషు ప్రాధాన్యత పెరిగింది. జనంలో ఇంగ్లీషు మోజు ఎక్కువ యింది. ధనికవర్గం మధ్య తరగతి వారు తమ పిల్లల్ని కాన్వెంట్లుకు పంపడం ప్రారంభమయింది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుతూ వచ్చింది. కాలనీలలో ఏకోపాధ్యాయ పాఠశాలలు పెట్టి ప్రభుత్వం బడిని జనానికి దగ్గర చేసామని చెప్పింది. పెద్దదిగా ఉన్న ఊరి ఎలిమెంటరీ స్కూల్లో పిల్లలు తగ్గారు. అవి కూడా ఒకరిద్దరి టీచర్లకు పరిమితమయింది. చదువుల్లో నాణ్యత తగ్గింది. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు పెట్టి పిల్లలకు ఉపాధ్యాయుల్ని దూరం చేసింది. అయినా చూస్తూ ఉన్నాం.

5. ఇంగ్లీషు మీడియం స్కూళ్లు ఎక్కువయ్యాయి. కార్పొరేట్ స్కూళ్లు వచ్చాయి. పిల్లలపైన ఒత్తిడి పెరిగింది. తల్లిదండ్రులకు చదువులు మోయలేని భారం అయ్యాయి.

పాఠాలు చెప్పడం అర్థం చేసుకోవడం పోయింది. రుబ్బుడు ఎక్కువైంది. పరీక్షలు, మార్కులతో, హోమ్ వర్కులతో పిల్లలపై మరింత వత్తిడి పెరిగింది. మార్కులు, ర్యాంకులతో ప్రైవేట్ స్కూళ్లు విద్యా వ్యవస్థను వ్యాపార వ్యవస్థగా మార్చేసాయి. అత్యధిక రిజల్ట్సు సాధించడమే లక్ష్యంగా మారింది. కార్పోరేట్ స్కూళ్లు ఫ్యాక్టరీల్లా మారాయి. ప్రభుత్వ స్కూళ్లు అనాధలయ్యాయి. వాటి అభివృద్ధిని పట్టించుకొనేవాళ్లు కరువయ్యాయి.

ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం కులాలకు వర్గాలకు వివిధ రకాల స్కూళ్లు ప్రారంభించింది. పసితనంనుండే అందరి మధ్య విభజన చేసింది.

చదువు అంటే ఇంగ్లీషు మీడియం, రిజల్టు శాతం పెంచడం ఇవి రెండే మిగిలాయి. చదువుల్లో నాణ్యత ఎంత అనేది పోయింది. అయినా ఉపాధ్యాయ వర్గం చూస్తూ ఉదాసీనంగా ఉండిపోయింది.

6. ప్రభుత్వ స్కూళ్లు కూడా రిజల్టు శాతం పెంచుకొనే మార్గాలు చేపట్టాయి. బేసిక్స్ వచ్చినా రాకపోయినా పరీక్షల్లో పాస్ కావడానికి ప్రభుత్వమే మెటీరియల్ ఇచ్చి రుబ్బుడు కార్యక్రమం ప్రోత్సహించింది. టెన్త్, ఇంటర్ రిజల్ట్స్ పెంచడమే అందరి లక్ష్యంగా మారింది. ఎన్ని రకాల అక్రమ వక్ర మార్గాలు ఉంటే అన్ని మార్గాలను ఉపయోగించుకొంటున్నారు.

ఈ రిజల్టు శాతం పెరగడం కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు, ఎంసెట్ కోచింగ్ సెంటర్లకు పండగ అయింది.

అయినా మనం చూస్తూ ఉన్నాం. అందరితో పాటు మనం అందులో కొట్టుకొని పోయాం.

7. ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు, ప్రైవేట్ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలు ఇబ్బడి ముబ్బడిగా వచ్చాయి. ప్రభుత్వ అత్యుత్తమ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలు కూలిపోతుంటే చూస్తూ ఉన్నాం - నాసిరకం శిక్షణలతో నైపుణ్యంలేని తరాలను తయారు చేస్తున్నాం - వీళ్లంతా విధ్వంసకులుగా చెడు మార్గాలు పట్టకుండా వ్యవస్థ కాపాడుకోగలదా?

జరుగుతున్న ఘోరాలు నేరాలు ఎవరు చేస్తున్నారు? ఒక పాఠం అర్థం చేసుకోకుండా పాసైన వారు సమాజాన్ని ఎలా అర్థం చేసుకొంటారు. పుస్తకాలు చదివే అలవాటు లేని వాళ్లు ప్రపంచాన్ని ఎలా అర్థం చేసుకుంటారు.

**తాజా పరిస్థితులు :** ఉపాధ్యాయ నియామకాలు లేని నాడు-నేడు ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టిన పనులు - అమ్మఒడి ఇవ్వడంలోని మతలబు, తెలుగు మీడియం మూసేయడం, ఎలిమెంటరీ స్కూళ్ళ మూతతో మొత్తం వ్యవహారం పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలబాట పట్టించ డానికే. ఈ సంవత్సరం అమ్మఒడి జూన్‌లో ఇవ్వడంలో ఉన్న ఉద్దేశ్యం కూడా అదే. అసలు కరోనా రాకుండా ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెరిగేది గాదు. తగ్గేదికూడా.

నాడు-నేడుతో ప్రభుత్వం బడుల్ని బాగు చేస్తున్నారనే పేరు సంపాందించి దాని వెనుక నడిపిన తతంగం ఇదంతా. హైస్కూళ్లలో అదనపు గదులు కడతారని ఆశించవద్దు. ఒకటి రెండేళ్లు కాలం గడుపుతారు ఈలోపు ఖాళీ అయిన ఎలిమెంటరీ స్కూలు బిల్డింగ్‌లను ప్రైవేట్ వారికి అప్పగిస్తారు. అందుకే ఉచితంగా చదువు చెప్పే రిటైర్ లేదా నిరుద్యోగ యువకులకు అవకాశం ఇస్తూ జిఓ ఇచ్చారు. వారిని అమ్మఒడి డబ్బులు తీసుకొని చదువు చెప్పమంటారు. రెండు మూడేళ్లు విడగొట్టడాలు కలపడాలు జరుగుతూనే ఉంటాయి. ఇంక రెగ్యులర్ ఉపాధ్యాయులందరు. అంతా ఒప్పందం లేదా అమ్మఒడి తీసుకొని పని చేయడం.

**మనకు ఇంకా అర్థంగాని విషయాలు.**

1. ఏ మీడియం శాస్త్రీయం - ప్రపంచ పరిశోధనాలన్నీ ఏమి చెబుతున్నాయి.
2. పాఠ్యేతర పుస్తకాలు చదవడం - ఆటలు ఆడడం - పిల్లల చదువులకు అడ్డమా? లాభమా?
3. స్వయంగా అర్థం చేసుకోవడం - స్వంత భాషలో స్వంత భావాలతో పిల్లలు రాయగలరా లేదా?
4. ర్యాంకులు, మార్కులు పరీక్షలు - లేకుండా చదువులు సాధ్యమా సాధ్యం కాదా?
5. భాషా సాహిత్యాలకు సామాజిక శాస్త్రాలకు స్థానం లేకుండా కేవలం గణితం సైన్సులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తే మంచి పౌరులుగా వ్యక్తులుగా ఎదగడం సాధ్యమేనా?
6. చదువుల్లో ప్రధాన పాత్ర ప్రాథమిక విద్యదే అని కష్టమంతా ప్రాథమిక ఉపాధ్యాయుడిదేనని నమ్ముతున్నారా లేదా?
7. ప్రాథమిక పాఠశాలలను మూసి, తరగతులను చీల్చి ఉపాధ్యాయులను తగ్గించి తరగతిలో పిల్లల సంఖ్య పెంచి పరభాషా మాధ్యమంలో చదువు చెప్పడం, చదువు నేర్చుకోవడం, సాధ్యమేనా?

అందరిలా ఉపాధ్యాయులు కూడా ఆలోచించడం వలనే ఈ పరిస్థితి వచ్చింది - ఇప్పటికైనా ఉపాధ్యాయులు మేల్కోవాలి. గిజుబాయి చెప్పిన మార్గంలో నడవాలి. కష్టమనుకొంటే కష్టాలు తప్పవు.

# వ్యవహారికభాష వ్యవస్థాపకుడు గిడుగు"

గ్రాంధీక భాష మార్గం మార్చి, వాడుక భాషకు ప్రాణం పోసిన మేరునగధీరుడు గిడుగు రామమూర్తి పంతులు. "కావ్య భాష వద్దు ం వ్యవహారిక భాష ముద్దు" అనే నినాదంతో ఉద్యమం చేపట్టి తెలుగు సాహిత్యంలో చారిత్రాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారు. 1911లో మొదలైన ఈ వ్యవహారిక భాషా ఉద్యమం సుమారు ఆరు దశాబ్దాల పాటు, ఆయన మరణించినా అనేక మంది కవులు, కళాకారులు, రచయితలు, పాత్రికేయులు తమ భుజాలపై మోసి చివరకు 1973లో తమ లక్ష్యాన్ని చేరుకున్నారు. వ్యవహారిక భాషాగా తెలుగు అటు పరిపాలనలో ఇటు విద్యాపరంగా పరిపుష్టం అయ్యింది. ప్రపంచ వ్యాప్తంగా 6000 భాషలు ఉండగా, దాదాపు 3000 భాషలు మృత స్థితిలో ఉండగా, 9.2 కోట్ల మంది మాట్లాడే మన తెలుగు భాష కూడ 2030 నాటికి చితికి శల్యం అయ్యే స్థితికి చేరుకుంటుంది అని సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి ప్రకటించుట తెలుగు ప్రజలకు, భాషాభిమానులకు గుండెల్లో గునపం దిగినట్టు అయ్యి, హృదయం కకావికలం అవుతుంది.. దీనికి ప్రధాన కారణం ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్ల భాష అంతర్జాతీయ భాషగా అవతరించి, తెలుగు ప్రజలు ఆ వ్యామోహంలో చిక్కుకుని , ఆంగ్లాన్ని అనుసరించటకు సిద్ధ పడుటయే..



ఐ.ప్రసాద రావు
తూర్పుగోదావరి జిల్లా

"నిలుచుటకు చోటు ఇస్తే - ఇల్లే నాది అన్నట్లు" నానుడిలా, ఉపాధి కోసం నేర్చుకున్న ఆంగ్లం ఇప్పుడు సర్వసం తానై మన జీవితాన్ని, స్థానికతను లాగేసుకుని, చివరికి మాత్రృభాషను కాలసర్పంలా మింగేస్తుంది.. ఏ జాతి ప్రజల ప్రగతికైనా మాతృ భాషే పునాది. అటువంటి కోవకు చెందినదే మన తెలుగు ప్రాచీన భాష. శాతవాహనుల కాలంలో జనించి, మధ్యయుగ కాలంలో పరిఢవిల్లి "దేశ భాషలందు తెలుగు లెస్స" అన్న కీర్తి గడించిన తెలుగు నేటికాలంలో అవసాన దశలో ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. మన పొరుగు రాష్ట్రాలలో వారి మాతృ భాషలైన తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ, మరాఠీ భాషలో ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, ఇతర భాషలకు తరువాతి స్థానం కల్పిస్తూ ముందుకు సాగుతూ ఉండగా, మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్లంలోనే అభివృద్ధి అనే భావనతో సాగుతున్నారు. " సైకో లింగ్విస్టిక్స్" సిద్ధాంతం ప్రకారం తల్లిదండ్రులు మాట్లాడే భాషను బట్టే , వారి పిల్లలు భాషలో పరిపక్వత చెందుతారు అని తెలిపారు. అంతేకాకుండా 2020 జాతీయ విద్యా విధానం (యన్.ఇ.పి) కూడా ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాల్సిన అవసరం ఉంది అని తెలిపింది.

1863, ఆగష్టు 29న జన్మించిన గిడుగు రామమూర్తి పంతులు గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి, అక్కడ ప్రజలు ముఖ్యంగా "సవరలు" మాట్లాడే భాష, పుస్తకాల్లో ఉన్న భాష అర్థంకాక వారిపడే ఇబ్బందులు దృష్టిలో వుంచుకుని, ఈయనే స్వయంగా సవర భాష నేర్చుకుని, లిపి, వ్యాకరణం, నిఘంటువు తయారు చేసి అక్కడ ప్రజలు అభిమానంతో పాటు ఆనాటి బ్రిటిష్ వారి ఆదరణ పొందాడు. ఈయన పరిశోధనలకు, కృషికి బ్రిటిష్ వారు 1913లో "రావు సాహెబ్" , 1934లో " కైజర్ హిండ్" బిరుదులతో సత్కరించారు. అయితే అక్కడితో ఆగకుండా పుస్తకాలులో ఉన్న భాష పండితులకే అర్థంకాని గ్రాంథిక భాష స్థానే, సామాన్య ప్రజలు మాట్లాడే వాడుకభాష ప్రవేశపెట్టేందుకు "వ్యవహారిక భాష ఉద్యమం" చేపట్టి, ఆనాటి తెలుగు భాషా ఉద్దండులైన జయంతి.రామయ్య, వేదం.వెంకట రామశాస్త్రి, శ్రీపాద కృష్ణమూర్తి వంటి వారితో "ఢీ" కొని, గురజాడ అప్పారావు, వీరేశలింగం పంతులు, తాపీ ధర్మారావు వంటి సహకారంతో వ్యవహారిక భాషా ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళారు. "తెలుగు" పత్రిక స్థాపించి చైతన్య పరిచాడు. రాజమహేంద్రవరంలో "వర్థమానాంధ్ర భాషా ప్రవర్తక సంఘం" స్థాపించి ఇక్కడ, తణుకు పలుచోట్ల సమావేశాలు నిర్వహించి వాడుక భాష ఆవశ్యకత తెలియజేశారు. ఆ కృషి ఫలితవే "శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం" లో పరిశోధనలు తెలుగులో చేయుటకు, "ఆంధ్ర విశ్వవిద్యాలయం" లో పరీక్షలు రాసేందుకు వీలు ఏర్పడింది. 1924లో కాకినాడలోని ఆంధ్ర సాహిత్య పరిషత్తు అధికారికంగా,వ్యవహారిక భాష వాడకంపై ఉన్న నిషేధం ఎత్తివేసింది. తెలుగు మన జీవనం, భావనం కావాలని...మన భాషకు విలువ లేకపోతే తెలుగు జాతికి దుర్గతి పడుతుంది అని భావించి , ఆధునీకరణకు ఆలోచన చేసిన వాగనశాసనుడు, భాషా భగీరథుడు, అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు రామమూర్తి పంతులు.. గ్రాంథిక భాష నుండి వాడుక భాషలో తెలుగు సాహిత్య చరిత్రను మలుపు తిప్పి, ఎన్నో పత్రికలు తెలుగునాట ఆవిర్భవించుటకు, ఎంతో మంది అక్షరాస్యత సాధించుటకు, ఎందరో కవులు, కళాకారులు రచయితలు అభివృద్ధి చెందుటకు కారణమైన గిడుగు రామమూర్తి జయంతినే మనం "తెలుగు భాషా దినోత్సవం"గా జరుపుకొనుట సమంజసమే కదా..!. 1969లో "తెలుగు అకాడమీ" ఏర్పాటు చేశారు.

పదహారణాల తెలుగు తనంతో, తెలుగు భాషలో విజ్ఞానం సంపాదించి, పరభాషలో ప్రావీణ్యం సాధిస్తూ నేటితరం కదలాలి. సి.నా.రె అన్నట్లు " తెలుగు జాతి మనదినిండుగ వెలుగు జాతి మనది" అంటూ జీవితాన్ని సాగించాలి. ఎక్కడ ఉన్నా మన తెలుగు భాషను మరువరాదు.. తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడటానికి మనము, ప్రభుత్వాలు కంకణం కట్టుకోవాలి. కమ్మనైన అమ్మ భాషను మదిలో భద్రపరచుకోవాలి. ప్రపంచ భాషల్లో నేడు తెలుగు 16వ భాషగా, దేశంలో 4వ భాషగా వర్ధిల్లుతున్నది. అయితే నేటి గణాంకాలు ప్రకారం కేవలం 27% మాత్రమే తెలుగు మాధ్యమంలో చదువుట బాధగా ఉంది. ఇక నుండైనా విద్యార్థులు, తల్లిదండ్రులు తెలుగుపై మక్కువ పెంచుకోవాలి. తెలుగు సాహిత్యం, కళలుపై అవగాహన పెంచుకోవాలి. మన పురాతన వారసత్వంగా కాపాడుకోవడం ద్వారా గిడుగు రామమూర్తి పంతులుగారి ఆశయాల సాధనకు అంకితమవటమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి. "గ్రాంథికము నెత్తిన పిడుగు గిడుగు.. వ్యవహారిక భాషోద్యమ స్థాపన ఘనుడు గిడుగు...తేట తేనీయుల తెల్లని పాల మీగడ గిడుగు...కూరి తెలుగు భాషకు గొడుగు గిడుగు"" అన్న పులిదిండు మహేశ్వర్ మాటలు , " రామ్మూర్తి పంతులు తెలుగు సరస్వతి నోముల పంట" అన్న విశ్వనాథ సత్యనారాయణ మాటలు యదార్థమే కదా...!

# యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం

## శ్రీకాకుళం

### పాఠశాలల విలీనాన్ని ఆపాలి

అట్టడుగున ఉన్న ప్రతి విద్యార్థికీ ప్రభుత్వ విద్య అందాలన్నదే యుటిఎఫ్ ధ్యేయమని, అందులో భాగంగా నూతన విద్యా విధానం పేరిట పాఠశాలల విలీనం, మూసివేత చర్యలను అడ్డుకునేందుకు ఉద్యమిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర పేర్కొన్నారు. యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. చౌదరి రవీంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించగా, జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. రవీంద్ర మాట్లాడుతూ కీర్తిశేషులు అప్పారి వెంకటస్వామి, దాచురి రామిరెడ్డి వంటి వారి ఆశయాలకు అనుగుణంగా నిజాయతీతో, నిబద్ధతతో పనిచేసే సంఘంగా పేరు గాంచిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ వ్యవస్థలన్నీ ఒక్కొక్కటిగా కార్పొరేటీకరణ అవుతున్న తరుణంలో ప్రభుత్వ స్కూళ్లు ఇంకా గొప్ప ఉనికిని చాటుకున్నాయంటే అది ఉపాధ్యాయ ఉద్యమ పోరాట ఫలితమేనన్నారు. అందులో యుటిఎఫ్ పాత్ర కీలకమన్నారు. కోవిడ్-19 నేపథ్యంలో సామాజిక స్పృహతో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు చేయూతనివ్వడంలోనూ, సహకారం అందించడంలోనూ యుటిఎఫ్ కషి అమోఘమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గొంటి గిరిధర్ మాట్లాడుతూ నిజాయతీ, నిబద్ధతతో రాష్ట్రంలో ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి హెచ్ అన్నాజీరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.రవికుమార్, టి.రవి సారథి, ఎస్.తిరుపతిరావు, రమేష్‌చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### యుటిఎఫ్ సేవలు శ్లాఘనీయం

**కవిటి:** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ సేవలు శ్లాఘనీయమని ఎంఇఒ ధనుంజయమజ్జి అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణ చేసిన ఎంఇఒ యుటిఎఫ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురళి ప్రకాష్, జానకిరావు, సింహాచలం, జగదీష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**టెక్కలి:** మండల కేంద్రంలోని వంశధార ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బి.వెంకటరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, జెవివి నాయకులు కె.కామేశ్వరరావు యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కె.దాలయ్య, డి.లక్ష్మీనారాయణ, పి.జగదీశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, డి.రాము, నరేష్, వైకుంఠరావు, తదితరులు పాల్గొన్నారు.

**లావేరు :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు లావేరు మండలం అడపాక లో నిర్వహించారు.

యుటియఫ్ నాయకులు పొన్నాడ లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. గిరిధర్ మాట్లాడుతూ ప్రాంతీయ బేధాలు లేని, ఆర్థిక, సామజిక అసమానతలు,కుల మత భావనలు లేని సమాజం కోసం,విద్యార్థి ఉపాధ్యాయ సంక్షేమం కోసం యుటియఫ్ చరిత్రాత్మకంగా ఏర్పడినది అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో స్థానిక యుటియఫ్ శాఖ అధ్యక్షులు కాగాన ముకుందరావు కార్యదర్శి పొన్నాడ లక్ష్మణరావు లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పేదలు, దళిత, గిరిజన విద్యార్థుల నిలయాలని వాటిని రక్షించుకోవాలని కోరారు. విద్య ద్వారా నే సమాజం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు అందుకు కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి రామస్వామి గేయాలను ఆలపించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి ఉదయకుమార్, ఎ. వాసుదేవరావు, జి రుద్రప్రతాప్, ఎం.వి.కామేశ్వర్, ఎస్ రాజేశ్వరి,బి నర్సింహులు, జి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం

**బొబ్బిలి :** స్వాతంత్ర్య భారతదేశంలో ఉద్యమాలు ఫలితంగా సాధించుకున్న ఉచిత నిర్బంధ విద్య నిరంతరం కొనసాగాలని, ఉచిత నిర్బంధ విద్యకు తూట్లు పొడిచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగాపోరాడి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకవడమే ప్రధాన కర్తవ్యం అని యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి అన్నారు.

ఆగస్టు 10న యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన జాతీయ జెండా ను బొబ్బిలి లో ఆవిష్కరించారు.

యుటిఫ్ పతాకాన్ని జిల్లా సహాధ్యక్షులు వి.ప్రసన్నకుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తి తో విద్యారంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి కేశవరావు నిర్వహించారు.ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని,నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని, రాజ్యాంగ హక్కులు పరిరక్షించడానికి నినాదాలు చేశారు.

కార్యక్రమం లో యుటియఫ్ జిల్లా నాయకులు పి.మధుసూధన రావు, పి.సత్యన్నారాయణ, బి.శశిభూషణరావు, మన్యం జిల్లా

కార్యదర్శి ఎం.శంకర్రావు బొబ్బిలి మండలం,పట్టణం నాయకులు బి.రమేష్,జి.వెంకటరావు,ఆనెం శ్రీనివాస్,రామభద్రపురం మండలం అధ్యక్షులు సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి శంకరరావు, త్రినాధ్ గారు, బొబ్బిలి మండలం నాయకులు రెడ్డి రాంబాబు,అనంతరావు, ప్రముఖ సామాజిక కార్యకర్త కృష్ణదాసులు పాల్గొన్నారు.

## కాకినాడ

### యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

కాకినాడ జిల్లా యుటియఫ్ హోంనందు యుటియఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ జెండాను రాష్ట్ర కార్యదర్శి ప్రభాకరవర్మ ఆవిష్కరణ చేసారు. ముందు జాతీయ జెండాను సీనియర్ నాయకుడు, రాష్ట్ర మాజీ ఆడిట్ కమిటీ కన్వీనర్ సత్తిరాజు ఎగుర వేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నగేష్ అధ్యక్షత వహించారు. యుటియఫ్ పతాక గేయాన్ని గౌరవ అధ్యక్షులు అన్నారాం పాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు, బి.నాగమణి , గోవిందరాజులు, త్రిమూర్తులు, వి.మహేష్, తదితరులు పాల్గొన్నారు. స్వీట్ పంచి పెట్టారు.

**కరప :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 48 సంవత్సరాలు పూర్తి అయి, 49 వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా కరప మండల కేంద్రము వద్ద యూ టీ ఎఫ్ జెండా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు ఆవిష్కరించారు. రాష్ట్రంలో అన్ని మేనేజ్మెంట్లు, అన్ని కేడర్లు ఒక త్రాటి మీదకు తీసుకువచ్చి, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పెద్ద ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని ప్రసాదరావు తెలిపారు. సమస్యలు పరిష్కారానికి పోరాటాలే మార్గం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజబాబు, గౌరవ అధ్యక్షులు వి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సునంద, తేజ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి

### ఘనంగా యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం

**రాజమహేంద్రవరంలో** యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ హాజరై యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు నిండిన సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడారు. ఎందరో మహానుభావుల త్యాగఫలంగా యుటిఎఫ్ ఉద్భవించిందన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను గుర్తుపెట్టుకుని విద్యావ్యవస్థ పరిరక్షణకు ఉపాధ్యాయులు పాటుపడాలని తెలిపారు. రాజానగరంలో హౌసింగ్ బోర్డు కాలనీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం యుటిఎఫ్ ఆవిర్భావోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి, మండల సీనియర్ కార్యకర్త బివిఎస్.చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం యుటిఎఫ్ ఉద్యమ గీతాన్ని మండల అధ్యక్షులు సిహెచ్ రెడ్డి ఆలపించారు. మండలం ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యదర్శి ఎన్వివి.తాతారావు, ఎవిఎస్.విజయరత్నం, సిహెచ్.దయానిధి చక్రవర్తి, కష్ణంరాజు, పార్వతి, సావిత్రి పాల్గొన్నారు. పెరవలి ప్రాథమిక పాఠశాల నెంబర్–1లో నిర్వహించిన కార్యక్రమంలో యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా కార్యదర్శి విపర్తి వెంకటరమణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వివిఎన్వి.సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు ఎం.శేఖర్రాజు, కోశాధికారి కె.మహేశ్వరరావు, కార్యదర్శులు ఇ.గణపతి, షేక్ సూరసాహెబ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కడియంలో జడ్పి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ప్రసాద్ పాల్గొన్నారు. యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బివివి.ఆనంద్కుమార్, ఆర్.ఆకుల వీర్రాజు, గౌరవాధ్యక్షులు కె.భీమయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను ప్రసాద్ యుటిఎఫ్ అరుణ పతాకాన్ని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ చిలుకూరి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ సాకా అనిత, యుటిఎఫ్ ప్రతినిధులు వి.హనుమంతరావు, గొల్లపల్లి సత్య నారాయణ, వివి శాస్త్రి ఉద్యమ గీతాన్ని ఆలపించి అలరించారు.

**కడియంలో** ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షణకు యుటిఎఫ్ అలుపెరగని పోరాటం చేస్తోందని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ప్రసాద్ పేర్కొన్నారు. యుటిఎఫ్ 49 వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం కడియం జిల్లాపరిషత్ పాఠశాలలో యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బివివి ఆనంద్ కుమార్, ఆర్ ఆకుల వీర్రాజు, గౌరవ అధ్యక్షులు కే.భీమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ప్రసాద్, యుటిఎఫ్ అరుణ పతాకాన్ని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ చిలుకూరి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ సాకా అనిత, యుటిఎఫ్ ప్రతినిధులు వి.హనుమంతరావు, గొల్లపల్లి సత్యనారాయణ, వివి శాస్త్రి ఉద్యమ గీతాన్ని ఆలపించి అలరించారు. మండల కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి బి.అబ్బాయి, యూనిటీ ఆఫ్ సీనియర్ నాయకులు చోడిశెట్టి బాలాజీ, డిటివిఎస్ నాగేంద్ర, సిహెచ్ రామకృష్ణ రాజు, దొంతంశెట్టి భద్రరావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు.

## పశ్చిమగోదావరి

**భీమవరంలో** జిల్లా కేంద్రం భీమవరంలో జిల్లా కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శ్రీపిఎస్ విజయరామరాజు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నడిపించారు ముఖ్య అతిథిగా రాష్ట్ర కోశాధికారి శ్రీ గోపి మూర్తి గారు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు పూర్వపు జిల్లా కార్యదర్శి పి సీతారామరాజు గారు యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు.

రాష్ట్ర కోశాధికారి శ్రీ గోపి మూర్తి గారు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోపి మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని దీనికోసం అందరూ సంఘటితంగా పోరాడాలని రాష్ట్ర సంఘం ఇచ్చిన కర్తవ్యాలను ఎప్పటికప్పుడు అమలు చేస్తూ ముందుకు సాగాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కెవి రామభద్రం మాట్లాడుతూ మన సంఘం కోసం త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను వృధా కాకుండా మన హక్కులను కాపాడుకోవాలని అన్నారు కొత్త తరం ఉద్యమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.

జిల్లా కార్యదర్శులు కే రామకృష్ణ ప్రసాద్, రామకృష్ణంరాజు, ఏసుబాబు రాష్ట్ర కౌన్సిలర్ రామానుజన్ శ్రీ కుమార్ బాబ్జి , జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి మల్లుల శ్రీనివాస్ భీమవరం శాఖ అధ్యక్షులు అబ్రహం కాళ్ళ మండల అధ్యక్షులు స్వామి పాల్గొన్నారు.

## ఏలూరు

### ఘనంగా యుటీయఫ్ ఆవిర్భావ వేడుకలు

యుటిఎఫ్ 49వ ఆవిర్భావ వేడుకలు ఏలూరు యుటిఎఫ్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పతాకంతో పాటు, 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని కూడా ఆవిష్కరించారు. జాతీయ జెండాను ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ ఎగురవేశారు. యుటిఎఫ్ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.కనకదుర్గ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సాబ్జీ మాట్లాడుతూ చారిత్రక అవసరంగా యుటిఎఫ్ 1974లో ఏర్పడిన నాటి నుంచి నేటి వరకూ అనేక ఉద్యమాలు, పోరాటాలు సాగిస్తూ ఉపాధ్యాయులకు ఎన్నో సౌకర్యాలు కల్పించిందన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో పాటు ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, విద్యారంగంలో ఉన్న అసమానతలను తొలగించేందుదకు జాతీయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి, ప్రాంతీయ స్థాయి వరకూ అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు. అలాగే ప్రకృతి విపత్తులు, కరువుకాటకాలు ఏర్పడిన సందర్భాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కరువు సందర్భంగా గంజి కేంద్రాల ఏర్పాటులో గానీ అలాగే వరదలు సహాయక కార్యక్రమాల్లో గానీ, గత రెండేళ్లుగా కోవిడ్ సందర్భంలో కూడా కోట్లాది రూపాయలు ఉపాధ్యాయుల నుంచి విరాళాలు సేకరించి ఉపాధి కోల్పోయిన కార్మికులకు అండగా ఉన్నామన్నారు. ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సమాజానికి ఆదర్శవంతమైన ఉపాధ్యాయ సంఘంగా యుటిఎఫ్ నిలబడిందని, భవిష్యత్‌లో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ సమాజంలో యుటిఎఫ్ కీర్తి ప్రతిష్టలను మరింత పెంచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.రవికుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పివి.నరసింహారావు, జిల్లా కోశాధికారి షేక్ ముస్తఫా అలీ, జిల్లా కార్యదర్శి సుధారాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి.అప్పారావు, ఏలూరు నగరం, పెదపాడు, పెదవేగి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చింతలపూడి:** ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.అప్పారావు అన్నారు. మండలంలో రాఘవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూనియన్ జెండాను ఆవిష్కరించారు.

## విజయవాడ

### యుటీయఫ్ ఆవిర్భావ దినోత్సవం

యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆగష్టు 10న జాతీయ పతాకాన్ని సీనియర్ నాయకులు కె.సంజీవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం రాష్ట్ర కార్యాలయంలో మొక్కలు నాటి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణ సుందరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల, జిల్లా నాయకులు మరియు ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు పి.నాగేశ్వరరావు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటియఫ్ ఉద్యమం ఉపాధ్యాయ ఉద్యమాలకి మార్గదర్శకమని తెపారు. అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటియఫ్ ఆవిర్భావం, దాని ఉద్దేశం జరుగుతున్న పరిణామాల గురించి వివరించారు.

## గుంటూరు

### సంఘం లేనిదే పోరాడే శక్తి ఉండదు

యుటియఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం బ్రాడీపేట లోని యుటియఫ్ ఆఫీస్ వద్ద నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య యుటియఫ్ పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ప్రభుత్వమే ఉద్యోగుల పట్ల, ప్రభుత్వ రంగాల పట్ల విద్వేష పూరితంగా వ్యవహరిస్తున్నప్పుడు ఉద్యోగులు ఉద్యమాల ద్వారా ప్రతిఘటించాలని అన్నారు. సంఘం లేనిదే పోరాడే శక్తి ఉండదని, అందువల్ల సంఘాలను మరింత బలోపేతం చేసుకొని పోరాట పటిమను పెంచుకోవాలని పిలుపు నిచ్చారు.

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపైన ఉందని, ఉపాధ్యా యులపై మరింత ఉందని అన్నారు. సీనియర్ నాయకులు కె.ఎస్.వి. దుర్గారావు చెన్నుపాటి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మాట్లాడుతూ అమర జీవుల ఆశయాలను నెరవేర్చడంలో శక్తివంచన లేకుండా పనిచేస్తామని అన్నారు.

రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం.డి.షకీలా బేగం, జి.వెంకటేశ్వరరావు, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.ధనరాజ్ రావు, ఎం.గురుబ్రహ్మం, సీనియర్ నాయకులు పి.హనుమంత రావు, సాంబమూర్తి, సాంబిరెడ్డి, మండలశాఖ బాధ్యులు కె.ప్రేమ్ కుమార్, రమేష్, ఆడమ్ సాహెబ్, అనిల్ కుమార్, ప్రభుజీ, ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసరావు, అన్వర్, సైదా, కోటి రెడ్డి, చెన్న కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు

### చారిత్రక అవసరంగా యుటీయఫ్ ఆవిర్భావం

విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కుల సాధనలో చారిత్రిక అవసరంగా 1974 ఆగస్టు 10న ఏర్పడిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తోందని పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ సారథి, సహాధ్యక్షులు ఎన్.సుందరరావు అన్నారు. యుటిఎఫ్ 49 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్టేషన్ రోడ్‌లోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను సుందరరావు, యుటిఎఫ్ జెండాను విజయసారథి ఆవిష్కరించారు. విజయసారథి మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎమర్జెన్సీ రోజుల్లో సైతం ఉపాధ్యాయులు పక్షాన నిలిచిందన్నారు. ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే కౌన్సెలింగ్ జీవో సాధనతో పాటు అప్రెంటిస్ విధానం రద్దుకు పోరాడిందని వివరించారు. రాష్ట్రంలోని విద్యా రంగం మరింత కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ దిశగా విద్యారంగాన్ని ప్రభుత్వం నడుపుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజలతో కలిసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయు లపైన ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎ.భాగేశ్వరిదేవి, వాల్యా నాయక్, ఎం.మోహనరావు, జమాల్, గఫార్, ఎం.కోటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, రత్నకుమార్, జుబేర్‌బాషా, ఎం.రామాం జనేయులు, సుబ్రమణ్యం, యోనా, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చిలకలూరిపేట :** మున్సిపల్ కార్యాలయం వద్దగల యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా కార్యదర్శి కె.తిరుపతిస్వామి, యుటిఎఫ్ జెండాను జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న యుటిఎఫ్ ఏర్పాటు రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో ముఖ్యమైన రోజు అన్నారు. నాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ ముందుందని చెప్పారు. ఎల్.రాము, మహమ్మద్, శంశుద్దీన్, సుధాకర హరిప్రసాద్, యాసిన్, బి.పాపయ్య, టి.సత్యన్నారాయణ పాల్గొన్నారు.

## బాపట్ల

### ఘనంగా యుటీయఫ్ ఆవిర్భావ దినోత్సవం

బాపట్ల జిల్లా యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం బాపట్ల జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జాతీయ పతాకాన్ని సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వర రావు ఆవిష్కరించారు. యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు వై భాస్కర రావు, రత్నరాజు, అజాక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ ఏర్పాటు, నాటి పరిస్థితులు, సాధించిన విజయాలను తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ జిల్లా బాధ్యులు జి.వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, భిక్షాలు బాబు, వెంకటేశ్వర రెడ్డి, బాపట్ల రూరల్, పట్టణ శాఖ, కర్లపాలెం మండల శాఖల బాధ్యులు శ్రీనివాస్, కోటిలింగాచారి, రాజేష్, పేరం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రేపల్లె:** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటియఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ రేపల్లె పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో యుటియఫ్ జెండా, జాతీయ జెండా ఆవిష్కరణ రేపల్లె ఎంపిడిఓ కార్యాలయం ప్రాగంణంలో యుటియఫ్ జెండాను రేపల్లె మండల అధ్యక్షుడు సిహెచ్ రాజభూషణం, జాతీయ జెండాను యుటియఫ్ సీనియర్ నాయకులు గాదె సుబ్రహ్మణ్యం ఎగురవేశారు. జిల్లా కార్యదర్శి ఎంవి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసమే కాకుండా విద్యారంగం బాగుండాలని యుటియఫ్ పోరాటాలు నడుపుతున్నదని అన్నారు. నేడు రాష్ట్రంలో 3,4,5 తరగతుల విలీనం, ఇతర విధానాలుతో స్కూల్స్ మూసివేతకి వ్యతిరేకంగా యుటియఫ్ పోరాడుతోందని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు లాంటి సమస్యపై పోరాటం కొనసాగిస్తోందని అన్నారు. యుటియఫ్ ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో అనేక విజయాలు సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎంవి సుబ్రహ్మణ్యం, జివెంకయ్య, సీనియర్ నాయకులు కె సాయి ప్రసాద్, జి రవీంద్ర, సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్, యుటియఫ్ రేపల్లె మండలం కార్యదర్శి వి సుబ్బారావు, పట్టణ కార్యదర్శి ఎల్‌వి రమణ తదితరులు పాల్గొన్నారు.

**కర్లపాలెం:** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో యుటిఎఫ్ ముందంజలో ఉంటుందని యుటిఎఫ్ కర్లపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఎండి అక్రమ్ ఘోరీ అన్నారు. బుధవారం యుటిఎఫ్ 49వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి మండల యుటిఎఫ్ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి పతాక అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఘోరీ మాట్లాడుతూ సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ నాయకులు ఇనకొల్లు పోలీసురావు, ఎండి మున్వర్ బాషా, మహిళా అధ్యక్షురాలు కె విమలమ్మ, రాఘవేంద్ర, శ్రీనివాసరెడ్డి, భాను ప్రకాష్, అజరు కుమార్, విజరు కుమార్, రాజేష్, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కొల్లూరు:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక కొల్లూరు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు గుర్రం శాంతారావు, కెవి శ్రీనివాసరావు పాల్గొన్నారు. సీనియర్ కార్యకర్త డి తిరుమల రావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి వినోద్ బాబు, దుర్గాప్రసాద్, జిల్లా కౌన్సిలర్లు ఎన్వీ రాంబాబు, బి పరిశుద్ధరావు, కె వీరాంజనేయులు, నాగబాబు, మహిళా కార్యకర్తలు ఈ నాగమణి, డి వరలక్ష్మి పాల్గొన్నారు.

**చెరుకుపల్లి:** యుటిఎఫ్ 49వ ఆవిర్భావ వేడుకలను చెరుకుపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉపాధ్యాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఆర్ హరిప్రియ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ఉమామహేశ్వరరావు, టి సుబ్బారావు, జిల్లా సీనియర్ నాయకులు బీ సాంబయ్య నాయక్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**చీరాల:** సుమారు ఐదు దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించిన సంఘంగా యుటిఎఫ్ ఉందని సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరావు అన్నారు. 1974 ఆగష్టు 10న ఏర్పడిన యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం స్థానిక చీరాల ప్రాంతీయ మండలాల కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి షేక్ జానీ బాషా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరావు జాతీయ జెండాను ఎగురవేయగా అనంతరం సీనియర్ నాయకులు విజయవర్ధనరాజు యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ జానీ బాషా, సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరావు, విజయవర్ధనరాజు, జి సూరిబాబు, మురళి, ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాసరావు, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్వి సుబ్బారెడ్డి, సహాధ్యక్షుడు ఎన్ రాజేష్, చీరాల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాశెట్టి శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, బి పిచ్చయ్య, సతీష్, ఈమని వెంకటేశ్వర్లు, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం

### ఘనంగా యుటీయఫ్ ఆవిర్భావ దినోత్సవం

**పొదిలి** : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యుటిఎఫ్ జిల్లా జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రమణా రెడ్డి, యుటిఎఫ్ జండాను జిల్లా కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం రమాణారెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ లోకంలో అన్ని క్యాడర్ ఉపాధ్యాయులను ఏకం చేసి వారి సంక్షేమం కోసం మరియు సమాజ అభివద్ధి కోసం పాటుపడుతుందన్నారు. జిల్లా కార్యదర్శి పి. బాలవెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి బదిలీలు విధానంలో కౌన్సిలింగ్ విధానాన్ని. అప్రెంటిస్ వ్యవస్థను రద్దు చేయించిన ఘనత యుటిఎఫ్ సంఘానిదేనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వివిఎస్కె. రాజేశ్వరరావు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి. బుజ్జిబాబు కుటుంబ సంక్షేమ డైరెక్టర్ చవలం వెంకటేశ్వర్లు, పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలకాశిరెడ్డి, నాగార్జున, బొజ్జ కపారావు, గోనె శ్రీనివాసులు, లింగయ్య, సుదర్శన్ రెడ్డి, నాసర్ మహమ్మద్, వెన్నెలమల్లికార్జున రావు, సింగంపల్లి సుబ్బారావు, కాసు తిరుపతిరెడ్డి, రంగారావు, బి. శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, ఎస్. సత్యనారాయణరెడ్డి, జి. రమణా రెడ్డి, రఘు, కాట్రగడ్డ సుబ్బారావు, నారాయణరెడ్డి, చిలుకూరి సుధాకర్, రవీంద్ర, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

**దర్శి :** యుటిఎఫ్ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి, యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మీనిగ శ్రీను, విజయకుమార్, నాయకులు కాశిం, రామిరెడ్డి, చెంచయ్య పాల్గొన్నారు.

**శింగరాయకొండ :** యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు కేశవరాజు, నాయకులు కొల్లూరి వెంకయ్య, మనోహర్, సురేష్,కోటపాటి నారాయణ, రామూర్తి , అక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు

### యుటీయఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కందుకూరు :** స్వాతంత్ర్య భారతదేశంలో ఉద్యమాలు ఫలితంగా సాధించుకున్న ఉచిత నిర్బంధ విద్య నిరంతరం కొనసాగాలని, ఉచిత నిర్బంధ విద్య కు తూట్లు పొడిచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగాపోరాడి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకవడమే ప్రధాన కర్తవ్యమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన జాతీయ జెండా ను బి.సుబ్బారావు కందుకూరులోని యుటిఎఫ్ కార్యాల యంలో ఆవిష్కరించారు. యుటిఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు ఎం.రాంబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తి తో విద్యారంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

**గుడ్లూరు :** ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం గుడ్లూరు లోని ఎంఇఒ కార్యాలయం వద్ద బుధవారం జరిగింది. యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, సూర్యనారాయణ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. జిల్లా కార్యదర్శి జి.మధుసూదన్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు. మిఠాయిలు పంచారు. అలంకారం, విజయకుమార్, మక్కిన రమేష్, వెంకటాద్రి నాయుడు, బతల నాగేశ్వరరావు, తిరపతిస్వామీ పాల్గొన్నారు.

**తిరుపతి**

## ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా యుటియఫ్

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా యుటిఎఫ్ సంఘం పనిచేస్తుందని ఎంఎల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి అన్నారు. 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి యుటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఉద్యమ జెండాను ఆయన ఆవిష్కరించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి మాట్లాడుతూ ఏమాత్రం అవినీతికి తావు లేకుండా నవ్యాంధ్రప్రదేశ్‌లో అగ్రగామిగా సంఘం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు బండి మధుసూదన్ రెడ్డి, అవనిగడ్డ పద్మజ, రాష్ట్ర కౌన్సిలర్ దేవరాల నిర్మల, వరలక్ష్మి, మోహన్‌రెడ్డి, మోహన్, రాజేంద్రబాబు, నాగరాజ, మునిరామయ్య, హేమాద్రిబాబు పాల్గొన్నారు.

**చిత్తూరు**

## యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పుత్తూరు టౌన్ :** యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దాసరి మునయ్య అధ్యక్షతన, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు ముఖ్య అతిథిగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. గౌరవాధ్యక్షులు దాసరి మునిరత్నం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉపాధ్యాయ ఉద్యమ జెండాను సీనియర్ నాయకులు వెంకట రామరాజు ఎగురవేశారు. కందల శ్రీదేవి, ఎన్.శేఖర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

**పుంగనూరు:** యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పుంగనూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయం వద్ద యుటిఎఫ్ నాయకులు ఆధ్వర్యంలో బుధవారం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించి సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి శంకర్ రెడ్డి మాట్లాడుతూ 1974 ఆగస్టు10న అతికొద్ది మందితో యుటిఎఫ్ సంఘం ఆవిర్భావమైందన్నారు.

ఈ వేడుకల సందర్భంగా జిల్లా కార్యదర్శి జగన్మోహనరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరెడ్డి సమక్షంలో రెడ్డెప్ప యుటిఎఫ్‌లో చేరారు. అనంతరం రెడ్డెప్పను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు అంజప్ప, చంద్రశేఖర రెడ్డి, సురేంద్రరెడ్డి, కష్ణంరాజు, రెడ్డెప్ప, సుబ్రమణ్యంరెడ్డి, లోకనాథ రెడ్డి, శ్రీనివాసులు, రామచంద్ర, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**వెదురుకుప్పం:** మండలంలోని పచ్చికాపల్లం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల అధ్యక్షులు జి.దేశయ్య ఆధ్వర్యంలో బుధవారం యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం మండల ఉపాధ్యాయులు జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లాకార్యవర్గ సభ్యుడు పీతాంబరరెడ్డి, ఎం.లోకనాథం, ఎంవి.రామకష్ణ, జిల్లా సిపిఎస్ కో కన్వీనర్ పి.లోకనాథం, ఎం.గుణ పాల్గొన్నారు.

**పలమనేరు:** యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎన్.సోమచంద్రారెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి. సుధాకర్‌రెడ్డి, నాగభూషణం, గురుమూర్తి, ప్రసన్న కుమార్, కృష్ణమూర్తి, ప్రకాష్, భాస్కరయ్య, బాబు, రామ్మోహన్, వేమచంద్రారెడ్డి, భాస్కర్, హరికృష్ణ, హరి నారాయణ, ధనశేఖర్, షణ్ముగం పాల్గొన్నారు.

**విజయపురం** మండలంలో చిత్తూరు జిల్లా యుటిఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ మణిగండన్ సమక్షంలో యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక మండల కేంద్రంలోని విజయపురం ఉన్నత పాఠశాలలో సీనియర్ యుటిఎఫ్ కార్యకర్త మరియు విశ్రాంత ఉపాధ్యాయులు గౌరవ చంద్రయ్య సార్ గారి ద్వారా యుటియఫ్ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయపురం మండలం లోని భవిత కేంద్రంలోని విద్యార్థులకు భోజనపు ప్లేట్లు గ్లాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల మేడం గారి చేతుల మీదుగా వితరణ చేయడం జరిగినది. పాఠశాలల విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ ముందుంటుందని చెప్పడం జరిగింది.

**అన్నమయ్య**

## ఘనంగా యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం

**రాయచోటి :**అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని అలీమాబాద్ ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్ యుటిఎఫ్ జెండాను, జిల్లా కార్యదర్శి గంగా దేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాబిర్ మాట్లాడుతూ పూర్వపు నాయకులు తమ జీవితాలను ఫణంగా పెట్టి ఉపాధ్యాయ లోకాన్ని సమాజంలో గౌరవ ప్రదమైన స్థానంలో నిలిపారని, వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సంఘ కార్యక లాపాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కొత్తతరం ఉద్యమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.గోపాల్ నాయక్, నాయకులు హఫీజుల్లా, రాజా రమేష్, రెడ్డిబసయ్య, రామరాజు, గౌస్, అమీనుల్లా, కిఫాయత్ పాల్గొన్నారు.

**పీలేరు:** యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని పీలేరు డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక డివిజన్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు సదాశివ రెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ 1974లో ఆవిర్భవించిందని పేర్కొన్నారు. సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం,

సామాజిక స్పృహ, అధ్యయనం, అధ్యాపనం మొదలగు అంశాలతో పనిచేస్తోందని చెప్పారు.

అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రంలో ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటాలే కాకుండా బాధ్యతలు కూడా గుర్తు చేస్తుందని, అవినీతికి వ్యతిరేకంగా పోరాడు తుందని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ట్రెజరర్ అక్రం బాష మాట్లాడుతూ ఉపాధ్యా యులలో నమ్మకం, ధైర్యం బాధ్యతలను గుర్తుచేస్తూ విద్యారంగం పట్ల బాధ్యత కలిగిన ఏకైక సంఘంగా యుటిఎఫ్ పనిచేస్తోందని అన్నారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు జి. రాధాక్రిష్ణ పీలేరు, కె.వి. పల్లి, రొంపిచర్ల, పులిచెర్ల, ఎర్రావారిపాళెం యుటిఎఫ్ కార్యకర్తలు వెంకటరమణా రెడ్డి, వేణుగోపాల్, మస్తాన్, భాస్కర్, సుధాకర్, సురేష్, వెంకటరమణ, రఫీ, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## కడప

### యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం

యుటిఎఫ్ ఆవిర్భవించి 49 సంవత్సరాలు గడిచిన సందర్భంగా జిల్లా కార్యాలయం వద్ద యుటిఎఫ్ జెండా రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలు మరింత సంఘటితం కావాలి. ప్రజా స్వామిక హక్కులు కాపాడుకోవాలి. దీనికి భిన్నంగా సమస్యకో సంఘం పెట్టే పరిస్థితి నేడు వచ్చింది. ఉపాధ్యాయులు ఎన్ని ముక్కలుగా, వర్గాలుగా చీలిపోతే ప్రభుత్వాలకు అంత మేలు అనేది గమనించాలి. సమస్యలకు మూలమైన పాలకులను ప్రశ్నించడం మానేసి ఉపాధ్యా యులకు రక్షణగా వున్న సంఘాలను విమర్శించుకునే దాకా వచ్చాము. పాలకులు అనుకున్నవి అమలు చేసుకుంటూ పోతున్నారు. కార్పొరేట్ లకు అనుకూల చట్టాలు తెస్తున్నారు. విద్యా వ్యవస్థను బలహీన పరిచిన ప్రభుత్వమే మన పాఠశాలల్లో ప్రమాణాలు తగ్గిపోతున్నా యని, దీనికి కారణం ఉపాధ్యాయులే అని ప్రచారం చేస్తున్నారు.

ఉపాధ్యాయులు చైతన్య వంతులు కావాలి. సంఘటితం కావాలి. విశాల ఐక్యత ఏర్పడాలి. యుటియఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ మన ఆశయాలుగా, హక్కులు బాధ్యతలుగా రెండు నేత్రాలుగా గుర్తించి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయడానికి పునరంకితమవుదాం.

జాతీయ జెండాను జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి మహేష్ బాబు జిల్లా ఆర్థిక కార్యదర్శి నరసింహ రావు జిల్లా కార్యదర్శి దావుద్దీన్ నాయకులు కిరణ్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల

### ఘనంగా యుటియఫ్ ఆవిర్భావ వేడుకలు

**ఆత్మకూరు** పట్టణంలో యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ ఆత్మకూరు మండల అధ్యక్షులు యం జాకీర్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. అనంతరం కొత్తపల్లి మండల అధ్యక్షులు కే. లోకేంద్ర నాథ యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ అమీర్ అహమ్మద్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్ బాలాజీ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈశ్వర రెడ్డి, బొజ్జయ్య, రాజేశ్వర గౌడు, రామకృష్ణుడు, సోమశేఖర్, భాస్కర రావు, శివ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు

### ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యం

**గోనెగండ్ల** ఉపాధ్యాయులు, విద్యారంగ సంక్షేమం కోసం యుటిఎఫ్ ఎల్లవేళలా పని చేస్తుందని ప్రజాశక్తి మేనేజర్ టి.నరసింహా, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.నరసింహులు తెలిపారు. బుధవారం గోనెగండ్లలో యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను యుటిఎఫ్ సీనియర్ నాయకులు వెంకటరమణ, రాముడు ఆవిష్కరించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు రామన్, చంద్రపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా నరసింహా, నరసింహులు హాజరై మాట్లాడారు. యుటిఎఫ్ ఏర్పడిన నాటి నుంచి ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తోందని తెలిపారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. యుటిఎఫ్ సీనియర్ బాధ్యులు శాంతిరాజు, యుటిఎఫ్ మండల నాయకులు రాఘవేంద్ర, కాశయ్య, విజరు కుమార్, శంకర్ నాయక్, జిక్రియ, బాబు, లింగన్న, అక్బర్, హుస్సేన్, ఖాజన్న, వేణుమాధవ్, సుంకన్న, మహిళా నాయకులు పద్మ, లలితమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

**ఎమ్మిగనూరు** ప్రాంతీయ కార్యాలయం వద్ద జాతీయ జెండాను సీనియర్ నాయకులు భాస్కర్ బాబు, యుటిఎఫ్ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి నాగమణి ఎగురవేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప, జిల్లా కార్యదర్శి దావీదు, జిల్లా కార్యదర్శులు నరసింహులు, దేవపాల్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కౌలన్న, వివిధ మండలాల నాయకులు రాఘవేంద్ర, ఎం.హనుమంతు, రామాంజనేయులు, చిన్న ఎల్లప్ప, లక్ష్మన్న, గురుస్వామి, రవికుమార్, చంద్రపాల్, ప్రసాద్, శివకుమార్, జ్ఞాన ప్రకాష్, పెద్దారెడ్డి, నీలి నాగరాజు, విరుపాక్షి, హనుమంతు, మల్లికార్జున, పరమేష్, అంజి, నాగేశ్వరరావు, శ్రీనివాసులు నాయుడు, మద్దిలేటి పాల్గొన్నారు. .

**ఆదోని** యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. జాతీయ పతాకాన్ని సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, బసప్ప ఆవిష్కరించారు. అనంతరం యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు షేకన్న, పెద్దయ్య ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శులు గాదిలింగప్ప, నాగలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు బసప్ప, పెద్దయ్య, నర్సయ్య గౌడ్, మల్లయ్య, నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రంగన్న, శివ కుమార్ గౌడ్, నాగేంద్ర, పవన్, బాబు పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : నేను సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో పని చేస్తున్నాను. నేను 2015 స్కేళ్ళలో 35120-87130 స్కేలులో స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు పొంది 98440 మూలవేతనంగా కలిగి ఉన్నాను. తదుపరి వచ్చే 18 సంIIల ఇంక్రిమెంట్‌ను పొందలేకపోయాను. 1-7-2018న 2022 వేతన స్కేళ్ళలో 54160-140540 స్కేలులో 140540 వద్ద నా వేతనం స్థిరీకరించ బడింది. నా ఇంక్రిమెంట్ నెల ఆగష్టు నేను నా తదుపరి ఇంక్రిమెంట్లు పొందగలనా? అదే విధంగా 18 సంIIల ఇంక్రిమెంటు వస్తుందా? 18 సంIIల సర్వీసు 01-12 2020 నాటికి పూర్తి అయింది.

**- కె.రామమూర్తి, పిజిటి**

**జవాబు : 1-7-2018న మూల వేతనం 54160-140540 స్కేలులో గరిష్ట వేతనమైన 140540 వద్ద స్థిరీకరించ బడినందున తదుపరి 5 స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు వర్తిస్తాయి. 2018,2019,2020,2021 సంII ఇంక్రిమెంట్లతోపాటు 18 సంII ఇంక్రిమెంట్ కూడా వర్తిస్తుంది.**

**ప్రశ్న** : ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లేక ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్‌కు డిగ్రీ, బిఇడి అర్హతలుంటే స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి ఇవ్వ వచ్చునా?

**- టి.ఏసుదాసు**

**జవాబు : ప్రస్తుతం అటువంటి అవకాశం లేదు.**

**ప్రశ్న** : నేను ఎస్‌జిటిగా 2016 మార్చిలో 30 సంIIల సర్వీస్ పూర్తి చేసుకున్నాను. జులై 2019లో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందాను. నేను ఎస్‌జిటి కేడర్‌లో 30 సంIIల ఇంక్రిమెంట్ పొందగలనా?

**- ఒ.వి. రమణయ్య, ప్రకాశం**

**జవాబు : మీరు 1-7-2018 నాటికే 30 సంIIల సర్వీస్ పూర్తి చేసుకున్నందున మరియు 1-7-2018న మీరు అదే కేడర్‌లో ఉన్నందువలన మీకు 1-7-2018 నుండి ఎస్‌జిటి కేడర్‌లో 30 సంIIల ఇంక్రిమెంట్ ఇవ్వ బడుతుంది.**

**ప్రశ్న** : నా ఏపిజిఎల్ఐ చివరి ప్రీమియం తేదీ ముగిసినా ఇంకా నాలుగు నెలలు ప్రీమియం అదనంగా మినహాయింపు జరిగింది. అదనంగా చెల్లించిన ప్రీమియం తిరిగి వస్తుందా?

**- జి.శివనాగేశ్వరరావు, అనంతపురం**

**జవాబు : చివరి ప్రీమియం తేదీ మీ బాండ్‌లో ఉంటుంది. సదరు విషయాన్ని మీ డిడిఓకి తెలియజేసి మినహాయింపు ఆపమని కోరాలి. ఇప్పటికైనా విషయాన్ని డిడిఓ దృష్టికి తీసుకెళ్ళండి. రికవరీ నిలుపుదల చేస్తారు. ఏపిజిఎల్ఐ ముగింపు దరఖాస్తును పంపుకుంటే అదనంగా చెల్లించిన మొత్తం కూడా మీ చివరి చెల్లింపుతోపాటు చెల్లిస్తారు.**

**ప్రశ్న** : శిశు సంరక్షణ సెలవు గరిష్టంగా 3 పర్యాయములు మాత్రమే వాడుకోవాలని ఒక మేసేజ్ వాట్సాప్‌లో వస్తోంది. నిజమేనా?

**- అక్రం ఘోరి, గుంటూరు**

**జవాబు : వాస్తవం కాదు. శిశు సంరక్షణ సెలవు ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం.33 ఆర్థిక తేదీ.08.03.2022నందు జిఓ ఎంఎస్ నం.132 ఆర్థిక తేదీ.06-07-2016లో ఇవ్వ బడిన నిబంధన కొనసాగుతాయని పేర్కొన్నారు. జిఓ 132లో 3 పర్యాయములకు తగ్గకుండా అని మాత్రమే ఉంది. గరిష్టంగా 3 పర్యాయములు అని లేదు.**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయులు 7 రోజులు సమైక్యాంధ్ర సెలవులు పెట్టుకున్నారు. మధ్యలో రెండవ శనివారం, ఆదివారం సెలవులు వచ్చినాయి. వాటికి అనుమతి ఇస్తారా?

**- బి.నాగరాజు, కడప**

**జవాబు : ఇవ్వరు. సమైక్యాంధ్ర సెలవులు నగదుగా మార్చుకొనటం మినహా సంపాదిత సెలవు మాదిరిగానే వర్తిస్తాయి. అందుచేత మధ్యలో వచ్చిన సెలవులు కూడా సమైక్యాంధ్ర సెలవులుగానే పరిగణించబడతాయి.**

**ప్రశ్న** : ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి శాఖాపరమైన పరీక్షలకు మినహాయింపు ఉంటుందా?

**- శ్రీనివాసరావు, విజయవా**

**జవాబు : జిఓ ఎంఎస్ నం.23 పాఠశాల విద్య; తేదీ.28.01. 2019 ప్రకారం 50 సంII వయస్సు నిండిన వారికి పదోన్నతులలో శాఖాపరమైన పరీక్షల నుండి మినహా యింపు వర్తిస్తుంది.**

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

"ఐక్యఉపాధ్యాయ" కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బంది గా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **- సంపాదకవర్గం**

**ఆలూరులోని** కోయనగర్ ఎంపిపి పాఠశాల ఆవరణలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గోవిందప్ప జాతీయ జెండాను, యుటిఎఫ్ మండల గౌరవ సలహాదారులు మురళీ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్ బాబు, బసవరాజు, మండల నాయకులు జె.మురళీ, జంబులింగయ్య, ఖాసీం, షేక్షారావు, మంగయ్య, రామాంజనేయులు, రంగనాథ్, సురేష్, ఇమామ్ వలీ, గోవిందు, శ్రీనివాసులు, శివనాగన్న పాల్గొన్నారు.

## అనంతపురం

### ఘనంగా యుటీయఫ్ ఆవిర్భావ వేడుకలు

**ఉరవకొండ** యుటిఎఫ్ ఉరవకొండ జోన్ ఆధ్వర్యంలో యుటియఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ఉరవకొండ నందు ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ గారు మాట్లాడుతూ 1974 ఆగష్టు 10 వ తారీఖున ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ను అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి గారు చారిత్రక అవసరంగా యుటియఫ్ స్థాపించారు. వారు చేసిన త్యాగాలు కొనియాడారు.

జిల్లా ఉపాధ్యక్షులు రామప్ప చౌదరి మాట్లాడుతూ పాతతరం నాయకులు సాధించి పెట్టినవన్నీ గుర్తు చేస్తూ ఉపాధ్యాయ విద్యా రంగ సంక్షేమం కోసం పాలక పక్షాలతో ఐక్యంగా పోరాడాలని ఆ పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

జిల్లా కార్యదర్శి సంజీవకుమార్ మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ ధ్యేయంగా పని చేస్తున్న యుటియఫ్ సంఘ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉరవకొండ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు రాజశేఖర్,నాగరాజు వజ్రకరూరు గౌరవాధ్యక్షులు శ్రీనివాసగుప్త, ప్రధానకార్యదర్శి శేఖర్,విడపనకల్లు సహ అధ్యక్షులు ఎర్రిస్వామి కార్యదర్శులు భాస్కర్ , మోహన్, సుధాకర్ జిల్లా కౌన్సిలర్లు నరసింహులు, వేణుగోపాల్, ఉమాపతి బండయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి

### విద్య - ఉపాధ్యాయ రంగానికి దిక్సూచి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర ఆధ్వర్యంలో యుటియఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనంతపురం ప్రాంతీయ కార్యాలయం నందు జరిగాయి. ఈ సమావేశం నకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప హాజరైనారు. యుటియఫ్ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను శాస్త్రీయ దృక్పథం తో విశ్లేషించి మంచిని ఆహ్వానించి హాని కలిగించే వాటిని ఉద్యమాల ద్వారా మన వైఖరిని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని నాగేంద్ర తెలిపారు. సంఘ నిర్మాణం పటిష్టంగా ఉండడం వల్ల సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర నాయకులు శామ్యూల్ విక్టర్, చంద్రశేఖర్, మహబూబ్ బాషా,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

## కడప

### అంతిమ చెల్లింపులను, రుణాలను తక్షణం చెల్లించాలి

ఏపీజిఎల్ఐ నందు రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు రుణాల మొత్తాన్ని, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల అంతిమ చెల్లింపులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ జీవిత బీమా సంస్థ(ఏపీజిఎల్ఐ) జాయింట్ డైరెక్టర్ కృష్ణను ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు వినతి పత్రం సమర్పించారు.

జిల్లాలో 25 కోట్ల మేర రుణాలకు, అంతిమ చెల్లింపులకు ప్రభుత్వం నుండి విడుదల కావాల్సి ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం లో కేవలం ఎనిమిది కోట్ల రూపాయలు మాత్రమే ప్రభుత్వం నుండి విడుదల అయిందని పేర్కొన్నారు. రుణాల మంజూరులో అంతిమ చెల్లింపులలో తీవ్ర జాప్యం జరుగుతున్నందున ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించక పోతే ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, త్వరలో ప్రభుత్వం రుణాలకు, అంతిమ చెల్లింపులకు నాన్ ప్లాన్ బడ్జెట్ కేటాయించను న్నదని, అలా చేస్తే ఈ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని యుటిఎఫ్ జిల్లా శాఖ దృష్టికి తెచ్చారు.

### ఆదివారం పాఠశాలలకు సెలవు ప్రకటించాలి

12.08.2022 ప్రభుత్వ సెలవు దినాలైన రెండవ శనివారం మరియు ఆదివారం రెండు రోజులు పని దినాలుగా కడప జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించడం సరికాదని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు.

శని మరియు ఆదివారాలు పని దినాలుగా ప్రకటిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించడం పట్ల అభ్యంతరం ప్రకటిస్తూ, ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమం మేరకు రెండవ శనివారాన్ని పని దినంగా పాఠశాల విద్యా సంచాలకులు ప్రకటించారని, అయితే కడప జిల్లా విద్యాశాఖాధికారి ఆదివారం కూడా పాఠశాలలు పనిచేయాలని ప్రకటించారన్నారు. ఆ మేరకు శుక్రవారం ఉదయం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో డి.ఇ.ఓ. ని కలిసి పాఠశాల విద్య సంచాలకుల వారి ఉత్తర్వులు మేరకు రెండవ శనివారాన్ని మాత్రమే పని దినంగా ప్రకటించి, ఆదివారం పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కోరారు. ఆ మేరకు డిఈఓ స్పందిస్తూ ఉన్నతాధికారు లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.లి లిఅలాగే ఎటువంటి శిక్షణను ఇవ్వకుండా ఆన్లైన్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల అటెండెన్స్ నమోదు చేయమని తెలవడం మరియు అలా నమోదు చేయని వారికి మెమొలిస్తామనడం మంచిది కాదని వెంటనే శిక్షణా కార్యక్రమాలు కానీ లేదా డీఈఓ కార్యాలయంలో ఒక నోడల్ ఆఫీసర్ను కానీ నియమించి ఆ యాప్ పై వచ్చే అనుమానాలను నివృత్తిని చేయాలని తెలియజేయడమైనది అనవసరంగా ఉపా ధ్యాయులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రకటనలు ఇవ్వద్దని తెలపడం అయినది ఈ విషయమై డీఈఓ గారు స్పందిస్తూ త్వరలోనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తానని తెలిపారు.

# ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

**విజయనగరం**

### ఘనంగా ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

**విజయనగరం టౌన్ :** ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం యుటిఎఫ్ జిల్లా కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జెఆర్‌సి పట్నాయక్ జాతీయ జెండాను, యుటిఎఫ్ సీనియర్ నాయకులు డి.రాము ఎస్‌టి ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు మాట్లాడుతూ దేశంలో కామన్ స్కూల్ సిస్టమ్‌ను అమలు చెయ్యాలని, అందరికీ నాణ్యమైన సమాన విద్య అందించాలని కోరుతూ దేశ వ్యాప్తంగా 18రాష్ట్రాల నుండి ఉపాధ్యాయ సంఘాలతో ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భవించిందని తెలిపారు. ఎన్ఇపి, సిపిఎస్‌లను రద్దు చేయాలని కోరుతూ నేటి నుంచి సెప్టెంబర్ 15వరకు ఉపాధ్యాయులతో సంతకాలు చేయించి ప్రధానికి పంపే కర్తవ్యాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కె. ప్రసాదరావు, జి.రాజారావు, కె.శ్రీదేవి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అల్లు శంకరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి నిర్మల పాల్గొన్నారు.

**ఏలూరు**

### ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.టి.ఎఫ్.ఐ) ఆవిర్భావ దినోత్సవ ఏలూరు యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. గౌరవ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీగారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర జాబితాలో ఉన్న విద్య,ఉమ్మడి జాబితాలోకి, ప్రస్తుతం కేంద్రీకృతం అయ్యి జాతీయ జాబితాలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు సరికాదన్నారు. జాతీయ నూతన విద్యా విధానం ప్రభుత్వ విద్యా రంగానికి నష్టదాయకం కాబట్టి ఎన్ ఈ పి అమలును విరమించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కొఠారి కమీషన్, రాధాకృష్ణ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో 10%, జి డి పి లో 6%, రాష్ట్ర బడ్జెట్ లో 30% నిధులు కేటాయించాలని కోరారు.

ప్రధానంగా విద్యా రంగ అభివృద్ధి ద్వారా మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుందని పలువురు మేధావులు, విద్యావేత్తలు తెలిపారని ఆ సూచనలను పాలకులు ఆచరించాలని కోరారు. అలాగే ఎన్.ఇ.పి. 2020 రద్దు మరియు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి దేశవ్యాప్తంగా 2004 నుంచి నియమించబడిన ఉద్యోగులు ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేసేదాని కోసం నిర్వహిస్తున్నటువంటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ రవి కుమార్ ప్రధాన కార్యదర్శి పీవీ నరసింహారావు జిల్లా సహాధ్యక్షులు సుభాషిణి, కోశాధికారి ముస్తాఫా అలీ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. కనకదుర్గ ,కె.వి అప్పారావు మరియు ఏలూరు నగర పెదపాడు , పెదవేగి మండల కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

**కాకినాడ**

### ఎస్‌టిఎఫ్ఐ పతాకావిష్కరణ వేడుక

ఆగష్టు 12వ తేదీన కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 23వ యస్ టి ఎఫ్ ఐ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. యస్ టి ఎఫ్ ఐ జెండాను జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు ఆవిష్కరించారు. జాతీయ జెండాను సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ ఆడిట్ కమిటీ కన్వీనర్ సత్తిరాజు ఎగుర వేశారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి యస్ టి ఎఫ్ ఐ నిరంతరం కృషి చేస్తుంది అని తెలిపారు. విద్యను ప్రైవేటీకరణ కాషాయికరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంఘం యస్ టి ఎఫ్ ఐ అని ఐ.ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నగేష్, ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి వర్మ గారు తదితరులు పాల్గొన్నారు.

**కరప :** ఆగష్టు 12వ “అఖిల భారత ఉపాధ్యాయ ఫెడరేషన్” (ఎస్.టి.ఎఫ్.ఐ) 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది.

ఈ సమావేశంలో ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి ఎస్‌టియఫ్ఐ 2000 సంవత్సరం ఆగస్టు 12వ తేదీన ఏర్పడింది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పి.రాజబాబు, వడ్డీ వెంకటేశ్వరరావు, శ్రీరామ్, పివిపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

### విద్యా వ్యతిరేక విధానాలపై డిసెంబర్‌లో ఛలో పార్లమెంట్

**కడియం:** దేశవ్యాప్తంగా నెలకొన్న విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక ధోరణులను నిరసిస్తూ ... డిసెంబర్ పార్లమెంట్ సమావేశాలకు చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) జాతీయ కార్యదర్శి నండూరి అరుణకుమారి ప్రకటించారు. ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం రాజమండ్రి యుటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్‌టిఎఫ్ఐ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఏ.రమేష్, ఎన్.రవిబాబు, ఎస్వి.తాతారావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ చిలుకూరి శ్రీనివాసరావు, రాజమండ్రి రూరల్ కార్యదర్శి ప్రసాద్ బాబు, యుటిఎఫ్ ప్రతినిధులు ప్రకాశ్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ**

### ఎస్టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

ఆగష్టు 12న యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల ఆవిష్కరించగా ఎస్టిఎఫ్ఐ పతాకాన్ని రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్. ప్రసాద్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణ సుందర రావు, ఎన్టిఆర్ జిల్లా నాయకులు గోపాలకృష్ణా, రత్న కమల్, భరత్, కృష్ణా జిల్లా నుండి కె.భగీరథీ తదితరులు పాల్గొన్నారు. కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఎస్టిఎఫ్ఐ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం దాని ఉద్దేశం, జరుగుతున్న పరిణామాలు, ఎస్టిఎఫ్ఐ పోరాటాలు వివరించడం జరిగింది.

**గుంటూరు**

### ఎన్ఇపి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, తక్షణమే నిలుపుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయం వద్ద జరిగిన ఎస్టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యను మరింత కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయటం, కేంద్రం ప్రభుత్వ పెత్తనం పెంచటం ఎన్ఇపి ఉద్దేశమని విమర్శించారు. యుటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె.జోజయ్య మాట్లాడుతూ విద్యలో అసమానతలు సమాజ అసమానతలకు దారి తీస్తుందని, విద్యను ప్రైవేటుపరం చేయటం వల్ల అసమానతలు పెరుగుతాయని చెప్పారు. యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కెఎస్వి దుర్గారావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యారంగ సమస్యలపై విద్యా విధానాలపై పోరాడాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎమ్.డి.షకీలాబేగం, సిహెచ్.ఆదినారాయణ, నాయకులు ఎం.ధనరాజ్‌రావు, ఎం.గురుబ్రహ్మం, కె.రంగారావు పాల్గొన్నారు.

**మంగళగిరి :** ఎస్టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు విగ్రహం వద్ద జెండాను సంఘం సీనియర్ నాయకులు పి.పుష్పవతి ఆవిష్కరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎ.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సిహెచ్ సత్యశివనాగేశ్వరరావు, నాయకులు జి.అనంతశివ, సిహెచ్ సుబ్బారావు, జి.అచ్యుతరావు, కె.చక్రవర్తి పాల్గొన్నారు.

**పిడుగురాళ్ల :** పిడుగురాళ్లలో జెండాను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి ఆవిష్కరించారు. ఎస్టిఎఫ్ఐ నాయకత్వం లో కేంద్ర స్థాయిలో అనేక రాష్ట్రాలో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. సంఘం మొదటి ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి దాచూరి రామిరెడ్డి పని చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఇపిలో అనేక ఇబ్బందికరమైన అంశాలున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ జమాల్, ఖాసీం ఫీరా, జి.ప్రసాద్, శివశంకర్, శ్రీనివాసరావు, హనుమంతరావు, మస్తాన్‌వలి, దయాకర్, మరియదాసు పాల్గొన్నారు.

**చేబ్రోలు :** ఎస్.టి.ఎఫ్.ఐ. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చేబ్రోలు నిర్మాణంలో ఉన్న యుటిఎఫ్ కార్యాలయం దగ్గర ఎస్.టి.ఎఫ్.ఐ. పతాకాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర రావు ఆవిష్కరించారు. ఈ సందర్భం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సందర్భంగా ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి.నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఐ శ్రీనివాస రెడ్డి గారు, ట్రెజరర్ శ్రీనివాసరావు గారు, మండల కార్యదర్శి కే శ్రీనివాసరావు గారు, జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వరరావు గారు మరియు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వేణుగోపాల్ రావు గారు పాల్గొనడం జరిగింది.

**తిరుపతి**

### జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే ఎస్ టి ఎఫ్ ఐ లక్ష్యం

అఖిల భారత స్థాయిలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని బలోపేతం చేసి, ఉపాధ్యాయుల సమస్యలను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించడానికి కృషి చేయడమే స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ టి ఎఫ్ ఐ) లక్ష్యమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు పేర్కొన్నారు.

ఆగస్టు 12న ఎస్టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని తిరుపతి యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు

జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి మాట్లాడుతూ అనేక సంఘాల కలయికతో ఏర్పడిన ఎస్టి ఎఫ్ ఐ ఈ రోజు ఉపాధ్యాయుల సర్వీస్ విషయాలు మరియు విద్యా రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నదని, జాతీయ స్థాయిలో ఏకీకృత విద్యావిధానం అమలుకు, పాటుపడు తోందని, ఈ సంఘ ఆశయాలను ఉపాధ్యాయులందరూ బల పరచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, బండి మధుసూదన్ రెడ్డి, అవనిగడ్డ పద్మజ, అకాడమిక్ కన్వీనర్ సురేష్, తిరుపతి పట్టణ ప్రధాన కార్యదర్శి మోహన్ తో పాటు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప

### విద్య కాషాయీకరణకు కేంద్ర ప్రభుత్వ కుట్ర

ఆగష్టు 12న కడప పట్టణంలోని యుటిఎఫ్ భవన్ వద్ద స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్.టి.ఎఫ్.ఐ) 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్.టి.ఎఫ్.ఐ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జాతీయ పతాకాన్ని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ లు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. చరిత్రను వక్రీకరించడంతోపాటు విద్యను కాషాయకరించే ప్రయత్నాలు చేస్తున్నదన్నారు ఒకే దేశం, ఒకే మతం, ఒకే పార్టీ అనే నినాదంతో దేశంలోని ప్రజలలో మతబీజాలు నాటేందుకు కృషి చేస్తున్నారన్నారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు,గుత్త పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. పాలకులు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకొని విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని విద్యా కమిషన్లు చేసిన సూచనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పి.చంద్రశేఖర్, ఎస్.దావుద్దీన్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్,కడప నగర కార్యదర్శి ఎల్.కరీముల్లా, సి.కె.దిన్నె మండల ట్రెజరర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల

### ఎన్ఇపిని రద్దు చేయాలి

నూతన విద్యావిధానం రద్దు చేసి ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని తీసుకొని రావాలని అదే విధంగా జాతీయ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు.స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ టి ఎఫ్ ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని మండల పరిధిలోని హుసేనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మండల శాఖ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొదటగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు శ్రీమతి భాగ్యలక్ష్మి పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన నరసింహారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అయినటువంటి కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి ఆధ్వర్యంలో 2000 సంవత్సరం ఆగస్టు 12 వ తేదీన స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం జరిగిందని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలపైన కోటి సంతకాలతో రాష్ట్రపతి కి మెమోరాండం ఇవ్వడం అన్ని రాష్ట్రాల్లో విద్యా హక్కు చట్టం కొరకు రౌండ్ టేబుల్ సమావేశాలు,వర్క్ షాప్ లు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఇప్పటివరకు ఎస్ టి ఎఫ్ ఐ ఆలిండియా మహాసభలు 8 జరిగాయని,8 వ ఆలిండియా మహాసభలు యుటిఎఫ్ ఆధ్వర్యంలో మే 20,21,22 తేదీలలో విజయవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ మహా సభలకు 33 సంఘాల ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు.

## కర్నూలు

**ఎమ్మిగనూరు డివిజన్** ఎస్.టి.ఎఫ్.ఐ. 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు ప్రాంతీయకార్యాలయం దగ్గర జాతీయ జెండాను సీనియర్ నాయకులు బి.జ్ఞానప్రకాష్ గారు, ఎస్.టి.ఎఫ్.ఐ. జెండాను ఎస్.టి.ఎఫ్.ఐ. జాతీయ కౌన్సిల్ సభ్యులు యన్.నాగమణి గారు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, జె.ఎల్లప్ప జిల్లా కార్యదర్శి యస్.దావీదు, దేవపాల్, జిల్లా అడిట్ కమిటీ సభ్యులు కౌలన్న,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యం.నాగరాజు మండల/పట్టణ నాయకులు శాంతి రాజు, రామాంజనేయులు, యం.రాజు, లక్ష్మన్న, ప్రసాద్, గురుస్వామి, చంద్రపాల్, జి.బాబు శివకుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి

### "దేశవ్యాప్తంగా సిపిఎస్, ఎన్. ఈ .పి- 2020 ని రద్దు చేసే వరకు పోరాటాలు"

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ప్రాంతీయ కార్యాలయము అనంతపురము నందు ఎస్.టి.ఎఫ్.ఐ 23వ ఆవిర్భావ దినోత్సవం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి వి. కోటేశ్వరప్ప హాజరై, దేశవ్యాప్తంగా సారూప్యం కలిగిన ఉపాధ్యాయ సంఘాలతో(అన్ని రాష్ట్రాలు) స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గా 12 ఆగస్టు ,2000 లో కలకత్తా నగరము నందు ఏర్పడినది. నాటినుండి నేటి వరకు విద్యారంగ, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారంలో అగ్రభాగాన నిలిచింది.దేశవ్యాప్తంగా పెట్రో ఉత్పత్తుల ధరల పెంపుపై నిరసన, సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యం, సమ్మె హక్కు కోసం సార్వత్రిక సమ్మె , దేశవ్యాప్తంగా మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిల సమస్యలపై నిరసనలు చేపట్టడం, 29 నవంబర్, 2016న సి.పి.ఎస్ రద్దు కై మార్చ్ టు పార్లమెంట్, చలో ఢిల్లీ కార్యక్రమాలు జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం సంఘటితంగా చేసింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి వెంకట రాముడు,శామ్యూల్ విక్టర్, చంద్రశేఖర్,వీర ఓబులు,మహబూబ్ బాషా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బడి కోసం బస్సు యాత్ర

**బాపట్ల**

### బడికోసం - బస్సు యాత్రబాపట్ల జిల్లా కోలలపూడి గ్రామం

పాఠశాలల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీలు, ప్రజాసంఘాలు నిర్వహిస్తున్న బడికోసం-బస్సు యాత్ర ది. 29.07.2022 న ఉదయం 9.30 నిమిషాలకు బాపట్ల జిల్లా, మార్టూరు మండలం లోని కోలలపూడి గ్రామం చేరుకొన్నది.

ఇక్కడ ఉన్న మూడు ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులతో ఎమ్మెల్సీలు మాట్లాడడం జరిగినది. వారి అభిప్రాయాలను తెలుసుకోవడమైనది. 3,4,5 తరగతుల విలీనాన్ని ఏ ఒక్కరు ఆమోదించిన పరిస్థితి లేదు. ప్రధానంగా గ్రామంలో ప్రధాన రహదారి ఎప్పుడూ గ్రావెల్ తీసుకువెళ్లే టిప్పర్లు, ట్రాక్టర్లతో రద్దీగా ఉంటుందని, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. అంతేగాక చిన్న పిల్లలు బరువు సంచీలతో కి.మీ నడవాలంటే కష్టమని తరగతుల విలీనాన్ని వ్యతిరేకిస్తున్నారు. పాఠశాలల కమిటీ చైర్మన్లు , పిల్లల తల్లిదండ్రులు ముక్త కంఠంతో విలీనాన్ని వ్యతిరేకిస్తూ అర్జీలు ఇవ్వడమైనది. తదుపరి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించడమైనది.

ఈ కార్యక్రమంలో పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీలులు విఠపు బాల సుబ్రహ్మణ్యం, కె.ఎస్.లక్ష్మణరావు, వై.శ్రీనివాసులరెడ్డి, ఐ. వెంకటేశ్వరావు, ఎస్.కె.సాబ్జీ మరియు యుటియఫ్ రాష్ట్ర బాధ్యులు కె.ఎస్.ఎస్. ప్రసాద్, కొమ్మోజు శ్రీనివాసరావు, పి.బాబురెడ్డి, జె.వి.వి. రాష్ట్ర, జిల్లా బాధ్యులు మురళీ, సుబ్రహ్మణ్యాచారి, కుర్రా రామారావు, తంగా శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు కె.రామ కోటేశ్వర రావు, గంగయ్య, సిఐటియు నాయకులు బి.హనుమంత రావు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సర్పంచ్ సతీష్ గారు, యుటియఫ్ జిల్లా కమిటీ నాయకులు జడ వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, సిద్ధం పాపారావు, మచ్చ. వెంకటేశ్వరరెడ్డి, హరిబాబు, చెంచయ్య, విజయలక్ష్మి, రామాంజనేయులు మరియు మార్టూరు, అద్దంకి, చీరాల ప్రాంతీయ మండలాల కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొనడమైనది.

**కడప**

### పిల్లల్ని చదువుకు దూరం చేసే హక్కు ఎవరిచ్చారు!

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులను చదువుకు దూరం చేసే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం నిలదీశారు.

ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసి పేదలను విద్యకు దూరం చేసే కుట్రలను నిరసిస్తూ, విలీనంపై విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించేందుకు పాఠశాలల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు బడికోసం బస్సు యాత్ర శనివారం సాయంత్రం కడప జిల్లాలోని చింతకొమ్మ దిన్నె మండలం మూల వంక వద్ద కు చేరుకోగానే గూడవాండ్ల పల్లె పాఠశాల తల్లిదండ్రులు ఎమ్మెల్సీలను కలిసి వినతి పత్రం ఇచ్చి 45 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను కిలోమీటర్ దూరం పైగా ఉన్న నాగిరెడ్డి పల్లె పాఠశాలలో విలీనం చేసి మా బిడ్డలకు చదువును దూరం చేశారని వారు ఆరోపించారు. ఒక కిలోమీటర్ పరిధిలోని పాఠశాలలు మాత్రమే విలీనం చేయవలసి ఉండగా చింతకొమ్మదిన్నె ఎంఈఓ అత్యుత్సాహంతో కిలోమీటరుకు పైగా ఉన్న పాఠశాలల్లో కూడా విలీనం చేయడాని గ్రామ ప్రజలు ఎమ్మెల్సీల దృష్టికి తెచ్చారు విలీనం వల్ల విద్యార్థులు కొత్త పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉన్నారని వారికి చదువు లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రాథమిక పాఠశాలలను సమీప ఉన్నత పాఠశాలలో విలీనం చేసే పేరుతో పేదలను చదువులకు దూరం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా పాఠశాలల విలీనం నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడా లేదన్నారు. ప్రభుత్వం కేవలం ప్రపంచ బ్యాంకు మరియు సాల్ట్ లాంటి సంస్థలతో అప్పు కోసం చేసుకున్న ఒప్పందం మేరకే బడుల మూత కార్యక్రమానికి తెరలేపారన్నారు. విలీనం పైన రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుండి తీవ్రంగా వ్యతిరేకత వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆవేదనను ప్రభుత్వ అర్థం చేసుకోకపోతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే ఇంటికి పంపుతారని ఆయన హెచ్చరించారు. పాఠశాలలవిలీనం తమ ప్రభుత్వ పాలసీ అని పదేపదే చెబుతున్న విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వైఖరిని ఆయన తప్పుపట్టారు. పేద విద్యార్థులకు విద్య అందకుండా చేయడమే మీ ప్రభుత్వ పాలసీనా అని ఆయన ప్రశ్నించారు. విలీనంపై ప్రజల అభిప్రాయాలు సేకరించేందుకు ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వ వైఖరి పై ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జాతీయ రహదారులు, నదులు, కాలువలు లాంటి వాటిని కూడా పరిగణలోకి తీసుకోకుండా అధికారులు పాఠశాలల మ్యాపింగ్ చేశారన్నారు. అభ్యంతరాలున్న చోట కమిటీని ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకుంటామని ప్రకటించిన ఎక్కడా కార్యరూపం దాల్చలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే శాసనమండలిలో ప్రభుత్వ చర్యలను ఎండగడతామని ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్సీలు యండపల్లి శ్రీనివాసరెడ్డి, ఐ.వి.రావు మాట్లాడుతూ తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల అధికారం కట్టబెడితే పిల్లల భవిష్యత్తును అంధకారం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం హేయమైన చర్య అని వారు విమర్శించారు. ఊర్లో బడి పిల్లల హక్కని, దాన్ని కబలించే అధికారం మీకెవరిచ్చారని ప్రభుత్వాన్ని నిలదీశారు. విలీనం వల్ల దూరపు పాఠశాలలకు వెళ్లలేక పసిపిల్లలు ప్రమాదాలకు గురైతే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ తో పాటు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుండి వస్తున్న తీవ్ర వ్యతిరేకతను పరిగణలోకి తీసుకుని అయినా విలీన విధానాన్ని విడనాడాలని కోరారు. లేని పక్షంలో ఈ ప్రభుత్వానికి తగు బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు.

ఈ సందర్భంగా బడి కోసం బస్సు యాత్ర పేరుతో వచ్చిన ఎమ్మెల్సీలకు, ఉపాధ్యాయ సంఘ నాయకులకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తమ ఆవేదనను, గోడును వెల్లబోసుకున్నారు. తమ ఊర్లో బడిలోనే తమ పిల్లలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ఎమ్మెల్యేను అధికారులను కలిసిన ప్రయోజనం లేదన్నారు. తమ బడిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మా బడి మాకు కావాలంటూ చిన్నారులు ప్రదర్శించిన ప్లే కార్డు పలువురిని ఆలోచింపజేసింది.

కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాళెం మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సుజాత రాణి నాయకులు సుబ్బారెడ్డి, మల్లికార్జున, జానకిరామ్, గంగరాజు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.రాజశేఖర్ రాహుల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యం.ఆర్.నాయక్ ఎస్.రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యం.చిన్ని, వి.శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు

### పాఠశాలల విలీనం ఒప్పుకోం

పాఠశాలల విలీనాన్ని ఒప్పుకోబోమని పీడీఎఫ్ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు సైతం పాఠశాలల విలీనంపై వ్యతిరేకత చూపుతున్నారని తెలిపారు. పాఠశాలల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం కర్నూలుకు చేరుకుంది. ఈ సందర్భంగా జూలై 31న స్థానిక వెంకటరమణ కాలనీలోని ఏపీ టూరిజం హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీలు బాల సుబ్రహ్మణ్యం, కేఎస్ లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వర రావు, షేక్ సాబ్జీ, వై శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. పాఠశాలల విలీనంపై తాము రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బస్సు యాత్రకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ద్వారా ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వమే పరోక్షంగా ప్రోత్సహించడమేనని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో వచ్చినటువంటి విన్నపాల న్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అమ్మఒడి అవసరం లేదని, ప్రభుత్వ పాఠశాలలు కావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారని అన్నారు. పాఠశాలల విలీనంపై శాసన మండలిలో లేవనెత్తు తామన్నారు.

నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని చెప్పి మరోవైపు విలీనం పేరుతో విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. వెంటనే జీవో నెంబర్.117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. ఎల్లప్ప, ఎస్ఎం జయరాజు పాల్గొన్నారు.

### బడుల విలీనంతో ప్రాథమిక విద్య నిర్వీర్యం

బడుల విలీనంతో గ్రామీణ స్థాయిలో ప్రాథమిక విద్య నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని పీడీఎఫ్ ఫ్లోర్ లీడర్ బాల సుబ్రమణ్యం పేర్కొన్నారు. విలీనంపై జాతీయస్థాయి ఉద్యమంలో భాగంగా చేపట్టిన 'బడి కోసం బస్సు యాత్ర' ఆదివారం కర్నూలు నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా నగరంలోని పర్యాటక కార్యాలయంలో విద్యావికాస పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విలీనంపై అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే విముఖత చూపుతున్నారన్నారు. విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పీడీఎఫ్ ఎమ్మెల్సీలు కె.ఎస్. లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, శ్రీనివాసులు రెడ్డి, యుటియఫ్, జన విజ్ఞాన వేదిక నాయకులు పాల్గొన్నారు.

### పాఠశాలల విలీన ప్రక్రియ ఆపివేయాలి

**కోడుమూరు** పాఠశాలల విలీన ప్రక్రియ ఆపివేయాలని ఐదుగురు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాష్ట్ర బస్సు జాత ఆదివారం ఉదయం 10 గంటలకు కోడుమూరుకు రావడం జరిగింది. ఈ జాతలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు షేక్ సాబ్జి, వెంకటేశ్వరరావు, బాలసుబ్రమణ్యం, శ్రీనివాసుల రెడ్డి, కె.స్.లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

ఎన్.వెంకటేశ్వర్లులతో కూడిన బృందం కోడుమూరులో పాత బస్టాండ్ నందు తల్లిదండ్రులు పిల్లలు తో కలిసి మాట్లాడటం జరిగింది. విలీన ప్రక్రియలో భాగంగా అంగన్వాడీలను. స్కూళ్లకు బదిలీ చేయడం వల్ల వచ్చే నష్టాల గురించి వారితో అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు ఎమ్మెల్సీలతో వారి ఆవేదనను తెలియజేశారు. ఎందుకంటే కోడుమూరులో పెద్ద బోయ వీధి, సంత మార్కెట్ స్కూలు, కొండపేట స్కూలు, ఈ మూడు స్కూళ్లను హైస్కూల్ కు మార్చడం వల్ల చిన్న పిల్లలు అక్కడికి వెళ్లడం చాలా కష్టంగా ఉందని' వారన్నారు. హై స్కూల్ కి వెళ్లాలంటే ఒకటిన్నర కిలోమీటర్ అవుతుందని అలాగే హైస్కూల్లో గదులు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని పిల్లలు ఎక్కువ కావడం వల్ల మధ్యాహ్నం భోజనం కూడా సరిగ్గా లేదని తల్లిదండ్రులు అంటున్నారు. హైస్కూల్ కి వెళ్లాలంటే మూడో తరగతి విద్యార్థి 8ఏళ్ళ వయసులో బరువైన లగేజ్ తీసుకొని హైస్కూల్కి వెళ్లడానికి హైవే రోడ్డు మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. పిల్లలు హైస్కూల్కి వెళ్లి తిరిగి వస్తారా? దారి వెంట ఏవైనా ప్రమాదాలు జరుగుతాయని తల్లిదండ్రులు భయపడుతున్నారు. కొంతమంది తల్లిదండ్రులు స్కూలు మానిపించే ఆలోచనలో కూడా ఉన్నారు. ఎందుకంటే ప్రైవేట్ స్కూల్లో చదివించేస్తామని లేక అటు అంత దూరం హైస్కూల్కు పంపలేక పిల్లలకు ఏమి జరుగుతుందో నని బిక్కుబిక్కుమంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీరే మాకు దిక్కని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మా పిల్లలను యథాతథంగా స్కూల్లోనే ఉండేటట్టు చూడాలని ఎమ్మెల్సీల బృందం ముందు తల్లిదండ్రుల ఆవేదన వెల్లుబుచ్చారు.

పిల్లలు హైస్కూల్ వద్దు చిన్న స్కూల్ ముద్దు అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విలీన ప్రక్రియ గండం నుండి మమ్మలను కాపాడాలని చిన్నపిల్లలు సైతం ఎమ్మెల్సీ బృందానికి వేడుకున్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు స్కూలు విలీనం కావడం వల్ల మమ్ములను విలీన స్కూల్లో వెళ్లాలని అధికారు లు ఒత్తిడి తెస్తున్నారు. ఎందుకంటే మేము ఆ స్కూల్లోకి వెళ్తే రోజువారిగా గర్భిణీ స్త్రీలకు, ఇచ్చే పోషకాహారం మధ్యాహ్నం భోజనం గాని తీసుకోవడానికి అంత దూరం రామని గర్భిణీ స్త్రీలకు అంటున్నారన్నారు. వారు రాకపోవడం వల్ల ఐసిడిఎస్ అధికారుల ఒత్తిడి పెరిగింది. ఇటు వారి ఒత్తిడి అటు గర్భిణీలుస్త్రీలు రాక ఎంతో ఇబ్బందికి గురవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ తప్పుడు నిర్ణయం వల్ల చాలామంది ఉద్యోగాలు చేయలేక భయపడి పోతున్నారు. కావున మా సమస్యను కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని వారన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఎమ్మెల్సీ బృందం తీసుకున్నారు. అలాగే తల్లిదండ్రులు, పిల్లలు, అంగన్వాడీలు, ప్రజలు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాలు చెప్పినటువంటి అన్ని సమస్యలను రాసుకొని శాసనమండలిలో ప్రభుత్వ అధికారులతో ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక యుటిఎఫ్ నాయకులు. నీలకంఠ. నవీన్ పాట్, సుధాకర్. సలీం. చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కే లక్ష్మన్న, కే రాజు, సిఐటియు మండల కార్యదర్శి. జిపి వీరన్న, ఆవాజ్ కమిటీ కన్వీనర్.ఆర్. ఖాజా. మహమ్మద్. సిపిఎం మండల కార్యదర్శి. గపూర్ మియ, అంగన్వాడి నాయకురాలు సూలమ్మ, అరుణ, సిపిఐ మండల కార్యదర్శి బి రాజు, టౌన్ కార్యదర్శి రాముడు, ఏఐఎస్ఎఫ్ రంగస్వామి యుటిఎఫ్.

**ఎమ్మిగనూర.** 'బెలగల్ గోనెగండ్ల గూడూరు యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయులు స్థానిక నాయకులు శాఖ కార్యదర్శి. కేబి. రమేష్, మునిస్వామి... బండ ఆర్ గిడ్డయ్య, పాల శేఖర్ బాబు, వెంకటేశ్వర్లు. మాల మహానాడు నాయకులు, మునుస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్ గ్రామపంచాయతీ నాయకులు మద్దిలేటి ఐకెపి నాయకులు మారెప్ప ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్కు ఎలా వెళ్తారు...?

ఆస్పరి మండలం చిన్న హొతూరు గ్రామంలో రెండు ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ రెండు ప్రాథమిక పాఠశాలలను దాదాపు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు. రెండు ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5వ వతరగతుల విద్యార్థులు దాదావు 100 మంది ఆ పాఠశాలలో వెళ్తున్నారు. 8 ఏళ్ల పిల్లలు కిలోమీటర్ పరిధిలో ఉన్న 'హైస్కూల్కు రోడ్లు దాటి నడుచుకుంటూ ఎలా వెళ్లాలని, 'హైస్కూల్కు వెళ్లి పిల్లలు తిరిగి క్షేమంగా వస్తారో, రారో అని, తమ పిలల్లను అంత దూరం పంపలేమని, తమ పిల్లలు తమ పాఠశాలలోనే 'చదవాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు గతంలో ఎమ్మెల్యేకు వినతివత్రాలు అందజేశారు. హైస్కూల్కు వంపించేశారు.

**ఎమ్మెల్సీలకు వినతి :** రాష్ట్ర వ్యాప్తంగా బడి కోసం బస్సు యాత్ర చేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు 'విఠపు బాల సుబ్రమణ్యం, కె.ఎస్.లక్ష్మణ రావు, షేక్ సాబ్జీ, ఐ.వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు రెడ్డిలు అదివారం కర్నూలు జిల్లా కోడుమూరుకు వస్తున్నారని తెలిసి చిన్న హొత్రూరు సర్పంచి జి.హరికృష్ణ, గ్రామంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు కోడుమూరుకు వెళ్లి ఎమ్మెల్సీలకు సమస్యను విన్నవించారు. 'మా బడి మాకే కావాలి. మా పిల్లలు మా బడిలో చదువుకోవాలి. కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి హైస్కూల్కు వెళ్లి మా చదువు కోలేరు. చిన్న పిల్లలు రోడ్డు దాటే సందర్భంగా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు" అని వాపోయారు. 'మీరే ప్రభుత్వంతో మాట్లాడి మా బడి మాకే ఉండేలా చూడండి' అని విన్నవించారు. వారి బాధలు విన్న ఎమ్మెల్సీలు స్థానిక డిఇఒ, కలెక్టర్, మంత్రి దృష్టికి సమస్యను తీసుకెల్లిమని 'హామీఇచ్చారు.

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం

విద్యార్థుల హాజరును ఆన్లైన్లో 10.30 లోగా నమోదు చేయలేదని జిల్లా వ్యాప్తంగా 621 మంది హెడ్ మాస్టర్లకు ఇచ్చిన అక్రమ షోకాజ్ లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల వద్ద యుటియఫ్ శ్రేణులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

జిల్లా కేంద్రంలో డి.ఇ.ఓ. కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం లో విద్యా శాఖాధికారులు ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలు సరికాదని యుటియఫ్ నాయకులు హితవు పలికారు. పనికిమాలిన యాప్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డి.ఇ.ఓ. శ్రీమతి పగడాలమ్మ గారికి షోకాజ్ నోటీసులు ఉపసంహరణ చేయాలని కోరారు. డి.ఇ.ఓ. పగడాలమ్మ మాట్లాడుతూ సమస్య పరిష్కారం విషయంపై రాష్ట్ర కమిషనర్ గారితో మాట్లాడతామని తెలిపారు. ఈ రోజు విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహణ కూడా ఒక ఆటంకం అని ఆమె తెలిపారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి సి. హెచ్. రవీంద్ర,పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా కార్యదర్శి గొంటి సురేష్,రాష్ట్ర కౌన్సిలర్ ఎండ ఉమా శంకర్,జిల్లా మహిళా విభాగం కన్వీనర్ స్వర్ణ కుమారి తదితరులు నాయకత్వం వహించారు. పలువురు హెడ్ మాస్టర్లు, యుటియఫ్ నాయకులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## కాకినాడ

**ముంపు మండలాల వరద బాధితులకు యుటియఫ్ కాకినాడ జిల్లా శాఖ తరుపున దుప్పట్లు, నోట్ బుక్స్ పంపిణీ**

ది 07-07-2022న కాకినాడ జిల్లా ఉపాధ్యాయులు అందరి సహకారంతో సేకరించిన విరాళాలు 2,50,000 రూపాయలతో 4000 నోట్ బుక్స్,1000 దుప్పట్లు కొనుగోలు చేసి వరద ముంపుకి గురైన విలీన మండలాలు చింతూరు,కూనవరం,వి ఆర్ పురం, ఎటపాక మండలాల వరద బాధితులకు యుటియఫ్ కాకినాడ జిల్లా శాఖ ద్వారా ఎమ్మెల్సీ ఐ వి గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కూనవరం మండలం వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి సమస్యలను మండలిలో చర్చించి ప్రభుత్వం న్యాయం చేసేవరకూ పోరాడతామని ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో యుటియఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు కె.వి.వి.నగేష్, ప్రధానకార్యదర్శి టి రవి చక్రవర్తి, కోశాధికారి పి.వి.ఎన్. గణేష్, ఎఫ్.డబ్ల్యుఏ జిల్లా సహా అధ్యక్షులు పి.వి.సత్యనారాయణ, యూటీఎఫ్ కాకినాడ శాఖ జిల్లా కార్యదర్శులు ఎమ్.వి.సాయిరాం, సీహెచ్.సూరిబాబు,టి సీతారామయ్య, జగ్గంపేట జియన్ వి.బాలాజీ,పాడేరు జిల్లా నాయకులు విల్సన్ బాబు,కె.కృష్ణ,అదిరెడ్డి,ఎస్.నాగేశ్వరరావు, పి.కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**మరణించిన ఉపాధ్యాయురాలు కుటుంబ సభ్యులకు 3 లక్షల రూపాయలు అందజేత"**

కాకినాడ జిల్లా **గండేపల్లి** మండలంలో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన కె.సత్యపద్మావతి కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ పథకం ద్వారా 3 లక్షల రూపాయలు విరాళం అందించుట జరిగింది. ఆమె సంస్మరణ సభకు మండల అధ్యక్షుడు సతీష్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షుడు నగేష్, సహాధ్యక్షుడు ఐ.ప్రసాదరావు, కుటుంబ సంక్షేమ పథకం ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, యమ్.ఇ.జి.నాయక్, జిల్లా శాఖ బాధ్యుదు సాయిరాం, పివివి సత్యనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి

ఆర్పిఎస్ 2022లో జీతంతోపాటుగా ఉద్యోగులకు ఇచ్చే అదనపు అలవెన్సులపై ప్రభుత్వం వారు ఇచ్చిన జిఓ 101 ఫైనాన్స్ డిపార్ట్మెంట్; తేదీ.11.05.2022 ఉత్తర్వులలో పెంపుదలకు సంబంధించిన అలవెన్సులు మాత్రమే బిల్లులు చెయ్యాలని, ఉత్తర్వు లలో పేర్కొనని అంటే పెంపుదలలేని అలవెన్సులు హెచ్ఎం అలవెన్సులు, టైపిస్టు అలవెన్సులు, మెజిస్ట్రేట్ అలవెన్సు మరియు సైకిల్ అలవెన్సులు నిలుపుదల చేయాలని తమరు సంక్షిప్త సమాచారం ఇచ్చియున్నారు. అదే విధంగా అదనపు అర్హతలకు ఇచ్చే అదనపు ఇంక్రిమెంట్లు కూడా చేయరాదని ఎస్టిఓలు డిటిఓ లకు చెబుతున్నారు. పెంపుదల లేని అదనపు అలవెన్సులు రద్దు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఉత్తర్వులు ఇచ్చియుండ లేదు. జిఓ 101 కేవలం పెంపుదల చేసిన అదనపు అలవెన్సులకు సంబంధించిన ఆ జిఓలో కూడా పెంపుదలలేని అదనపు అలవెన్సులు రద్దుచేసినట్లు లేదు కావున పెంపుదల లేనని అదనపు అలవెన్సులు చేసుకొనుటకు అనుమతి ఇస్తే ఎస్టిఓ, డిడిఓలకు సంక్షిప్త సమాచారం ఇవ్వాలని తమను కోరుతున్నాము.

అదే విధంగా ఆర్పిఎస్ 2022 ప్రకారం 2022 జనవరి జీతాలు ప్రభుత్వం నేరుగా ఉద్యోగుల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయడం జరిగింది. జనవరి 2022 నెలకు సంబంధించి ఇన్-కం-టాక్స్ ఇ-ఫైలింగ్ చేసే సందర్భంలో సంబంధించిన నెల ఇన్-కం-టాక్స్ డిడక్షన్ చూపించడం లేదు. డిఏ అరియర్ మీద కట్టిన ఇన్-కం-టాక్స్ పర్సనల్ పాన్ నెంబరుకు జమకాలేదు.

ఈ విధంగా ఈ రెండు సందర్భాలో ఇప్పటికే కట్టిన ఇన్-కం-టాక్స్ కట్టిన మరలా కట్టే పరిస్థితి వస్తుంది. కావున సంబంధిత సమస్యను పరిష్కరించాలని తమను కోరుతూ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, జిల్లా అధ్యక్షులు పి.ఎస్.విజయరామరాజు, జిల్లా ఖజానా అధికారిని కోరారు.

## ఏలూరు

ది.21.07.2022న ఏలూరు యుటియఫ్ కార్యాలయంలో పాఠశాల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్. రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఏలూరు జిల్లా విద్యా సదస్సుకు హాజరైన గౌరవ ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జీ గారు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్.ఇ.పి., ఆర్.టి.ఇ పేరుతో పాఠశాలల్లో తీసుకువస్తున్న సంస్కరణలు విద్యారంగ వ్యవస్థను దెబ్బతీస్తుందని, అలాగే సమాజానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన విద్యార్థి చట్టం, 2010, రాష్ట్రంలో అమలు చెయ్యాలని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన విద్యా విధానాన్ని ని రద్దు చేయాలని, జి.ఓ. 117 ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

పాఠశాలలు పరిరక్షణ కోసం జూలై 25 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు బస్సు యాత్రను చేపట్టి 26 జిల్లాల్లో పర్యటించి, ఊరి బడిని కాపాడుకోవడానికి విద్యారంగం శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాల, తల్లిదండ్రులు చేసే సామాజిక ఉద్యమం పరిష్కారమని తెలిపారు.

ఈ సదస్సులో ఏలూరు జిల్లా యుటియఫ్ ప్రధానకార్యదర్శి శ్రీ పీవీ నరసింహారావు గారు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రవి, సిఐటియు నాయకులు పి.కిషోర్, ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి జివియల్ నరసింహారావు, ఐద్వా నాయకులు పి.హైమావతి, ఏలూరు జిల్లా యుటియఫ్ కోశాధికారి శ్రీ షేక్ ముస్తాఫా అలీగారు, మానవత నాయకులు మేతర అజయ్ బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీమతి వి.కనకదుర్గ , కె.వి.అప్పారావు, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షుడు కె.లెనిన్ బాబు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు యన్.రాంబాబు, యస్.సుధారాణి మరియు యుటిఎఫ్ జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు

### ప్రజాస్వామ్యానికి ప్రాణం లౌకిక తత్వం

గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం యుటియఫ్ జిల్లా అధ్యక్షు రాలు బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరు అయిన ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 75ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో విద్యారంగ ప్రయాణాన్ని విశ్లేషిస్తూ విద్యా విధానం లౌకిక తత్వాన్ని కాపాడేదిగా ఉండాలని మత విద్వేషాలను రెచ్చగొట్టేదిగా ఉండకూడదు అని అన్నారు. రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ ఎన్ఇపి రద్దు చేయాలని సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఉద్యోగుల పిఎఫ్, ఏపిజిఎల్ఐ బకాయిలు వెంటనే చెల్లించాలని లేని పక్షంలో త్వరలో ఉద్యమం తప్పదని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ యాప్‌లను రద్దు చేసి బోధనా సమయాన్ని కాపాడాలని అన్నారు. ఈ సమావేశంలో బదిలీలలో లాంగ్ స్టాండింగ్ గడువు 8 సం॥లు వుంచాలని కోరుతూ సమావేశం తీర్మానించడమైనది. జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎండి గయాసుద్దౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, కె.సాంబశివరావు, ఎండి షకీలా బేగం, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.ధనరాజ్ రావు, ఎం.గురుబ్రహ్మం, కె.రంగారావు, రాష్ట్ర కౌన్సిలర్ అడవి శ్రీనివాసరావు మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

### గందరగోళంగా ఉపాధ్యాయుల సర్దుబాటు

3,4,5 తరగతుల మెర్జింగ్, ప్రాథమికోన్నత పాఠశాలల తరలింపు మూలంగా సర్‌ప్లస్‌గా తేలిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు జిల్లా మొత్తంలో ఒక క్రమమైన విధానంలో కాకుండా మండల విద్యా శాఖాధికారులు ఎవరికి తోచిన పద్ధతిలో వారు చేస్తున్నారని నిబంధనలు పాటించటం లేదని అక్రమ పద్ధతులు పాటిస్తున్నారని అన్నారు. దీని వలన ఉపాధ్యాయులు ఆందోళన పడుతున్నారని జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ తెలియ జేసారు.

ఇప్పటికైనా సర్దుబాటులో సీనియర్, జూనియర్‌లలో ఎవరు వెళ్లాలో స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిఇఓగారిని కలిసి ప్రాతినిధ్యం చేసారు. అదే విధంగగా పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు 60% మాత్రమే అందాయని మిగిలినవి అందించటానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. డిఇఓని కలిసిన వారిలో జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి సిహెచ్ ఆదినారాయణ ఉన్నారు.

## నెల్లూరు

### కక్షసాధింపు చర్యలు విడనాడాలి

రాష్ట్ర ప్రభుతం వినాశకర విధానాలను ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తే కక్షసాధింపు చర్యలకు పూనుకోవడం అప్రజాస్వామ్యకమని పాఠశాలలను పరిశీలిస్తున్న ఎంఎల్‌సిల బస్సుయాత్రను అడుగడుగునా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు అన్నారు. బుధవారం నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో విద్యా పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో విద్యా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నవకోటేశ్వరరావు మాట్లాడుతూ 3,4,5 తరగతుల విలీనాన్ని నిలుపుదల చేయాలన్నారు. జిఓ 117ను రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయపోస్టులను భర్తీ చేయాలన్నారు. పాఠశాలల్లో తెలుగు మధ్యమాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ పత్రికా సంపాదకులు పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు 8 గంటలు పనిచేయలేరా అని విద్యాశాఖ మంత్రి అవహేళన చేస్తూ మాట్లాడటం తగదన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు 8 గంటల విద్యాబోధన చేయడం అంటే రాజకీయ ఉపన్యాసాలు చేయడం కాదన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు తేడా లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. ఈ సదస్సులో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వి.చలపతిశర్మ,, వివి శేషులు, ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు ఎం.వి.చలపతి, కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం నాయకులు కె. శ్రీనివాసులు, యుటిఎఫ్ జి.దయాకర్, ఎన్.మధుసూధన్‌రావు, కె.వెంకటేశ్వర్లు, జి.తేజ పాల్గొన్నారు.

కడప

## సవాళ్లు ఎదుర్కొంటున్న రాజ్యాంగాన్ని రక్షించుకుందాం!

ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే అంశంపై కడపలో యుటిఎఫ్ ఆఫీస్ నందు శనివారం జిల్లా సదస్సు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఐ.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ నేడు ఉన్న ఈ పెట్టుబడిదారీ సమాజంలో రాజ్యాంగం సవాళ్ల సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నదని ఆయన తెలిపారు. 75 సంవత్సరాల స్వాతంత్రం పలాలు సామాన్య పేద ప్రజలకు అందలేదని, బడా బూర్జువా పెట్టుబడిదారులకు కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు స్వాతంత్ర ఫలాలు అందాయని ఆయన తెలిపారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా గొప్పదని అయితే నేడు అందుకు భిన్నంగా పాలకుల కు అనుకూలంగా రాజ్యాంగాన్ని ఇప్పటివరకు అనేక దఫాలుగా సవరణలు చేశారని ఆయన తెలిపారు. వినాశకరమైన మతతత్వ రాజకీయాలతో విద్వేష శక్తులను రెచ్చగొడుతూ బిజెపి లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం చెప్పిన ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ జమ్మూ కాశ్మీర్ కు రాజ్యాంగం ఇచ్చిన 370 చట్టాన్ని, 35 ఏ అధికరణను రద్దు చేయడం చాలా అన్యాయమని ఆయన తెలిపారు. ఒకే దేశం, ఒకే మతం ఒకే పార్టీ గా మార్చి వేయడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. పౌరసత్వాన్ని మత ప్రాతిపదికపై నిర్వహించేలా సవరణ చట్టం తీసుకురావడం సరైనది కాదని అన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛపై నిరంతరం దాడులు చేస్తూ తప్పుడు కేసులతో మేధావులను పాత్రికేయులను జైలు పాలు చేయడం చాలా అన్యాయమని అన్నారు. పార్లమెంటును న్యాయవ్యవస్థను ఎన్నికల కమిషన్ను అన్ని విభాగాలను గుప్పెట్లో పెట్టుకోవడం సరైన పద్ధతి కాదని తద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాసనం చేసినట్లే అని ఆయన తెలిపారు. దళితుల పైన ముస్లిం క్రైస్తవుల పైన దాడులు చేస్తూ మన రాజ్యాంగం స్థానే మనువాద పాలన చేస్తున్నదని స్వాతంత్ర పోరాట విలువలు అన్నిటికీ విఘాతం కలిగించి దేశాన్ని వెనక్కు నడిపే ఈ హానికర పోగడలను అడ్డుకట్ట వేయడమే నాటి స్వాతంత్ర యోధులకు మనం ఇచ్చే నివాళిని ఆయన తెలిపారు. 75వ స్వాతంత్ర దినోత్సవ పక్షోత్సవంలో భాగంగా లౌకిక రాజ్యాంగాన్ని రాష్ట్రాలు హక్కులను సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు మనమందరం కృషి చేయాలని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ జిల్లా నాయకులు సుబ్బరాజు రవికుమార్ ప్రభాకర్ సిఐటియు జిల్లా కార్యదర్శి బి మనోహర్ ప్రజా సంఘాల నాయకులు రామ్మోహన్ దస్తగిరి రెడ్డి పాపిరెడ్డి చంద్రారెడ్డి ఓబులేష్ ఫారూఖ్ మహబూబ్ తార షాకీర్ విద్యార్థి యువజన సంఘాల నాయకులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి యుటిఎఫ్ డిమాండ్

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో గల ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదురుగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో ఐదు స్కూల్లు మూతపడి అందులోగల 14 మంది ఉపాధ్యాయులు మరియు మిగిలిన స్కూల్స్‌లో సర్‌ప్లస్‌గా ఉన్న ఉపాధ్యాయులను అవసరమైన చోట సర్దుబాటు చేయాలని మున్సిపల్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించక పోవడం వల్ల మునిసిపల్ పాఠశాలలోని విద్యార్థులు దగ్గరలో ఉన్న ప్రైవేట్ స్కూళ్లలో చేరుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోనే నూతన విద్యా విధానాన్ని అమలు చేయడము విడ్డూరంగా ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయకుమార్, మహేష్ బాబు మాట్లాడుతూ జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారు. ఉప విద్యాశాఖ అధికారి సర్దుబాటు చేస్తున్నట్లు లిస్ట్ తయారుచేసి మండల విద్యాశాఖ అధికారితో గ్రూపులలో పంపించి మళ్లీ క్యాన్సల్ చేయడం ఏంటని, ఇచ్చిన సర్దుబాటు లిస్టులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని సరి చేయాలి కానీ ఇచ్చిన వెంటనే మళ్ళీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు.

ఈ అధికారులకు పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే పాఠశాలలు అంటే చిన్న చూపుగా ఉందని, ప్రభుత్వం ఏమో గవర్నమెంట్ పాఠశాలలో బాగా పనిచేయాలని విద్యార్థులతో కళకళలాడలని చెబుతుంటే ఈ అధికారులు మాత్రం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయకుండా ఉన్న విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలలకు పోయేటట్లు చేస్తూ ప్రైవేటు విద్యాసంస్థలతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. మున్సిపల్ ఉపాధ్యాయురాలు రామలక్ష్మీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు చేయకపోవడం వల్ల విద్యార్థులకు సరైన న్యాయం చేయలేకపోతున్నామని హై స్కూల్ లలో సబ్జెక్టు టీచర్లు కూడా లేక పదవ తరగతి విద్యార్థులు చాలా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డివి రవీంద్రుడు ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సుందరం సుబ్బరాజు యాదవ్, ఎంటిఎఫ్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రఫీ ఉద్దీన్,ఉపాధ్యాయులు గంగన్న, నాగరాజు, మోహన్, అరుణ, పార్వతీ, లక్ష్మీదేవీ, శ్రీనివాసులు, మాధవిలత సంజమ్మ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులపై వేధింపులను ఆపాలి

జె.వి.కె. బయోమెట్రిక్ 50% లోపు నమోదు చేశారని 577 మంది ఉపాధ్యాయులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా డిమాండ్ చేశారు ఎన్జీవో కాలనీలోని సమగ్ర శిక్ష జిల్లా అధికారి కార్యాలయం ఎదుట

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన షోకాజ్ నోటీసులలో ఉన్న పలు ప్రాథమిక పాఠశాలు ఉన్నత పాఠశాలల్లో విలీనమైనప్పటికీ వారికి కూడా జె.వి.కె. బయోమెట్రిక్ 50% కాలేదని నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదం. విద్యాశాఖ ఇచ్చిన విలీన ఉత్తర్వులు పరిశీలించకుండా ఇవ్వడం అంటే విద్యాశాఖ అధికారులు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను వేధించడానికి పూనుకున్నట్లు స్పష్టం అవుతున్నది. ఇప్పటికీ పలు పాఠశాలలకు జె.వి.కె. కిట్లు పూర్తిస్థాయిలో అందించకుండా బయోమెట్రిక్ వేయించలేదని షోకాజ్ నోటీసులు ఇవ్వడం అన్యాయం. ఒకవైపు బయోమెట్రిక్ మిషన్ లు పనిచేయడం లేదు మరోవైపు తల్లిదండ్రులు జె.వి.కె. కిట్లలోని సామాగ్రి అయిన పుస్తకాలు, బ్యాగులు, బెల్టు, యూనిఫామ్, బూట్లు,సాక్సులు మొదలైనవి పూర్తిస్థాయిలో ఇవ్వకుండా బయోమెట్రిక్ ఎలా వేయాలంటూ ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లి తండ్రులు ప్రశ్నిస్తున్నారు. జె.వి.కె. కిట్లలోని సామాగ్రి పూర్తిస్థాయిలో ప్రభుత్వం అందించేంత వరకు ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేయవద్దని తెలియజేశారు. ప్రభుత్వ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ఉపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకున్నారని విద్యాశాఖ అధికారులు సైతం ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదని తెలిపారు

భవిష్యత్తులో ఉపాధ్యాయులకు అనవసరంగా షోకాజ్ నోటీసుల పేరుతో వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని తక్షణమే 577 మందికి ఇచ్చిన షోకాజ్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సమగ్ర శిక్ష కార్యాలయము మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయాలలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్ కుమార్ పాలెం మహేష్ బాబు సహాధ్యక్షుడు రవికుమార్ నాయకులు శ్రీకాంత్ సుబ్బారెడ్డి సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జీవో 117 ను రద్దు చేయాలి
### ఎన్ ఈ పి అమలు వెంటనే ఆపాలి

పాఠశాల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యం.ఆర్. నాయక్ అధ్యక్షతన జరిగిన కడప జిల్లా విద్యా సదస్సుకు హాజరైన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మి రాజా ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఈ పి, జి.ఓ.117 పేరుతో పాఠశాలల్లో తీసుకువస్తున్న సంస్కరణలు విద్యారంగ వ్యవస్థను దెబ్బతీస్తుందని, అలాగే సమాజానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఆర్.టి.ఇ. చట్టం, 2010, రాష్ట్రంలో అమలు చెయ్యాలని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన విద్యా విధానాన్నిని రద్దు చేయాలని, జి.ఓ. 117ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సదస్సులో జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ విద్యారంగ సంస్కరణల పేరుతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బలోపేతం చేయాలని అంగన్వాడీ వ్యవస్థను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్ర, యుటిఎఫ్ నాయకులు దావుద్దీన్, మురళి, బాబు, కరీముల్లా, ప్రకాష్, చెన్నకేశవ, విశ్వనాథ్, సూర్యకుమార్, సుబ్బారెడ్డి,గణేష్ బాబు, శ్రీహరి, రాజు, సురేంద్ర, నాగరాజు, సుజిత్ ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్ నాయక్, రాజశేఖర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విద్యారంగం పట్ల
### ఒంటెత్తుపోకడలు మానుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల సంస్కరణ అమలు పేరుతో ఒంటెద్దు పోకడలను అమలు చేస్తూ విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నదని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఆరోపించారు. ఆదివారం ఉదయం బద్వేలు లోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో యుటిఎఫ్ గోపవరం మండల ప్రధాన కార్యదర్శి సి.కంచిరెడ్డి అధ్యక్షతన జరిగిన యుటిఎఫ్ బద్వేలు ప్రాంతీయ సమావేశానికి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ ఓబుల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో గోపవరం మండల అధ్యక్షుడు వీరదాసరి క్రిస్టఫర్ ట్రెజరర్ రామచంద్రయ్య బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసుల రెడ్డి ట్రెజరర్ గురయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌస్ భాష, లాజరయ్య, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### యాప్ లతో బోధనా సమయం హరించడం తగదు

ప్రశాంత వాతావరణంలో బోధన చేయవలసిన ఉపాధ్యాయులకు బోధనా సమయాన్ని హరించే యాప్ల పేరుతో వేధించటం ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులకు తగదని ఆరోపించారు. బోధనకు ఆటంకంగా మారుతున్న కొత్త కొత్త యాప్లను ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని యుటిఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా ఆరోపించారు.

పర్యవేక్షణాధి కారులను నియమించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకుండా ఉపాధ్యాయుల సొంత మొబైల్ ఫోన్లను ఉపయోగించి యాప్ల ద్వారా పర్యవేక్షిస్తాం అనడం నేల విడిచి సాము చేయడమేనని అన్నారు నాడు మొబైల్ ఫోన్లను పాఠశాలలకు తీసుకువెళ్ల వద్దన్న ప్రభుత్వం నేడు ప్రతి ఉపాధ్యాయుడు స్మార్ట్ ఫోన్ పాఠశాలకు తీసుకెళ్లి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రభుత్వమే ఒక ఉద్యోగిని నియమించి ఎన్ని రకాల యాప్ లను పెట్టుకున్న మాకు అభ్యంతరం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు వెంటనే బోధనకు ఆటంకంగా మారిన యాపులన్నింటినీ రద్దు చేయాలని లేని పక్షంలో ఉపాధ్యాయుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.

కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు నగర కార్యదర్శి కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు

### తరగతుల విలీనం ఆపాలి

ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో జరిగే విలీనాన్ని ఆపాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కె.కె.భవన్‌లో యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలు హైస్కూళ్లలో కలిపే విలీన ప్రక్రియను ఆపాలన్నారు. అన్ని పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు సమాంతర మీడియంలో నడపాలనీ చెప్పారు. ఆర్‌టిఇ యధాతథంగా నిర్వహించాలనీ, మన ఊరుబడి మనమే కాపాడుకోవాలనే డిమాండ్ల సాధన కోసం బడి కొరకు బస్సు యాత్ర జులై 25 నుండి 31 వరకు ఎమ్మెల్సీలచే నిర్వహిస్తామన్నారు. విద్యార్థి సంఘాలు, మేధావులు వ్యతిరేకించే ప్రజలు ఏకం కావాలని పాఠశాల పర్యవేక్షణ వేదిక పిలుపునిచ్చింది.

సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, నాగమణి, జిల్లా ప్రధానకార్యదర్శి జయరాజ్, జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, జిల్లా కోశాధికారి హేమంత్ కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు మారెప్ప, జిల్లా కార్యదర్శి నవీన్‌పాటీ, దావీదు, లక్ష్మీదేవి, గాదిలింగ, నరసింహులు, దేవపాలు, వెంకటేష్ పాల్గొన్నారు.

### 75 సంవత్సరాల భారతదేశం

లౌకిక విద్యకు సవాళ్లు అనే అంశంపై ఈరోజు సాయంత్రం కె.కె. భవన్, కర్నూల్ లో విద్యాసదస్సు జరిగింది ఈ కార్యక్రమముకు అధ్యక్షులుగా యల్లప్ప, ముఖ్య అతిథులుగా శ్రీ కె.సురేష్ గారు (రాష్ట్ర సహాధ్యక్షులు) విచ్చేసి లౌకికత్వానికి సంబంధించి రాజ్యాంగంలో ఉన్నటువంటి అనేక అంశాలు చర్చించడం, విద్యారంగంలో మతానికి సంబంధించిన బోధనలు, లౌకిక విద్యకు ఆటంకాలుగా ఉంటాయి, కనుక విద్య రంగంలో శాస్త్రీయ బోధనకు ఎక్కువగా అవకాశం ఉండాలని దానివలన సమానత్వం సాధించగలమని, మతతత్వానికి, లౌకిక తత్వానికి తేడా తెలియజేసే విధంగా విద్యారంగం ఉండాలని, కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జయరాజు గారు మాట్లాడుతూ, రాజ్యాంగంలో సెక్యులరిజంపై ఉన్నటువంటి అనేక చట్టాలపై చర్చించడం జరిగింది. విద్యారంగంలో మతతత్వాన్ని చేర్చడం రాజ్యాంగ విలువలను అవమాన పరచడమే అని ట్రెజరర్ హేమంత్‌లి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు యూఆర్‌ఏ రవికుమార్ మరియు గౌరవాధ్యక్షులు మారెప్ప జిల్లా కార్యదర్శి నవీన్ పాటి, కమిటీ కన్వీనర్ శ్రీ మద్దిలేటి, రాష్ట్ర కౌన్సిలర్ యోహోసువ, తిమ్మన్న, సీనియర్ నాయకులు రఫి, హనుమంతు నారాయణరెడ్డి, ప్రసాద్ ,రంగన్న, దుర్గా, అనేకమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి

### ప్రభుత్వ ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే ప్రాథమిక పాఠశాలల విలీనం ఆపాలి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, శ్రీ సత్య సాయి జిల్లా శాఖ జిల్లా కార్యదర్శివర్గ సమావేశం ధర్మవరం యూ.టి.ఎఫ్ ప్రాంతీయ కార్యాలయమునందు జిల్లా అధ్యక్షులు ఎస్.జయ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎస్.జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే విధంగా విద్యా సంస్కరణలు ఉన్నాయని, నాడు– నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బాగు పడ్డాయి, దీనికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రాథమిక విద్యను దూరం చేయడం శోచనీయం, బాలికల డ్రాపౌట్స్ పెరిగే అవకాశం ఉన్నదని, అంతేకాకుండా అంగన్వాడీ వ్యవస్థ కూడా దీనివలన నిర్వీర్యం అవుతుంది.

ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు బదిలీలను చేపడతామనడము హర్షించదగినది.. బదిలీలలో సున్నా సర్వీసును స్వాగతిస్తున్నాము. అయితే గరిష్ఠంగా ఐదు అకడమిక్ సంవత్సరం లను పెట్టడం అశాస్త్రీయమని, సీనియర్ ఉపాధ్యాయులకు బదిలీలలో అన్యాయం జరుగుతుంది. కావున స్కూల్ అసిస్టెంట్, ఎస్ జి టి తత్సమాన ఉపాధ్యాయులకు ఎనిమిది సంవత్సరములు సర్వీసును బదిలీలలో అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ జయచంద్రారెడ్డి, కె.నాగేంద్ర, జిల్లా గౌరవ అధ్యక్షులు కె.భూతన్న, కోశాధికారి ఎం. సుధాకర్,జిల్లా కార్యదర్శులు సి.తాహెర్ వలి, ఈ.నారాయణ స్వామి, సి. హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ.520002.

ఇ-మెయిల్ **:ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# యుటియఫ్ & ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



రాజమహేంద్రవరం


కడప


నెల్లూరు


కర్నూలు


పశ్చిమగోదావరి


గుంటూరు


తిరుపతి


శ్రీకాకుళం


ఏలూరు


తూర్పుగోదావరి


గుంటూరు


కర్నూలు


కడప


అన్నమయ్య


తిరుపతి


పశ్చిమగోదావరి


శ్రీ సత్యసాయి


నంద్యాల

# ప్రభుత్వ ఉత్తర్వులు

**GOVERNMENTOFANDHRAPRADESH**
**ABSTRACT**

PUBLIC SERVICES -Employees Welfare Scheme - Andhra Pradesh State Employees Group Insurance Scheme - 1984 - Revised Rate of Interest (7.1% p.a) w.e.f 01-01 -2022 to 31-03-2022 on accumulated Savings Fund - Commumcation of Tables of Benefits for Savings Fund for the Period from 01-01-2022 to 31-03-2022 - Revised Tables - Orders - Issued.

**FINANCE (ADMN ... III~DI, DSA) DEPARTMENT**

**G.O.MS.No.177** **Dated: 19.07.2022**

**Read the following:-**

1) G.O.MS.No.293, Finance & Planning (Finance. Wing-Accts.11) Department, Dated:08.10.1984
2) G.O.MS.No.312,Finance. & Plg. (Fin. Wing.Accts.II) Department, Dated:06-11-1984
3) G.O.MS.No.367, Finance & Planning (FW-Admn.II) Department, Dated: 15-11-1994
4) G.O.MS.No.8, Finance (Admn-III.DI, DSA) Department. Dated:22-02-2021
5) G.O.RT.No.3060, Finance (HR-III-Pension,GPF) Dep., Dated:29-12-2020
6) G.O.RT.No.337, Finance (HR-III-Pension,GPF) Dep., Dated:26-02-2021
7) G.O.MS.No.43, Finance (Admn-III.DI, DSA) Department. Dated:25-06-2021
8) G.O.RT.No.1590, Finance (HR-III-Pension,GPF) Dep., Dated:01-07-2021
9) G.O.MS.No.74, Finance (Adrnn-III.DI, DSA) Department. Dated:17-09-2021
10) G.O.RT.No.1936, Finance (HR-III-Pension,GPF) bep., Dated:29-09~2021
11) G.O.RT.No.2025, Finance (HR-III-Pension,GPF) Dep., Dated:23-12-2021
12) G.O.MS.No.94, Finance (Adrnn-III.OI, DSA) Department. Dated:09-05-2022
13) G.O.RT.No.55,Finance (HR-III-Pension,GPF) Dep.; Dated:22-02-2022

****

**ORDER:**

In the reference 1st read above, orders were issued for introducing Group Insurance Scheme to the State Government Employees in place of Family Benefit Scheme with effect from O 1-11-1984. According to Para 9 of the reference 1st read above, the accumulations of Savings Fund part and Insurance Fund part shall carry interest at the rates prescribed by Government from time to time.

2. In the reference 2nd read _ above, orders were issued for apportioning the subscription of each unit of Rs. I 0/- between Insurance Fund and Sayings Fund in the ratio of Rs.3. 125/- and Rs.6.875/-respectively.

3. In terms of the recommendation of the Committee constituted to review the working of the Andhra Pradesh State Employees Group Insurance Scheme in Government orders 3rd read above, orders were issued for revision of rate of subscription· of each unit from Rs.10/- to Rs.15/- with effect from 01-11-1994. The apportionment of the subscription of each unit Rs.15/- between Insurance Fund and Savings Fund was fixed in the ratio of Rs.4.50/- and Rs.10.50/- respectively with effect from 01-11 .. }994. The amount of Insurance coverage will be Rs.15, 000/-for each unit of subscription.

4. The rate of interest on accumulations of Savings Fund of the Member of the Scheme and the interest on the Insurance Fund from time to time is as follows:

| Financial Year | Rate of Interest | Government Order |
|---|---|---|
| 01-04-2013 to 31-03-2016 | 8.7% | G.O.Rt.No.2142, Fin. (Pen.II) Dept., Dt.30-04-2013 |
| 01-04-2016 to 30-06-2016 | 8.1% | G.O.Rt.No.1638, Fin. (HR-5-Pension, GPF) Dept., Dt.27-06-2016 |
| 01-01-2017 to 31-03-2017 | 8.0% | G.O.Rt.No.318, Fin. (HR-5-Pension, GPF) Dept., Dt.22-02-2017 |
| 01-04-2017 to 30-06-2017 | 7.9% | G.O.Rt.No.1171, Fin. (HR-5-Pension, GPF) Dept., Dt.17-05-2017 |
| 01-07-2017 to 31-12-2017 | 7.8% | G.O.Rt.No.2087, Fin. (HR-5-Pension, GPF) Dept., Dt.31-10-2017 |
| 01-01-2018 to 31-03-2018 | 7.6% | G.O.Rt.No.96, Fin. (HR-5-Pension, GPF) Dept., Dt.24-01-2018 |
| 01-04-2018 to 30-06-2018 | 7.6% | G.O.Rt.No.1204, Fin. (HR-5-Pension, GPF) Dept., Dt.22-05-2018 |
| 01-10-2018 to 30-06-2019 | 8.0% | G.O.Rt.No.2119, Fin. (HR-IV-Pension-II, GPF) Dept., Dt.17-12-2018<br>G.O.Rt.No.110, Fin. (HR-IV-Pension-II, GPF) Dept., Dt.24-01-2019<br>G.O.Rt.No.950, Fin. (HR-IV-Pension-II, |
| 01-07-2019 to 31-03-2020 | 7.9% | G.O.Rt.No.1319, Fin. (HR-IV-Pension-II, GPF) Dept., Dt.20-08-2019 and<br>G.O.Rt.No.2134 Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.24-12-2019,<br>G.O.Rt.No.1689 Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.22-06-2020 |

| | | |
|---|---|---|
| 01-04-2020 to 31-03-2022 | 7.1% | G.O.Rt.No.1690, Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.22-06-2020<br>G.O.Rt.No.2403 Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.22-09-2020<br>G.O.Rt.No.3060 Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.29-12-2020<br>G.O.Rt.No.337 Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.26-02-2021<br>G.O.Rt.No.1590 Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.01-07-2021<br>G.O.Rt.No.1936 Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.29-09-2021<br>G.O.Rt.No.2025Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.23-12-2021<br>G.O.Rt.No.55 Fin. (HR-III-Pension-II, GPF) Dept., Dt.25-02-2022 |

5. Government has constituted a committee for preparation of Tables for . calendar year 2016 onwards on par with CGEGIS tables. The Committee has prepared a simplified table for maturity value of one unit for the calendar year 2016 and m Contmuation of the government orders the table for 1st Quarter of Calendar Year 2022 1s prepared at the applicable interest rates 7 .1 % per annum.
6. The Sanctioning Authorities / Drawing and Disbursement Officer / Treasury Officers / District Audit Officers / Pay and Accounts Officers / Director of Works and Accounts are requested to keep in view of the appended Table while sanctioning and making the final payments under Group Insurance Scheme for proper implementation of the Scheme. Further, the following instructions shall also be scrupulously followed.
1. The Head of the Department / Drawing and Disbursement Officer shall be held responsible for sanctioning the Group Insurance Scheme final payments. If any excess Payments are found, the difference amount shall be collected from the sanctioning authority and such Officers are liable for disciplinary action.
2. The Prawing and Disbursement Officer shall recover the correct rate of subscription according to the eligible group of employees. For any excess/less recovery, the Drawing and Disbursement Officer concerned shall be held responsible.
3. The Director of Insurance, Andhra Pradesh, Amravati, and Ibrahimpatnam shall conduct a regular Audit of all claims paid under Group Insurance Scheme and send a report to the Head of the Department concerned.
4. The Head of the Department concerned shall take action against the erring officials who are responsible for the excess / less recoveries wherever they are detected.
5. Any excess payment made, if found during the Audit by the Directorate of Insurance, the same shall be immediately recovered from the concerned and remitted through e-challan to the Head of Account i.e. 8011-107-01 by the Drawing and Disbursement Officer and the fact of remittance shall invariably be communicated to the Directorate of Insurance.
